ఈనాడు
గుంటూరు
బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు

అంతర పంటలతో అధికాదాయం



శిక్షణలో పాల్గొన్న వివిధ జిల్లాల మహిళా రైతులు

❖ ఏకకాలంలో బహుళ సాగు

❖ రైతు శిక్షణలో సుభాష్ పాలేకర్

ఈనాడు, గుంటూరు

ప్రకృతి సేద్యంలో ఏకకాలంలో ప్రధానపంటతోపాటు అంతరపంటలు సాగుచేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సుభాష్‌పాలేకర్ సూచించారు. అంతరపంటలు పూర్తయిన తర్వాత వచ్చే ఆచ్ఛాదనను భూమిలోకి కలిపేయడం వల్ల ప్రధానపంటకు ఎరువుగా ఉపయోగపడుతుందన్నారు. ఆచార్య మిగతా 15లో



జన్మభూమి జోష్

1 నరసరావుపేటలోని స్టేడియంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు

2 అమృతలూరు మండలం కూచిపూడిలో ట్రాక్టరు నడిపి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆనందబాబు

3 యడ్లపాడు మండలం సొలసలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

❖ కార్యక్రమంపై ప్రత్యేక పర్యవేక్షణ

❖ జడ్పీలో ఐదుగురితో విభాగం ఏర్పాటు

❖ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

❖ సలహాలు, సూచనలకు టోల్‌ఫ్రీ

18004254099

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే


నూతన సంవత్సరం 2018 వేడుకల అనుభూతిలో ఉండగానే ప్రభుత్వం 5వ విడత 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమాన్ని మంగళవారం నుంచి చేపట్టడంతో జిల్లా అంతటా సందడి నెలకొంది. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాలు, పట్టణాల్లో వార్డులకు రావటంతో అభివృద్ధి పనులపై చర్చ జరిగింది. స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రజలు విన్నవించుకోవటానికి వేదికగా జన్మభూమి మారింది. జిల్లాకు చెందిన శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు నరసరావుపేటలోని స్టేడియం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతోపాటు జిల్లా కలెక్టరు కోన శశిధర్ సాతులూరు, సొలస, గొట్టిపాడు, రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి నక్కా ఆనంద బాబు అమృతలూరు మండలం మోపర్రు, కూచిపూడిల్లో జరిగిన గ్రామ సభల్లో పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. పార్లమెంటు సమావేశాలు ఉండటంతో ఎంపీలు పాల్గొనలేదు. జిల్లా తెదేపా అధ్యక్షుడు, వినుకొండ ఎమ్మెల్యే జీవీఎస్ ఆంజనేయులు వినుకొండ పురపాలక సంఘ మిగతా 15లో

కేకులొద్దని మెమో కేక

పోలీసు శాఖలో సరికొత్త సంప్రదాయం

ఈనాడు, గుంటూరు

నూతన సంవత్సరం అంటే చాలు కొందరు పోలీసులు ఎక్కడలేని హడావుడి చేసేవారు. ఆ రోజున తమ బాస్‌ను(ఎస్పీ) కలవటానికి వెళ్లాలని మంచి కేకు, స్వీట్లు తయారుచేసి ఇవ్వాలని స్థానికంగా ఉండే మిఠాయి దుకాణాల నిర్వాహకులను నానా హడావుడి చేసేవారు. బాస్ పేరు చెప్పి కిలోల కొద్దీ కేకు, మిఠాయిలు లాగించేసేవారన్న విమర్శలు లేకపోలేదు. ఈ ఏడాది అలాంటి విమర్శలకు తావు లేకుండా **గుంటూరు గ్రామీణ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు** తమ కిందిస్థాయి సిబ్బందికి ముందుగానే ఒక మెమోను పంపారు. ఎవ్వరూ తన వద్దకు రావొద్దని, అలా వచ్చిన వారికి మెమో ఇచ్చి వివరణ కోరతానని హెచ్చరిస్తూ



మిగతా 15లో

ఇక తీస్తారు తాట!

... ఒకే చట్టం - ఒకే పన్ను... ఇదీ జీఎస్టీ నినాదం.

... ఈ చట్టంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ అధికారులు ఎవరేం చేయాలో తాజాగా స్పష్టత వచ్చింది.

... చట్టం అమల్లోకి వచ్చిన ఆర్నెల్లకు పని విభజనపై స్పష్టత రావటంతో వ్యాపార సంస్థల తనిఖీలకు యంత్రాంగం కార్యాచరణ రూపొందిస్తోంది.

☛ వ్యాపారుల విభజన ప్రక్రియ పూర్తి

☛ అధికారుల పరిధులపై స్పష్టత

☛ వ్యాపార సంస్థలపై తనిఖీలకు సన్నద్ధం

☛ అక్రమాలకు పకడ్బందీగా కళ్లెం



ఈనాడు, గుంటూరు

సుదీర్ఘ జాప్యం తర్వాత కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు ఎవరు ఏ వ్యాపార సంస్థను అజమాయిషి చేయాలో స్పష్టతను ఇస్తూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. గతేడాది జూలై ఒకటో తేదీ నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చినా ఇప్పటి దాకా వ్యాపారులపై ఎవరు అజమాయిషీ చేయాలి? ఏ వ్యాపారి ఏ అధికారి పరిధిలోకి వస్తారో తెలియజేయలేదు. దీంతో అధికార యంత్రాంగం వ్యాపారుల జోలికి వెళ్లటం మానేసింది. తాజాగా ఈ అయోమయానికి మిగతా 15లో



కోటప్పకొండలోని త్రికోటేశ్వరునికి ఆరుద్రోత్సవం నిర్వహించిన సందర్భంగా చేసిన అన్నాభిషేకం

గీతం డీమ్డ్ వర్సిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో

ఇంటర్ తర్వాత విద్య, ఉపాధి అవకాశాలపై 5న సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ, 'ఈనాడు' సంయుక్త నిర్వహణలో ఈనెల 5వ తేదీన గుంటూరులో యువత-భవిత పేరిట విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు గీతం ప్రవేశాల విభాగం సంచాలకుడు ఆచార్య కె.నరేంద్ర మంగళవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సూర్యదేవర కల్యాణమండపం, నవభారత్‌నగర్, రింగురోడ్డు, గుంటూరులో ఈ సదస్సు జరగనుందన్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఆర్ట్స్, కామర్స్, సైన్స్, బీఎస్సీ వంటి కోర్సుల్లో వస్తున్న మార్పులతో పాటు డిగ్రీ అనంతరం పీజీ స్థాయిలో లభిస్తున్న విద్యావకాశాలను నిపుణులు వివరిస్తారన్నారు. ప్రస్తుతం ఇంజినీరింగ్‌లో ఏయే కోర్సులకు డిమాండ్ ఉంది, ఇంజినీరింగ్‌లో కోర్సుల ఎంపిక ఏ విధంగా చేసుకోవాలి, మంచి కళాశాలలను ఎంచుకునే విధానం, ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందిన తర్వాత తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలియజేస్తారన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు తమ సందేహాలను సైతం నివృత్తి చేసుకునే విధంగా ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తారన్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ వంటి కోర్సులు చదివే విద్యార్థులకు గల ఉద్యోగావకాశాలు ఎలా ఉన్నాయనేవి తెలియజేస్తారన్నారు. చదువు మధ్యలో ఆపేసి ఇంటివద్దనే ఉంటున్నవారు అందుబాటులోకి వచ్చిన దూరవిద్యావిధానం గురించి తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా గీతంలో ప్రవేశం పొందగోరేవారికి గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్) -2018కి సంబంధించిన సమాచారం అందజేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రవేశ పరీక్షా విధానం, పరీక్షా కేంద్రాలు, నమూనా పరీక్షకు సంబంధించిన సమాచారం తదితర వివరాలను ఈ కేంద్రం నుంచి పొందవచ్చన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ ఆన్‌లైన్ దరఖాస్తు విధానం గురించి కూడా తెలుసుకోవచ్చన్నారు.

నాదెండ్ల రామారావుకు పురస్కారం



రామారావుకు పురస్కారాన్ని అందజేస్తున్న దృశ్యం

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ నాదెండ్ల రామారావుకు 2017 సంవత్సరానికి గాను 'ఫార్మసీ టీచర్ ఆఫ్ ద ఇయర్' అవార్డును అందుకున్నారు. నాదెండ్ల రామారావు రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి మొట్టమొదటగా కర్ణాటక హర్చనపల్లిలోని జీసీఎస్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకునిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. తర్వాత రాయచూర్, 1994లో విజయవాడ కేవీఆర్ సిద్ధార్థ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2004లో చలపతి ఫార్మసీ కళాశాలలో ప్రొఫెసర్, ప్రిన్సిపల్‌గా చేరారు. నాదెండ్ల రామారావు 2006 నుంచి 2008 వరకు ఏఎన్‌యూలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఫార్మసీ విభాగానికి ఛైర్మన్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం డీన్‌గా వ్యవహరిస్తుండటమే కాక కృష్ణా యూనివర్సిటీ బోర్డు స్టడీస్ ఇన్ ఫార్మసీ, ఫార్మస్యూటికల్ సెమిస్ట్రీ విభాగానికి సభ్యులుగా సేవలందిస్తున్నారు. గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వందకు పైగా తమ పరిశోధన పత్రాలను ప్రచురితం చేశారు. 2001 సంవత్సరంలో ఉత్తమ పరిశోధన పత్రంగా ప్రొఫెసర్ ఎం.ఎల్.కరుణ పురస్కారాన్ని అందుకొన్నారు.

'జన్మభూమి మాఊరు'పై కంట్రోల్ రూం ఏర్పాటు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేకించి కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కోన శశిధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు కావాల్సిన సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 18004254099ను సంప్రదించవచ్చన్నారు. ప్రజలు కంట్రోల్ రూం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పొలాలు పరిశీలించిన మారిషస్ హైకమిషనర్



పొలాలను పరిశీలిస్తున్న గోబర్దన్, రామ్మోహనరావు తదితరులు

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: డాక్టర్ సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇస్తున్న మారిషస్ హైకమిషనర్ జగదీశ్వర్ గోబర్ధన్ మంగళవారం రేవేంద్రపాడులో సేంద్రియ పద్ధతిలో పూల సాగు చేస్తున్న తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. జిల్లా పీడీ రామ్మోహనరావు, ఏడీఏ ఆంజనేయులు, సదుపాయకర్తలు జయ, శ్రీదేవి, మండల ఏఈవోలు, ఎంపీఈవోలు ఉన్నారు.

వైకాపావి దిగజారుడు ఆరోపణలు: జీవీ



మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: మంత్రి లోకేష్‌పై వైకాపా నేతలు దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని జిల్లా తెదేపా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఆయన నివాసంలో మంగళవారం సాయంత్రం విలేకర్ల సమావేశం నిర్వహించారు. దుర్గగుడిలో ఏవో పూజలు చేశారని ఆ పార్టీ నేత అంబటి అసత్యాలు పలుకుతున్నారన్నారు. లోకేష్ మంత్రి పదవి చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు కేంద్రం నుంచి 18 అవార్డులు తీసుకున్నారని ఆయన పనితీరుకు ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ మాదిరి తండ్రి అధికారం అడ్డంపెట్టుకుని రూ.లక్షల కోట్లు పోగేసుకోలేదని ఎద్దేవా చేశారు. గత నాలుగు జన్మభూమి సభల్లో అందిన అర్జీలు 90శాతం పరిష్కరించినట్లు చెప్పారు. ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేసి పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రచ్చబండలో వచ్చిన విజ్ఞప్తులు రొచ్చుగుంటలో వేశారని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వినుకొండ నియోజకవర్గంలో అగ్రహారం భూములు పట్టుబట్టి సర్వే చేయిస్తుంటే వైకాపా నేత బొల్లా బ్రహ్మనాయుడు మా పార్టీ నాయకులు భూములు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించడం అవగాహన రాహిత్యమని చెప్పారు. సమావేశంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్‌లు పెమ్మసాని నాగేశ్వరావు, తుపాకుల కొండలరెడ్డి వినుకొండ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ ఖ్యాతి మరింత విస్తరించింది: వీసీ



మాట్లాడుతున్న వీసీ రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: భారత ఆర్థిక సంఘం వందో సమావేశాలు ఘనంగా నిర్వహించినందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఎన్‌యూ ఖ్యాతి విస్తరించిందని ఉపకులపతి ఆచార్య రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఐఈఏ సమావేశాల నిర్వహణ విజయవంతం అయిన సందర్భంగా మంగళవారం ఏఎన్‌యూలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఐఈఏ సమావేశాల నిర్వహణ మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారు. ఇదే సమయంలో బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. గత ఏడాది న్యాక్ కోసం అందరం సమష్టిగా పనిచేశామన్నారు. మళ్లీ అదే ఉత్సాహంతో సమావేశాలను దిగ్విజయంగా ముగించామని వెల్లడించారు. 2017లో వరసగా 3 జాతీయ క్రీడలు నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి పండగ ముందే వచ్చిందన్న భావన అందరిలోనూ ఉందన్నారు. రాష్ట్రపతి, గవర్నర్, ముఖ్యమంత్రితో కలిసి సభలో పాల్గొనడం మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు పెమ్మసాని నరసింహారావు ఆది నుంచి చివరి దాకా అంతా తానై నడిపించారని వీసీ వెల్లడించారు. ఐఈఏ సమావేశాల నిర్వహణ అవకాశం 2010-2011లో వచ్చిందని, ఆ సమయానికి రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో అవకాశం జారిపోయిందని ప్రాంతీయ ఆచార్య కన్వీనర్ కోటేశ్వరరావు చెప్పారు. రిజిస్ట్రార్ జాన్‌పాల్ సేవలందించిన అందరికీ అభినందనలు తెలిపారు. ఉద్యోగ విరమణ చేసినా తన సేవలను గుర్తుపెట్టుకొని సమావేశాల నిర్వహణ బాధ్యత అప్పగించినందుకు ఎంవీ శర్మ వీసీకి కృతజ్ఞతలు తెలిపారు. శర్మను వీసీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్, ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీనివాసరెడ్డి, జానకీరామ్, అబ్దుల్ నూర్ బాషా, చందన్, దూరవిద్యాకేంద్రం సంచాలకుడు శంకర పిచ్చయ్య, కోడెల వెంకట్రావు, మధుబాబు పాల్గొన్నారు.

చిన్నారుల సంరక్షణ

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో రోడ్డుపై తిరుగుతున్న ముగ్గురు చిన్నారులను మంగళవారం పోలీసులు ఛైల్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌కు అప్పగించారు. ప్రకాశం జిల్లా మర్కాపురానికి చెందిన వెంకయ్య, పోలమ్మ, భవాని అనే ముగ్గురు చిన్నారులు ఎన్ఆర్‌టీ కూడలిలో తిరుగుతుండగా పోలీసులు అనుమానంతో చిన్నారులను ప్రశ్నించారు. తండ్రి చనిపోయాడని, తల్లి ఎక్కడకు వెళ్లిందో తెలియదని చెప్పడంతో వారిని పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. ఎస్సై కోటయ్య గుంటూరు చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. చిన్నారుల వివరాలు నమోదు చేసుకున్న అనంతరం పోలీసులు ఆర్గనైజేషన్ సభ్యులకు చిన్నారులను అప్పగించారు.

రైలులో గుండెపోటుతో బాపట్ల వాసి మృతి

రైల్వేస్టేషన్ (శివనగర్), న్యూస్‌టుడే: గూడూరు-సికింద్రాబాద్ సింహపురి ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మరుగుదొడ్డిలోకి వెళ్లి అక్కడే కుప్పకూలి మృతిచెందిన హృదయ విదారక సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వరంగల్ జీఆర్పీ సీఐ వెంకటరత్నం కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా బాపట్లలోని మహాత్మాజీపురానికి చెందిన కోట కృష్ణారెడ్డి (72) సికింద్రాబాద్ బోడుప్పల్‌లో ఉంటున్న చిన్న కుమారుడు సూరిబాబు ఇంట్లో అయ్యప్ప పడిపూజకు హాజరవ్వాలని సోమవారం రాత్రి గూడూరులో సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో జనరల్ బోగీ ఎక్కారు. రైలు మంగళవారం తెల్లవారుజామున ఖమ్మం స్టేషన్ దాటిన తర్వాత మరుగుదొడ్డిలోకి వెళ్లిన కృష్ణారెడ్డి అక్కడే కుప్పకూలిపోయి మృతిచెందారు.

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	8:05గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

\- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

రైలు ఢీకొని వ్యక్తి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి రైల్వేస్టేషన్‌కు పట్టాల వెంట నడిచివస్తూ, వెనుక నుంచి వస్తున్న రైలును గమనించక పోవటంతో, రైలు ఢీకొని గుర్తు తెలియని సుమారు 50 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. ఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మృతుడు లుంగీ, చొక్కా ధరించి ఉన్నాడు. తెనాలి రైల్వే పోలీసులు మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి..

తెనాలి టౌన్: రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని సుమారు 40 సంవత్సరాల వ్యక్తి మృతి చెందిన ఘటన తెనాలి-చుండూరు రైల్వేస్టేషన్‌ల మధ్య, వలివేరు గేటు వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగింది. మృతుడు లాల్చీ, పైజమా ధరించి ఉన్నాడు. తెనాలి రైల్వే పోలీసులు మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



నెహ్రూనగర్, న్యూస్‌టుడే : రాజాగారితోటలోని తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణమండపంలోని సుదర్శన కేంద్రంలో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలలోని శ్రీవారి దర్శనం, గదుల టోకెన్లు జారీ చేస్తారు. ఆదివారం రాత్రి 7 గంటల వరకు కౌంటర్ పని చేస్తుంది. మంగళవారం సుదర్శన కేంద్రానికి సెలవు. స్వామివారి ఆర్జిత సేవా టిక్కెట్లు 60 రోజులు ముందస్తుగా, దర్శనం, గదుల టోకెన్లు 90 రోజులు ముందుగా జారీ చేస్తారు. ప్రస్తుతం గదులు ఫిబ్రవరి 17వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 తేదీ మధ్యలో ఉన్నవి. రూ.300 దర్శనం టిక్కెట్లు జనవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు ఉన్నవి. (ఆన్‌లైన్‌లో గదులు, దర్శనం బుకింగ్ రద్దీనిబట్టి ఎప్పుడైనా అయిపోయే అవకాశం ఉంటుంది).

మిర్చియార్డు సమాచారం



మిర్చియార్డు, న్యూస్‌టుడే:

యార్డులో అమ్మకానికి వచ్చిన బస్తాలు:	36,143
అమ్మకమైన బస్తాలు:	39,428
యార్డులో నిల్వలు:	3,414

నాన్‌ఏసీ రకం, కామన్ వెరైటీ

334 రకం	రూ.3000 నుంచి 7900
నెం5	రూ.3000 నుంచి 8300
273	రూ.5200 నుంచి 8800
341	రూ.4000 నుంచి 9300
సూపర్10	రూ.5300 నుంచి 6200

నాన్‌ఏసీ రకం, స్పెషల్ వెరైటీ

తేజ:	రూ.2800 నుంచి 12000
బాడిగ	రూ.3000 నుంచి 10800
తాలు	రూ.1000 నుంచి 5000

ఏసీ రకం, కామన్ వెరైటీ

334	రూ.2100 నుంచి 7700
నెం5	రూ.3200 నుంచి 8200
273	రూ.3600 నుంచి రూ.7200
341	రూ.4000 నుంచి రూ.8700
సూపర్10	రూ.6300 నుంచి రూ.6400

స్పెషల్ వెరైటీ

తేజ	రూ.3800 నుంచి రూ.9000
బాడిగ	రూ.3500 నుంచి రూ.8600
తాలు	రూ.500 నుంచి రూ.4500

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

'జన్మభూమి-మా ఊరు' సభలో మంత్రి పుల్లారావు



మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

సాతులూరు(నాదెండ్ల), న్యూస్‌టుడే: తన నలభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసి ప్రథమ స్థానంలో నిలుపుతున్నారని పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల మండలం సాతులూరులో మంగళవారం ప్రారంభమైన 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి ప్రసంగిస్తూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో అత్యధికంగా రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు నిధులు వచ్చాయని, వైకాపా ఫిర్యాదు లేఖతో తనిఖీకొచ్చిన కేంద్ర బృందం ఇక్కడ జరిగిన అభివృద్ధిని చూసి సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. జిల్లా పాలనాధికారి కోన శశిధర్ మాట్లాడుతూ ప్రజలకు మంచి పరిపాలన, సంక్షేమ పథకాలు అందించడంతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు 'జన్మభూమి-మా ఊరు' వేదికగా నిలుస్తోందన్నారు. ఈసందర్భంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతం చేసి చీర సారె ప్రదానం చేశారు. రైతు రథం ద్వారా రాయితీపై రైతులకు ట్రాక్టర్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. రూ. 47.34 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉద్యాన వర్శిటీ పాలక మండలి సభ్యుడు పోపూరి శివరామకృష్ణ, జిల్లా ప్రత్యేకాధికారి హేమ మునివెంకటప్ప, డీపీవో అరుణ, వైద్యఆరోగ్య శాఖ అధికారి జొన్నలగడ్డ యాస్మిన్ పాల్గొన్నారు.

ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం

జన్మభూమి గ్రామసభలో మంత్రి ఆనందబాబు



గ్రామసభలో ప్రసంగిస్తున్న మంత్రి నక్కా ఆనందబాబు

కూచిపూడి, (అమృతలూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. అమృతలూరు మండలం కూచిపూడిలో మంగళవారం గ్రామ సర్పంచి యలవర్తి బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు జన్మభూమి-మా ఊరు కార్యక్రమం వేదికగా నిలిచేలా రూపకల్పన చేశామన్నారు. కుటుంబ వికాసం, సమాజ వికాసం సాధనకు సంబంధిత అధికారులు పేదవర్గాల సమస్యలను గుర్తించి వారి నుంచి వినతులను స్వీకరించి ప్రభుత్వ పథకాలను వారికి చేరవేసేందుకు నూతన ఒరవడిని ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని ఆర్థిక లోటును అధిగమించి ప్రభుత్వం పలురకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దాదాపు 60 శాతం కుటుంబాలకు ఏదో పథకం లబ్ధిని అందించామన్నారు. ఈ కార్యక్రమాలతో 80 శాతం కుటుంబాలను సంతృప్తి పరిచే దిశగా ప్రయత్నం జరుగుతుందన్నారు. కలగా మిగిలిన నదుల అనుసంధానం తెదేపాకే సాధ్యపడిందని, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను డెల్టా ప్రాంతంలోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించామని తెలిపారు. డెల్టాలో అధిక దిగుబడితో బంగారు పంట పండుతుందన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్న రాష్ట్రప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

వయోపరిమితి నిబంధనతో

రుణాలు దూరం



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఈడీ గెడ్డమ్మ

జిల్లా పరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తిదారులకు అందజేసే రాయితీ రుణాలకు వయసు 50 సంవత్సరాలుగా నిర్ణయించటంతో ఎక్కువ మందికి రుణాలు అందని పరిస్థితి నెలకొందని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మానేపల్లి దుర్గారావు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని సంక్షేమభవన్‌లో జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్. గెడ్డమ్మను రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మంగళవారం కలిసి మాట్లాడారు. రుణాలకు 50 సంవత్సరాల వయో పరిమితి నిబంధన విధించటంతో రజక వృత్తిదారులు నష్టపోతున్నందున నిబంధనను రద్దు చేయాల్సిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. రుణాలు మంజూరు చేయకపోతే కనీసం సాంఘిక భద్రత పింఛన్లయినా కేటాయించాలని కోరారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రుణాలకు 10 వేల చేతి వృత్తిదారు సంఘాలు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం 180 సంఘాలకు మాత్రమే లక్ష్యాన్ని నిర్దేశించటంపై విమర్శించారు. గ్రామాలు, నగరాల్లోని బహుళ అంతస్తుల సముదాయాల్లో రజకులపై జరుగుతున్న దాడుల నివారణకు త్వరలో జరుగనున్న శాసనసభ సమావేశాల్లో రక్షణ చట్టానికి సంబంధించి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఈడీ గెడ్డమ్మ తెలిపారు. అనంతరం ఏపీ రజక వృత్తిదారుల జిల్లా సంఘం నూతన సంవత్సరం 2018 కాలమానిని ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లభాపురం వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు రామారావు, నాయకులు ఏడుకొండలు, లక్ష్మణరావు, సాంబశివరావు, వెంకటనరసయ్య పాల్గొన్నారు.

'పేదల కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు'



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ షరీఫ్

ములకలూరు(గ్రామీణ నరసరావుపేట), న్యూస్‌టుడే: పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ షరీఫ్ అన్నారు. ములకలూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మన ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంక్రాంతికి ముందు వచ్చే పండుగ జన్మభూమి అన్నారు. దీనిద్వారా మూడున్నరేళ్లలో మేం ప్రజలకు ఏమి చేశామో, ఇంకా ఏమి చేయబోతున్నామో చెప్పడంతోపాటు, మీరు ఏమి కోరుకుంటున్నారో తెలుసుకుంటున్నామన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కష్టపడని విధంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు రోజుకు 16 గంటలు రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారన్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా పేదల కళ్లల్లో ఆనందం చూసేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ పనులు చేసే వారిని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ ఒక్క గ్రామంలోనే రూ. 9.97 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ. 1.40 కోట్లతో సిమెంట్ రోడ్లను నిర్మించామన్నారు. ఇంకొంతకాలం పోతే గ్రామాల్లో మట్టిరోడ్లు అనేవి కనిపించవన్నారు. శ్మశానాలను దేవాలయాలుగా తీర్చిదిద్దామన్నారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను చూశారు. గర్భిణీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. రైతు రథాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి వై. చంద్రబాబు, ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, సర్పంచి మేళం సౌమ్య, ఎంపీటీసీ మహబూబి, డీఈ ఏడుకొండలు, ఎంపీడీవో శివప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రవాణా వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రైవేట్ బస్సులు, లారీలు, ఇతర రవాణా వాహనాల యజమానులు మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ చట్టం 1961కు అనుగుణంగా కార్మిక శాఖ వద్ద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రవాణా శాఖ ఉప కమిషనర్ రాజారత్నం తెలిపారు. ప్రభుత్వం ఈ అంశంపై జీవో నెం 74ను 2017, డిసెంబర్ 28న మోటార్ వాహనాల నిబంధనలు 185లో తగిన సవరణలు చేశారని వివరించారు.

ముందు చక్రాల్లేవు.. ముందుకెళ్లలేవు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో రోగులను తరలించేందుకు ఏర్పాటు చేసిన చక్రాల కుర్చీలు పాడైనప్పటికీ వాటిలోనే రోగులను తరలించాల్సిన దుస్థితి నెలకొంది. ఉద్యోగులు అవసరమైన మేర లేకపోవడంతో రోగులను వారి బంధువులే వివిధ వార్డులకు తీసుకెళ్తున్నారు. వీల్‌ఛైర్‌కు ముందు రెండు చక్రాలు లేకపోవడంతో రోగులను తీసుకెళ్తున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ చక్రాల కుర్చీలు తిరగబడి రోగులు పడిపోతున్నారు. అధికారులు వీటిని ఎప్పటికి బాగు చేయిస్తారో చూడాల్సిందే.



వీల్‌ఛైర్‌కు ముందు చక్రాలు ఊడిపోవడంతో రోగిని తరలించేందుకు ఇబ్బంది పడుతున్న బంధువులు

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. డి. శ్రీలత, కావలి; 2. పి. శ్రీవాణి, షాద్‌నగర్; 3. ఎస్. శ్రావణి, నెల్లూరు; 4. డి. లక్ష్మి సరస్వతి, నంద్యాల; 5. బి. పద్మావతి, తిరుపతి; 6. వై. జ్యోతిర్మయి, జగ్గయ్యపేట; 7. పి. సుధారాణి, గూడూరు; 8. ఎ. పద్మ, కావలి; 9. డి. అభినయ, ఒంగోలు; 10. కె. రజని కుమారి, ఒంగోలు. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చును.

మాచర్ల

నేడు దుర్గికి ఎమ్మెల్సీ డొక్కా

దుర్గి, న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం దుర్గిలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ రానున్నట్లు ఎంపీడీఓ అజ్మీరాదేవిక తెలిపారు. గురజాల డివిజన్ పరిశీలకుడు ఐఏఎస్ అధికారి శ్యామ్యూల్ ఆనంద్, డ్వామా పీడీ పులి శ్రీనివాసులు, పలువురు అధికారులు రానున్నట్లు పేర్కొన్నారు.

డొక్కాను కలిసిన కారంపూడి నేతలు

మాచర్ల, న్యూస్‌టుడే: మాచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు పాలకమండలిలో డైరెక్టర్ నియామకంపై కారంపూడి మండలం తెదేపా నాయకులు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను కలిశారు. నియామకం విషయంలో ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కారంలో సహకరించాలని కోరారు. సమస్యపై తెదేపా నేత యాగంటి మల్లికార్జునరావుతో మాట్లాడారు.

వస్తారు.. వెళతారు..!

- మళ్లీ మొక్కుబడి తంతేనా?
- ఈసారైనా సమస్యలకు పరిష్కారం దొరికేనా
- మొదలైన జన్మభూమి సభలు

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే

మారుమూల ప్రాంతాల నుంచి పట్టణానికి అధికారుల కోసం రావాలంటే అదో పెద్ద ప్రహసనం. రేపుమాపు అంటూ తిప్పడం వల్ల అసలు పనులను మానుకునే పరిస్థితులు. ఇలాంటివి పోగొట్టి అధికారులే గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమాన్ని రూపొందించింది. గతేడాది జనవరి 2న నుంచి నిర్వహించిన సభల్లో ఇచ్చిన కొన్ని అర్జీలకు ఇంతవరకు మోక్షం కలగలేదంటే ఆశ్చర్యం కలగకమానదు. అయినా ఏదో పరిష్కారం అవుతుందనే ఆశతో ప్రజలు సభల్లో తమ గోడు వెళ్లబోసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కానీ కొందరు అధికారులు మాత్రం వచ్చామా.. వెళ్లామా అనే ధోరణిలోనే ఉంటూ సమస్యల పరిష్కారం వైపు దృష్టి సారించడం లేదనే ఆరోపణలున్నాయి. ఈసారైనా ప్రజల అర్జీలకు మోక్షం లభిస్తుందా అనే ఆశ ప్రజల్లో నెలకుంది.

గతంలో 2,195 అర్జీలు

మాచర్ల మండలంలోని 15 పంచాయతీల్లో ఈ కార్యక్రమం జనవరి 2 నుంచి ప్రారంభం అయింది. ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, గృహ నిర్మాణాలు, పారిశుద్ధ్యం, తాగునీరు, ఇళ్ల స్థలాలు, మరుగుదొడ్లు వంటి అంశాలపై చర్చించనున్నారు. ఈదఫా మండలంలో తహశీల్దారు వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఒక బృందం, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో మరో బృందం ఏర్పాటు చేసి గ్రామాల్లో సభలు నిర్వహించనున్నారు. ఈ సభల్లో సమస్యలపై అర్జీలు స్వీకరించడంతో పాటు ఆరోగ్య, పోషకాహార, పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. గతేడాది మండలంలో 2,195 అర్జీలు వచ్చాయి. వీటిలో రేషన్ కార్డులు కోరుతూ 540, పింఛన్లకు 522, గృహ రుణాలు 846, ఇళ్ల స్థలాలకు 140, గ్యాస్ కనెక్షన్లకు 8, ఓటరు గుర్తింపు కార్డులకు 43, మరుగుదొడ్ల నిర్మాణాలకు 53 తో పాటు 42 ఇతర అర్జీలు వచ్చాయి.



గత జన్మభూమిలో అర్జీలు స్వీకరించేందుకు రగడ (పాతచిత్రం)



నిల్చొనే జన్మభూమిలో ప్రసంగాలు వింటున్న మహిళలు (పాతచిత్రం)

ప్రజలకు భరోసా ఇచ్చేనా?

ప్రజల సమస్యలు తీర్చేందుకు భరోసా ఇచ్చి వాటి పరిష్కారానికి ఏర్పాటు చేసిన గ్రామసభలు గతంలో కొన్ని చోట్ల మొక్కుబడిగా సాగాయి. కొందరు రాజకీయ నేతలు, అధికారుల ప్రసంగాల మినహా కనీసం అర్జీలు స్వీకరించేందుకు ఆసక్తి చూపలేదు. కొన్ని చోట్ల కుర్చీలు చాలక ప్రజలు గంటల తరబడి నిల్చోవాల్సి వచ్చింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

గోపాలపురంలో అగ్ని ప్రమాదం



మంటలు అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గోపాలపురం (మాచర్ల గ్రామీణ), న్యూస్‌టుడే: రాయవరం శివారు గోపాలపురం గ్రామంలో మంగళవారం విద్యుత్తు తీగలు తగలి ఓ ఇళ్లు కాలిపోయింది. గ్రామానికి చెందిన జి.నాగమ్మ ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లింది. ఇంటిలో విద్యుత్తు తీగలు రాసుకుని మంటలు రేగాయి. సిమెంట్ ఇటుకలతో కట్టిన పూరిళ్లు, ఇంట్లోని సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక అధికారి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో రూ.లక్షన్నర వరకు ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేశారు.

రహదారి ప్రమాదాలపై డీఎస్పీ పరిశీలన



సీఐలకు సూచనలిస్తున్న డీఎస్పీ ప్రసాద్

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలో రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గురజాల డీఎస్పీ ప్రసాద్ మంగళవారం రాత్రి పరిశీలించారు. ప్రధానంగా రింగురోడ్డు కూడలిపై దృష్టి సారించారు. అక్కడ గతంలో పలుమార్లు ప్రమాదాలు జరగడం వల్ల ప్రమాదాల ప్రాంతంగా గుర్తించారు. ఇక్కడ తీసుకోవాల్సిన చర్యలపై అర్బన్, గ్రామీణ సీఐలు సాంబశివరావు, దిలీప్‌కుమార్‌కు సూచనలు ఇచ్చారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రజలు జాగ్రత్తలు తీసుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. వారివెంట అర్బన్ ఎస్ఐ లక్ష్మయ్య ఉన్నారు.

ఆనందలహరితో ఒత్తిడి లేని విద్య

ధర్మవరం (దుర్గి), న్యూస్‌టుడే: చంద్రబాబు ప్రభుత్వం 1,2 తరగతి విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు మండలంలో ధర్మవరంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దుర్గి మండల పరిషత్ ప్రాథమిక బీసీ పాఠశాలను ఎంపిక చేసినట్లు మండల ప్రత్యేక అధికారి, సీఆర్‌డీఏ ఉప కలెక్టరు ఎన్.ఏసురత్నం తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం అనంతరం ఆనందలహరి బ్రోచర్‌ను ఆయన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గ మాస్టర్ కోచ్ జి.సి.హెచ్.అనంతరామయ్య మాట్లాడుతూ త్వరలో మండలంలో ఎంపిక చేసిన రెండు పాఠశాలకు విద్యాశాఖ ద్వారా బోధన సామగ్రి, సాంకేతిక ట్యాబులు అందజేస్తామని, ఈ విద్యా సంవత్సరం 1,2 తరగతుల విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.శివన్నారాయణ మూర్తి, వైద్యులు కేవీ.రమణమూర్తి, ఏఓ సంధ్యారాణి, సర్పంచి వట్టికొండ వీరభద్రయ్య, ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం 540.90 అడుగులు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే : నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 540.90 అడుగులకు చేరింది. ఇది 190.20 టీఎంసీలకు సమానం. సాగర్ కుడి కాలువకు 9443, ఎడమ కాలువకు 7190, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 2200 క్యూసెక్కులు వదులుతున్నారు.

బడి రుణం తీర్చుకుంటా: మంగ్లా

విజయపురిసౌత్ : చదువుకున్న పాఠశాలకే సేవ చేసుకునే భాగ్యం కలగడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని కేతావత్ మంగ్లా అన్నారు. మంగళవారం విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పని చేస్తానన్నారు.

చలమారెడ్డిని గెలిపిస్తే మంత్రి అవుతారు

మాజీ మంత్రి డొక్కా ★ మాచర్లకు వస్తే అదృష్టం తలుపు తడుతుంది

మాచర్ల, న్యూస్‌టుడే : గత ఎన్నికలలో తెదేపా అభ్యర్థిగా చలమారెడ్డి స్వల్ప ఓట్లతో ఓడారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. మంగళవారం మాచర్లకు వచ్చిన ఆయన జన్మభూమి సందర్భంగా మాట్లాడారు. ఈ సారి ఎన్నికలలో చలమారెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన గెలిస్తే చంద్రబాబు మంత్రి పదవి ఇస్తారని, పార్టీకోసం కష్టపడుతున్న వారికి తప్పనిసరిగా న్యాయం చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి తెదేపాకు మాత్రమే ఉందని, ఈ ప్రాంతంలో తనకు విడదీయలేని బంధం ఉందన్నారు. తాను ఇక్కడే చదువుకున్నట్లు చెప్పారు. ఆ రోజుల్లో ఇక్కడ అన్ని సౌకర్యాలు లేవని, ప్రస్తుతం పట్టణం వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు.



చలమారెడ్డిని అభినందిస్తున్న డొక్కా

మాచర్లకు వచ్చి వెళితే అదృష్టమే

గత జన్మభూమి సందర్భంగా తాను మాచర్లకు వచ్చి వెళ్లానన్నారు. తర్వాత గుంటూరుకు వెళ్లగా సీఎం ఫోన్ చేసి, ఎమ్మెల్సీగా ఎంపిక చేసినట్లు చెప్పగా మీ ఇష్టం సార్ అని చెప్పానని తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఇక్కడి జన్మభూమిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తనకు మాచర్లకు వచ్చిన ప్రతిసారీ ఏదోఒక మంచి జరుగుతుందని.. ఈసారి ఏం వరిస్తుందో తెలియదు కానీ.. మంచి జరుగుతుందనే ఆశ మాత్రం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మంత్రి అవుతారంటూ నినాదాలు చేశారు.

ఏపీటీఎఫ్ కాలమాని ఆవిష్కరణ

దుర్గి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నూతన సంవత్సర కాలమాని, దైనందిని, సీఎల్ రిజిస్టరును మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీమా లక్ష్మీకుమారి, ఎంపీడీఓ అజ్మీరాదేవిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరీ రాయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. మండల విద్యాశాఖాధికారి రామకృష్ణారావు, ఏపీటీఎఫ్ మండల బాధ్యులు ఎస్‌కె.షాహిదా బేగం, యు.శివశంకర్, బి.ప్రసాద్, ఎ.శివప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.



కాలమాని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మీకుమారి

భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం

దుర్గి, న్యూస్‌టుడే: శివ ముక్కోటి పురస్కరించుకుని మంగళవారం స్థానిక నగరేశ్వర, నాగేశ్వర, ఓంకారేశ్వరస్వామి దేవాలయంలో స్వామికి అన్నాభిషేకం చేశారు. ఆలయ పూజారి వెల్లటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు రుత్వికుల వేద మంత్రాల నడుమ ఏకాదశ రుద్రాభిషేకాలు చేసి స్వామికి అన్నాభిషేకం చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు పలువురు భక్తులు పోటీపడ్డారు. అనంతరం అభిషేకం చేసిన అన్నాన్ని ప్రసాదంగా భక్తులకు అందజేశారు. కార్యక్రమాన్ని కపలవాయి మల్లయ, బాబు, అప్పారావు, కృష్ణమూర్తి పర్యవేక్షించారు.



స్వామిని అలంకరించిన పూజారి

మాచర్ల



వికలాంగులకు చేయూత

మాచర్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని జయంత్‌నగర్‌లో చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వికలాంగులకు చేయూత అందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు అన్వర్‌బాషా పట్టణ సీఐ సాంబశివ రావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయించారు. అంతక ముందు కొంతమందికి వైకాపా రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి దుప్పట్లు అందజేశారు.

ఆశల జన్మభూమి సభలు ఆరంభం



మాచర్ల గ్రామీణ : సీమంతంలో పులి శ్రీనివాస్, చలమారెడ్డి

కంభంపాడు (మాచర్ల గ్రామీణ), న్యూస్‌టుడే : తమ సమస్యల పరిష్కారానికి ఎదురు చూస్తున్న ప్రజలకు జన్మభూమి గ్రామసభలు మంగళవారం నుంచి ఆరంభమయ్యాయి. మండలంలోని కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా జన్మభూమి నియోజకవర్గ పర్యవేక్షకుడు, డ్వామా పీడీ పులి శ్రీనివాసులు, రాష్ట్ర పరిశీలకుడు నాగేశ్వరరావు, మండల పర్యవేక్షకుడు, డీఎఫ్‌వో భీమయ్య, తహశీల్దారు వెంకటేశ్వరరావు, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు హాజరయ్యారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశంతో సభ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, తమ శాఖలోని ప్రగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో గర్భిణులకు సీమంతం చేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. సాయంత్రం వరకు సాగిన సభలో విద్యార్థులకు ఆటల పోటీలు, బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి నాంచారయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కారుమంచి శివయ్యతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

విజన్ ఉన్న సమర్థ నేత చంద్రబాబు

మాచర్ల : రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకు వెళ్లాలనే మంచి విజన్ ఉన్న నేత సీఎం చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వీరభద్రాపురం ఎంపీపీ పాఠశాలలో 5 విడత జన్మభూమి- మన ఊరు నిర్వహించారు. దీనికి పురపాలిక కమిషనర్ గిరికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, లోటు బడ్జెట్, ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు అవకాశాలు లేవని, వీటిని పరిష్కరించుకుంటూ చంద్రబాబు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు, రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేసేందుకు ప్రతి అధికారి పని చేస్తున్నారని చెప్పారు. కార్డులు అందనివారు, చంద్రన్న బీమాలో ఇబ్బందులు ఉన్నవారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కొమ్మారెడ్డి చలమారెడ్డి మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేది తెదేపాలోనే అన్నారు. చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాలకు చేయూత అందించేందుకు పింఛన్లు, రేషన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్లు, గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం 400 మందికి స్థల సమస్యపై కలెక్టర్‌తో మాట్లాడాలని డొక్కాని కోరారు. పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ మంగమ్మ, తెదేపా నేతలు యాగంటి మల్లికార్జునరావు, డా. పార్వతయ్య, సామినేని నరసయ్య, పుల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కరరెడ్డి, నోడల్ అధికారి కిరీటిరెడ్డి పాల్గొన్నారు.

రెంటచింతల : మరుగుదొడ్ల బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ గోలిలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో కొద్దిసేపు లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం గోలి, పాలువాయి గేటు గ్రామాలలో సభలు ఏర్పాటు చేశారు. వంద మరుగుదొడ్లు నిర్మించి రెండు నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ జి.లెవీ, పంచాయతీ కార్యదర్శి జాన్‌పీరా జోక్యం చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో డబ్బులు ఖాతాలో జమ చేయిస్తానని హామీ ఇవ్వటంతో శాంతించారు. పాలువాయిగేటులో మండల ప్రత్యేకాధికారి శివన్నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల విద్యార్థినులతో ముగ్గులు వేయించారు. సభలలో రెంటచింతల ఎంపీపీ వడితె జీజా, ఎంపీడీఓ శ్రీదేవి, శ్రీనివాసరెడ్డి, ఏఈలు వెంకటేష్, శ్రీనివాస్‌నాయక్, కోటయ్య, ఏఓ పోట్ల నరసింహారావు, రేఖాజ్యోతి, రామిరెడ్డి, ఆర్ఐ రాజారావు, అధికారులు పాల్గొన్నారు.



రెంటచింతల : రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, తహశీల్దార్



దుర్గి : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రజాప్రతినిధులు

ధర్మవరం (దుర్గి) : ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి, సీఆర్‌డీఏ ఉప కలెక్టరు ఎన్. ఏసురత్నం అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మవరం, శ్యామరాజుపురం గ్రామాల్లో తహశీల్దార్ కె.శివన్నారాయణమూర్తి, ఎంపీడీఓ అజ్మీరాదేవిక నేతృత్వంలో రెండు బృందాల అధికారులు ఆయా గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. ధర్మవరంలో ప్రత్యేక అధికారి ఏసురత్నం పాల్గొన్నారు.

కాచవరంలో గ్రామస్థుల ఆందోళన



రేషన్ కార్డు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కాచవరం (కారంపూడి) : జన్మభూమి గ్రామసభల్లో తప్ప మిగిలిన సమయాల్లో ప్రజలంటే అధికారులకు లెక్కేలేదంటూ కాచవరం గ్రామస్థులు జన్మభూమి- మా ఊరు గ్రామసభలో అధికారులను విమర్శించారు. మంగళవారం గ్రామసభ నిర్వహణకు ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి ఎంపీడీవో హీరాలాల్ నాయక్ బృందం వెళ్లింది. వీరితో పాటు ఎంపీపీ రమావత్ నాగుల్‌నాయక్, జడ్పీటీసీ సభ్యుడు వలపా బాలస్వామి హాజరుకాగా సభ ప్రారంభమవుతూనే గ్రామస్థులు తమకు పింఛన్లను సకాలంలో ఇవ్వలేదని, పక్క గ్రామానికి రమ్మని అక్కడ ఇవ్వకుండా వెళ్లిపోతున్నారని, ఇదే మని ప్రశ్నిస్తే సమాధానం లేదని అన్నారు. నెల మొదట్లో తీసుకోవాల్సిన పింఛను నెలాఖరుకు తీసుకోవాల్సిన పరిస్థితని, తిరగలేక వృద్ధులు, వికలాంగులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇనపరాజుపల్లెలో గ్రామసభను తహశీల్దార్ ప్రసూన బృందం నిర్వహించింది.

మధ్యాహ్న భోజనం తనిఖీ

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : మండలంలోని కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును తహశీల్దారు వెంకటేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. భోజనం నాణ్యత ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా లోపాలుంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో వేముల నాగయ్య, వీఆర్‌ఏ కటికల బాలయ్య, హెచ్‌ఎం సాల్మన్‌రాజు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గోడపత్రాల విడుదల

మాచర్ల, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులు 6,7 తేదీలలో మాచర్లలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ నేతలు పేర్కొన్నారు. మంగళవారం మాచర్లలో ఆ కరపత్రాలు, గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంతో పాటు, నాగార్జునసాగర్, నల్గొండలో శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు.

దాతల సహకారం.. అభినందనీయం



మాట్లాడుతున్న యోగా శిక్షకుడు నరసింహామూర్తి

దుర్గి, న్యూస్‌టుడే : దుర్గిలో స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో వారం వారం నిర్వహిస్తున్న జాతీయ నారాయణసేవ అన్నదాన పథకానికి దాతల సహకారం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం అన్నదాన పథకం 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి గురువారం పేదలకు అందించే అన్నదాన పథకాన్ని నిత్యాన్నదాన పథకంగా మార్చేందుకు నిర్వాహకులు దాతల సహకారంతో ముందుకు నడవాలని కోరారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. పథకం అధ్యక్షుడు పలుచూరి వెంకట సుబ్బారావు దాతలు, ఇంకా దాతలు అందించాల్సిన వివరాల గురించి తెలిపారు. సత్యసాయి భక్తులు ఉదయం సత్యసాయి పతాక ఆవిష్కరణ చేశారు. సత్యసాయి బాబా చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. పలువురు దాతల సహకారంతో పేదలకు అన్నదానం, దుస్తులు అందజేశారు. చిన్నారులు భగవద్గీత పారాయణం, కోలాట ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పి.సాయి సుబ్బరాయుడు, వేమూరి లక్ష్మీనరసింహమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పలుచూరి సుబ్బారావు, పలుచూరి వెంకట నాగేశ్వరరావు, శ్రీరాం మల్లికార్జునరావు, చీదెళ్ల రత్తయ, శ్రీపతి నాగేశ్వరరావు, శ్రీపతి సాంబయ్య, కపలవాయి గోవర్ధనరావు, కపలవాయి సుబ్బయ్య మాస్టారు, కపలవాయి అప్పారావు, ఏచూరి రమేష్‌బాబు పర్యవేక్షించారు.

చంద్రన్న బీమా పంపిణీ

తుమ్మకోట (రెంటచింతల), న్యూస్‌టుడే : మండలంలోని తుమ్మకోటలో మంగళవారం చంద్రన్న బీమా సాయం పంపిణీ చేశారు. తుమ్మకోటకు చెందిన షేక్ జమాల్ సైదా రెండు రోజుల క్రితం మృతి చెందారు. మంగళవారం భార్య మాబుకు రూ.5 వేల ఆర్థిక సాయం నేతలు అందజేశారు. పాలువాయి సొసైటీ అధ్యక్షుడు లింగా పున్నారావు, సాగునీటి సంఘ అధ్యక్షుడు నరసింహారావు, సతీష్, సురేష్ జాని, నాగమణి పాల్గొన్నారు.

నీలంరాజుకు సన్మానం

మాచర్ల, న్యూస్‌టుడే : వెయిట్ లిఫ్టింగ్ జాతీయ పోటీలకు ఎంపికైన మాచర్లకు చెందిన నీలంరాజును పట్టణ సీఐ సాంబశివరావు సన్మానించారు. సోమవారం రాత్రి పట్టణంలోని హనుమాన్ వ్యాయామశాలలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత పట్టుదలతో ముందుకు వస్తే ప్రతిభకు డోకా లేదని చెప్పారు. డా.రామచంద్రారెడ్డి, సత్తెనపల్లి డిప్యూటీ డీఈఓ రామకృష్ణారావు, శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు.

కస్తూరిబా విద్యార్థినుల ప్రతిభ



సాధించిన బహుమతులతో విద్యార్థినులు

కారంపూడి, న్యూస్‌టుడే : పిడుగురాళ్లలో నిర్వహించిన జిల్లాస్థాయి కస్తూరిబా బాలికల విద్యాలయాల క్రీడా పోటీల్లో స్థానిక పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపి పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సొంతం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థినుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేకాధికారిణి శిరీష మాట్లాడుతూ జిల్లాలోని 24 పాఠశాల మధ్య నిర్వహించిన క్రీడా పోటీల్లో కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానం, ఖోఖోలో ద్వితీయ స్థానం, 1500 మీటర్లు, 100, 200, 800 మీటర్ల పరుగులో పాఠశాలకు చెందిన విద్యార్థినులు ప్రథమ, తృతీయ, ద్వితీయ, ద్వితీయ స్థానాలతో పాటు షాట్‌పుట్ విభాగంలో కన్సోలేషన్, స్కిప్పింగ్‌లో ప్రథమ బహుమతులను సొంతం చేసుకున్నట్లు చెప్పారు. మొత్తంగా 25 పాయింట్లు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారని తెలిపారు. రానున్న పల్నాడు బి జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని కోరారు. విద్యార్థినులను, వ్యాయామ ఉపాధ్యాయిని సుస్మితను ఎంపీపీ రమావత్ నాగుల్‌నాయక్, జడ్పీటీసీ సభ్యుడు వలపా బాలస్వామి, సర్పంచి కాల్వ రత్తయ్య, ఎంఈవో వీరయ్య చౌదరి, ముక్కపాటి లింగయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ అభినందించారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మేనేజరు

దుర్గి, న్యూస్‌టుడే : వృత్తి విద్యాకోర్సులలో భాగంగా మంగళవారం ఆదర్శ పాఠశాలలో బ్యాంకింగ్, అండ్ ఫైనాన్స్ కోర్సుల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక స్టేట్‌బ్యాంకులో చేపట్టే లావాదేవీలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ డి.తులసీ జ్యోతి విద్యార్థులను బ్యాంకు మేనేజరు శ్యామలారావు అనుమతితో బ్యాంకు తీసుకువెళ్లి అక్కడి సిబ్బందితో క్షేత్రస్థాయిలో జరిపే లావాదేవీలపై, బ్యాంకు ఉద్యోగుల పనితీరు, విధి విధానాలు, ఆర్థిక లావాదేవీలు, రుణాల అందజేత, లాకర్ల పనితీరు, బ్యాంకింగ్ ఆన్‌లైన్ అనుసంధానం తదితర అంశాలపై సిబ్బందితో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఒకేషనల్ సమన్వయకర్త విజయభాస్కర్, కోర్సు ఉపాధ్యాయుని నాగలక్ష్మి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుకు ఎంపిక

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ఈశ్వరమ్మను ఈ ఏడాది బెస్ట్ ఉమెన్ టీచర్ అవార్డుకు ఎంపిక చేశారు. గుంటూరు జిల్లాలోని 24 కస్తూర్బా గాంధీ పాఠశాలలకు సంబంధించి నూజండ్ల పాఠశాలకు చెందిన ప్రిన్సిపల్‌ను జిల్లా తరపున ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకోనున్నారు.



ఈశ్వరమ్మ

CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

ప్రకాశం జిల్లాలోని ఒక ప్రముఖ స్కూలు నందు 2014 మోడల్ రన్నింగ్ కండీషన్ గల 36 సీట్ల టాటా మార్కోపోలో స్కూలు బస్సు అమ్మబడును. Cont: 9642164119, 9666042243.

BUSINESS SERVICES

ఉత్పత్తి, బిజినెస్, ఫైనాన్స్, కనస్ట్రక్షన్, అన్ని సర్వీస్ సంస్థలు, సమాజముతో పరిచయాలు పెంచుకోవాలను కొంటున్నాము. A to Z సర్వీసెస్. ✆ 88855 22150.

గుడ్ కండీషన్‌లో ఉన్న కొత్తలాప్ టాప్స్, డైనింగ్ టేబుల్, దివాన్ సెట్, కుర్చీలు, సాండ్‌విచ్ మేకర్, ఫిలిప్స్ గ్రిల్ మేకర్, క్రెడయ్యాల తక్కువ ధరకే అమ్మకం కలదు. 97037 70451.

WANTED DEALERS/AGENTS

Wanted Dealers & Distributors (For Mileage) Neo Platron India Pvt. Ltd. Ph: 7337441146

WANTED DISTRIBUTORS
Alphabets
Re-defining Technology....
(A NASSCOM Registered Co.)
Introducing
3D TECHNOLOGY TEXTBOOKS & NOTE BOOKS WITH AUGMENTED REALITY FOR SCHOOLS
A REVOLUTIONARY CHANGE IN TEACHING METHODOLOGY
99489 33369
87904 39969

BUSINESS OFFER

శ్రీ గాయిత్రి కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మెషిన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి, ✆ 98498 22423. (నో ఛార్జెస్).

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

Rtd బ్యాంక్ మేనేజర్‌చే పలురకాలైన సబ్జెక్టులు వివరణాత్మకంగా పునాది గట్టిగా ఉండునట్లు చక్కగా బోధింపబడును. సంప్ర॥ 96429 09849.

SPOKEN ENGLISH

ఛాలెంజ్ ఇంగ్లీషు 50 గళ్ళలో 50 రోజులలో మాట్లాడు రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. ప్రామాణిక 7/1 అరండల్‌పేట, గుంటూరు. ✆ 94405 39029.

HEALTH CARE

DENTAL

గుంటూరులో ప్రముఖ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన డెంటల్ అసిస్టెంట్ కావలెను. Cont: 99166 63228.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

PEOPLE CARE

OLD AGE HOME

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.

అను హోమ్ కేర్ సర్వీస్ వృద్ధులకు, చిన్న పిల్లలను చూసుకొనుటకు, వంట చేయుటకు 24 గం॥ ఆయాలను, అటెండర్స్‌ను మీ ఇంటికి పంపగలము. 90100 80587, 90100 52563.

REAL ESTATE

A.P.Govt **అమరావతి** రాజధాని నిర్మాణములకు రైతులనుంచి తీసుకొన్న భూములకు ప్రతిగా సచివాలయం/VIT ప్రాంతంలో రైతులకిచ్చిన స్థలము అమ్మకము. J.P.చౌదరి. ✆ 84640 37777.

రాజధాని అమరావతి రాయపూడి మండలం, ఉద్దండరాయునిపాలెం వెలగపూడికి అతి దగ్గరలో గ॥ 7500/- అపార్ట్‌మెంట్ ప్లాట్ 15 లక్షలు. బ్యాంక్‌లోన్ కలదు. 92464 70909.

FLAT FOR SALE

గుంటూరు శ్యామలానగర్‌లో Park Ville Projects వారి లక్ష్మీనిలయం అపార్ట్‌మెంట్ నందు 2 & 3 BHK గేటెడ్ కమ్యూనిటీలో 120 ఫ్లాట్స్ కలవు. ✆ 99633 88996.

LAND FOR SALE

ప్రకాశం జిల్లా ఒంగోలు-నంద్యాల రోడ్‌లో ఒంగోలుకు 62 k.m, దొనకొండకు 34 k.m దూరంలో ఉద్యానవన పంటలను సేంద్రీ-సహజ పద్ధతిలో సాగుచేయుటకు అనువుగా తయారు చేసి, గోవులను, కషాయములకు కావలసిన మొక్కలను పెంచుతూ 10 బోర్లు కల్గిన ఏక ప్రదేశముగానున్న 50 ఎకరాల భూమి అమ్మకంనకు కలదు. ✆ 9949163768.

గుంటూరు కూరగాయల మార్కెట్ నుండి 7 KM పొత్తూరు NH5 ఈనాడు ఎదురుగా 7.5 సెంట్లు (360 చ.గ.) నాయుడు పేటలో 3.5 సెంట్లు (169 చ.గ.) భూమి అమ్మకం. ✆ 95504 98827.

PLOT FOR SALE

రాజధానికి అత్యంత దగ్గరలో ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్న కృష్ణా నదికి, వైకుంఠపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో అమరావతి నుండి విజయవాడ వెళ్ళు మెయిన్ రోడ్‌ను ఆనుకొని పెద మద్దూరులో అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్స్ చ.గ కేవలం రూ 4500/- మాత్రమే. సంప్ర: 99599 53069.

గుంటూరు పొన్నూరురోడ్డు ఆంధ్రముస్లీం కాలేజి ప్రక్కన 253 చ॥గ॥ ఖాళీస్థలం ఉత్తరం పడమర ఫేసింగ్ గల ప్లాట్ అమ్మకం కలదు. ✆ 80088 52089, 94942 81268.

TO-LET

శ్రీ వెంకట సుబ్బమ్మ నిలయం, అశోక్ నగర్ 4/5, Gnt. 1వ ఫ్లోర్ పోర్షన్ 2BHK, 2వ ఫ్లోర్‌లో లేడీ స్టూడెంట్స్‌కు 2 రూమ్స్ అద్దెకు కలదు. ✆ 80087 66779, 99515 35712.

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 8-9 లైన్ మధ్య అడ్డరోడ్ విశ్వజ్యోతి అపార్ట్‌మెంట్‌లో 14X10 కొలతలు గల షాపు ఆఫీసులకు, షాపులకు అద్దెకు కలదు. 98481 91207, 2356669.

గుంటూరు బ్రాడీపేట 4/18లో 50X12 సైజు పోష్ హాల్ క్లినిక్స్/ఆఫీసులు/ కమర్షియల్‌కు అనుకూలం. అద్దెకు సంప్రదించండి. ✆ 98482 64648.

JOBS

Wanted Home Tuition for CA IPCC Accounts and Tax Completed Students/Lecturers. ✆ 97037 70451.

Urg Req Lady Telugu Teacher to Teach Classes I to VI & Care Takers also. Basara Concept School, Sai baba Road, Guntur. 94405 87483.

Ignis Careers Pvt Ltd., An English Training Frim is Recruiting Sales/ Marketing: 3 Years Exp. in School Related Business, Banking, Insurance Etc., Salary: 20K to 30K. Locations: Krishna, Guntur. Apply with CV/ Resume to hr@igniscareers.com, ✆ 9100778563/ 9989027755. (Call Between Mon-Sat 9.30 AM- 6 PM)

హాలీవుడ్ & బాలి ఉడ్ థియేటర్లలో పనిచేయుటకు "కంప్యూటర్ బుకింగ్ ఆపరేటర్స్-3" కావలెను. ఆసక్తి గలవారు పూర్తి బయోడేటా+ఫోటోతో థియేటర్‌లో సంప్రదించండి.

సువర్ణకుటీర్ డవలపర్స్ ప్రైలి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కావలెను. అర్హత: 7th-డిగ్రీ. జీతం: 7,000-22,000 (9/3 అరండల్‌పేట) 87123 77377, 83330 00222.

గుంటూరు ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన రిసెప్షనిస్ట్, టెలీకాలర్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 94907 89174, 93980 65629.

గుంటూరు నల్లపాడు రోడ్డులో ఐరన్ షాపులో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & వంటవచ్చిన భార్యభర్తలు గల వాచ్‌మెన్ & సీనియర్ కార్ డ్రైవర్ కావలెను. వసతి సౌకర్యం . ✆ 81255 52525.

DS-MAX నందు 27 సం॥ లోపు ఇంటర్ to PG యువకులు 15,000/- పైన వెంటనే కావలెను. ఉచిత వసతి కలదు. ✆ 80964 25651, 90323 23256.

లేడి రిసెప్షనిస్ట్, ట్రైనర్, కంప్యూటర్ ల్యాబ్ ఫ్యాకల్టీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్... తెనాలిలోని ప్రముఖ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌కు కావలెను. ✆ 80085 87969.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ.✆ 7032025222

గుంటూరు నవభారత్‌నగర్ గాయత్రిబోటిక్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 95058 77888.

సబ్ కాంట్రాక్టర్స్ కావలెను:- ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపనీకి రోడ్ అప్రోచెస్‌కు మొరం సప్లయి చేయుటకు స్వంత లారీలు కల్గిన సబ్ కాంట్రాక్టర్స్ కావలెను. ✆ 94401 41586/ 93922 77175.

గుంటూరు బ్రాడీపేట 4/1 గాంధీఖాదీ బండార్ నందు, జెంట్స్ రెడీమేడ్స్ మరియు శారీస్ కౌంటర్ నందు సేల్స్‌బాయ్స్ మరియు హెల్పర్స్ కావలెను. 80740 93011.

PVC పైప్స్ & ఫిట్టింగ్స్ డిస్ట్రిబ్యూటర్‌కు సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ కావలెను. FMCH ఎలక్ట్రికల్ శానిటరీలో అనుభవం గల వారికి ప్రాధాన్యత. జీ: 12 వేలు, TA & DA. ✆ 91333 17689, 87.

గుంటూరు మా ఆఫీసు నందు పనిచేయుటకు ఆఫీస్‌బాయ్స్ (M) కావలెను. వయస్సు 25 సం॥లోపు. గుంటూరు లోకల్ వారు మాత్రమే. ✆ 85200 11125.

25 సం॥లుగా నడుపబడుతున్న ప్రముఖ బ్రెడ్ ప్రొడక్ట్స్‌లను సేల్ చేయుటకు పార్ట్‌టైమ్ & ఫుల్ టైం ఆటో డ్రైవర్స్ కావలెను. సంప్ర॥ 90592 36666.

ఆఫీసు నందు పనిచేయుటకు బాయ్స్, హెల్పర్స్ కావలెను. స్మార్ట్‌లైఫ్ జిమ్ బృందావన్‌గార్డెన్స్ గుంటూరు. సంప్ర: 95026 66637.

గుంటూరు సిటీలో రెస్టారెంట్ నందు పార్ట్/ఫుల్ టైమ్ పనిచేయుటకు అనుభవమున్న వెయిటర్స్ కావలెను. వ: 18-35 సం॥ స్వచ్ ఆహార్ రెస్టారెంట్. 80194 47799, 95734 35858.

గుంటూరు CAFEలో పనిచేయుటకు అర్జెంటుగా లేడీస్ కావలెను. (22 సం॥లోపు) ఆకర్షణీయమైన జీతం, బృందావన్ గార్డెన్స్ మెయిన్‌రోడ్, 96424 39161, 80744 01613.

గుంటూరు సిటీ ఆఫీసు నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ 89193 14999, 90006 56886.

గుంటూరు ప్రముఖ బేకరీ సంస్థలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్-3. అ: డిగ్రీ, జీ: 9 వేలు, కంప్యూటర్ అనుభవం వారు కావలెను. సేల్స్ బాయ్స్, గరల్స్ కావలెను. జీ: 6 వేలు, అ: ఇంటర్. ✆ 98859 00500.

గుంటూరు ఓవర్‌సీస్‌లో పనిచేయుటకు లేడీ కౌన్సిలర్, రిసెప్షనిస్ట్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ. సంప్ర॥ 85000 59394.

4/3 బ్రాడీపేట నందు గల ఎయిర్‌టెల్ స్టోర్‌లో పనిచేయుటకు లేడి ఎగ్జిక్యూటివ్స్ మరియు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ :98491 83938.

ప్రముఖ హాస్పటల్‌లో పనిచేయుటకు లేడీ/జంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 84999 86924.

గుంటూరులోని ప్రముఖ కనస్ట్రక్షన్ కంపెనీవారికి MBA అర్హత కలిగిన Good Looking Lady PRO's-2 Nos. కావలెను. 83319 22223, 88850 80059.

మా కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్/టెలికాలర్స్ కావలెను. Salary. 9,500 Timing: 9:30 Am to 5:30 Pm. 77801 30061.

ప్రైవేటు బ్యాంకులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (7 No's) కావలెను. Age: 35 లోపు, Q: ఇంటర్ - P.G. జీ: 12500-16700. 90529 40954.

గుంటూరులో గ్లోబల్ ప్లాజా, నరసరావుపేటలో Vision Solutions నందు P/F టైమ్ అవకాశాలు కలవు. Q: Any Degree. Age: 20+. 94929 39816, 94404 20074.

ప్రముఖ కంపెనీలో ఫైనాన్షియల్ అడ్వైజర్స్ ఏజెన్సీ మేనేజర్స్ నెలకు మంచిజీతం+కమీషన్. Q: 10-PG, హౌస్‌వైఫ్స్, రిటైర్డ్, VRS, ఫారిన్ ట్రిప్స్ (Rtd బ్యాంక్ ఎంప్లాయిస్‌కు ప్రాధాన్యత) ✆ :98498 64477.

A1 కార్స్ వారి ఆఫీసు నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. అర్హత, అనుభవమును బట్టి జీతం సంప్ర: రిలయెన్స్ పెట్రోలు బంకు వెనుక, M.G.అవుటర్ రింగ్ రోడ్, గుంటూరు. 90320 35203.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జన్మభూమి కమిటీలతో పారదర్శకతకు తూట్లు

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన

వినుకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి కమిటీల ప్రమేయంతో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు ఆరోపించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌తో పాలనలో పారదర్శకత పెరిగిందని చెప్పుకుంటున్న పాలకులు వారి అంగీకారం లేనిది రేషన్ కార్డు కూడా ఇవ్వడం లేదని చెప్పారు. రాజీవ్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉండగా జన్మభూమి కమిటీలు ఎందుకని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో తెదేపా కార్యకర్తలకే అన్ని పథకాలు ఇస్తామనుకుంటే దానిని అధికారికంగా బోర్డులు పెట్టండి ఇతర పార్టీల వారు ఎవరూ దరఖాస్తు చేయకుండా ఉంటారన్నారు. గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులను ఇప్పటి వరకు పరిష్కరించకుండా మళ్లీ ఇప్పుడు ఐదో విడత జన్మభూమి మొదలు పెట్టారని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాన్ని తాము అడ్డుకోవడం లేదని ఉన్న లోపాలను ఎత్తి చూపుతున్నామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇళ్లకు ఇప్పటి వరకు పెండింగ్ బిల్లులు ఇవ్వలేదని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలో హిందూ శ్మశాన వాటికలకు రక్షణ లేక పరాధీనం అవుతున్నాయని వాటిని అభివృద్ధి చేయాలని సూచించారు. పట్టణ తాగునీటి పథకానికి నిధులు మంజూరయితే ఆనందించే వారిలో తాము ఉంటామని మక్కెన వివరించారు. సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ గుంటకల ప్రసాదరావు, మాజీ ఎంపీపీ తులసిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా కాలేషా, జిల్లా నేతలు భూమా చంద్రశేఖర్, రెడ్డి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

మల్లికార్జునపేట(గుంటూరు), న్యూస్‌టుడే: 'జన్మభూమి మాఊరు' కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో లక్ష కుటుంబాలు ఇళ్ల స్థలాలు లేవని, వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో గత అనేక సంవత్సరాల నుంచి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని నివాసముంటున్న వారికి పట్టాలు లేవని, వెంటనే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో పీడబ్ల్యూడీ ఇరిగేషన్, చెరువు, వాగు, డొంక, అటవీ భూములను ఇతర ప్రభుత్వ భూముల్లోనూ, గుంటూరులోని ప్రగతినగర్, సుందరయ్యనగర్ కాలనీల్లో వారికి ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత జన్మభూమి కార్యక్రమంలో అయినా వారికి పట్టాలు ఇవ్వాలని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు వై.రాధాకృష్ణ, ఎన్.కాళిదాసు, ఇ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాశం రామారావు

5, 6 తేదీల్లో ఆర్వీఆర్‌జేసీలో యూత్ ఫెస్ట్

ఎస్వీఎన్‌కాలనీ(గుంటూరు), న్యూస్‌టుడే: ఈనెల 5, 6 తేదీల్లో నగర శివారు ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో యూత్‌ఫెస్ట్-2018 పేరుతో జాతీయ స్థాయిలో టెక్నికల్, సాంస్కృతిక, క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య తెలిపారు. గుంటూరు ఎస్వీఎన్‌కాలనీలోని నగర కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ పి.ఉదయ్‌భాస్కర్, టుబాకో బోర్డు కార్యదర్శి అద్దంకి శ్రీధర్‌బాబు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. 5న సివిల్ విభాగం సివిల్-కార్నివాల్, కెమికల్ విభాగం-చెక్, సీఎస్ఈ ఐటీ, ఎంసీ-సిస్కిరో, ఈసీఈ-అరోస్టాజ్, ఈఈఈ-ఎలక్ట్రానిక్ ఆరంజ్, ఎంబీఏ-మేన్‌మీట్, మెకానికల్-మెక్‌మంత్ర పేరుతో పోటీలు జరుగుతాయని ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాస్ చెప్పారు. కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ 5న క్రీడా, సాంస్కృతిక పోటీలు ఉంటాయన్నారు. కోశాధికారి డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, డైరెక్టర్స్ డాక్టర్ ఎ.సుధాకర్, డాక్టర్ బి.రవీంద్రబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న బసవపున్నయ్య, తదితరులు

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 91, రిటైల్ ధర - 113, చికెన్ విత్ స్కిన్ - 164, చికెన్ స్కిన్‌లెస్ - 186.
కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం ధర - 91, రిటైల్ ధర -113, చికెన్ విత్ స్కిన్ -164, చికెన్ స్కిన్‌లెస్ - 186.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర -94, 102, 113, చికెన్ విత్ స్కిన్- 182, చికెన్ స్కిన్‌లెస్- 192.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.75 పై॥.
★ నెక్ విజయవాడ ఆఫీస్: Ph: 0866 - 6582559.

విజయవాడ పటమటకు చెందిన రవి కుమార్ అనే ప్రైవేటు ఉద్యోగి ఇంట్లో వాళ్లు ఊరు వెళ్లడంతో అదే ప్రాంతంలోని ఓ కర్రీ పాయింట్‌లో సాయంత్రం రూ.15లకు బంగాళదుంప కూర కొనుక్కుని వెళ్లాడు. అన్నం వండుకుని తీరా తిందామని కంచం ముందు కూర్చుంటే తీసుకెళ్లిన కూర వాసన వస్తుంది. వెంటనే సంబంధింత దుకాణం వద్దకు వెళ్లి అడగ్గా.. అయ్యో చూడలేదు సార్.. ఆగండి ఇంకోటి ఇస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు.

గుంటూరు బ్రాడీపేటలోని ఓ కర్రీ పాయింట్‌లో కూరలు (మాంసాహారం) తీసుకెళ్లిన వెంకట్రావుకు నూనె ఎక్కువగా ఉండటంతో వెంట్రుకలు ఉండటాన్ని గమనించాడు. వాటిని తీసేసి తిన్నాడు. ఫలితంగా ఆ రోజు రాత్రి ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఇదేమిటని వైద్యుడ్ని అడగ్గా.. మీకు ఫుడ్‌పాయిజన్ అయిందని, ఏం తిన్నారని ప్రశ్నించారు. చెప్పగా.. రాత్రి తిన్న కూరలో నూనె మంచిది కాదని తేల్చి చెప్పారు.



ఆరోగ్యానికి చేటు చేయకూరా



❖ కొని తెచ్చుకుంటున్న అనారోగ్యం

❖ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కర్రీ పాయింట్లు

❖ నిల్వ అమ్మకాలతో వినియోగదారుల ఇబ్బందులు

ఈనాడు డిజిటల్, అమరావతి

నవ్యాంధ్ర రాజధాని ప్రాంతాలైన విజయవాడ, గుంటూరు నగరాలకు విద్యా, ఉద్యోగాల కోసం గ్రామీణ ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వచ్చి స్థిర నివాసాలు ఏర్పరచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది బ్యాచ్‌లర్లుగా ఉంటున్నారు. దీంతో కర్రీ పాయింట్లకు గిరాకీ పెరిగింది. కొద్దిపాటి పెట్టుబడి కావడంతో ఎక్కువ మంది ఈ వ్యాపారంపైనే దృష్టిసారిస్తున్నారు. అయితే చాలా కర్రీ పాయింట్లలో రోజు రోజుకు శుచి శుభ్రత కనుమరుగవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు బ్యాచిలర్లు సమయం లేక వంట చేసుకోలేని వారికి ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఈ కేంద్రాలు.. ప్రస్తుతం ఇంట్లో ఇద్దరు ఉద్యోగాలు చేస్తుండటం, వారాంతాల్లో సైతం బయట నుంచి తెచ్చుకునేందుకే ఆసక్తి చూపిస్తుండటంతో ప్రతి వీధిలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రస్తుతం లాభార్జనే ధ్యేయంగా మారిపోవడంతో అనారోగ్యాన్ని పంచుతున్నాయి. మిగిలిన ఆహారాన్ని రోజుల తరబడి ఫ్రిజ్‌లో పెట్టి మళ్లీ వాటిని వేడి చేసి విక్రయించేస్తున్నారు. రుచి కోసం నూనెలు, కారం, మాసాలాలు దట్టించి వండేస్తున్నారు. చాలా కేంద్రాల్లో నాణ్యమైన కూరగాయలు వాడటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఆహార పదార్థాలపై కూడా ఎలాంటి మూతలు పెట్టడం లేదు. ఈగలు, దోమలు ముసురుతున్నా సరే వాటినే విక్రయించేస్తున్నారు. ఇలాంటి కర్రీ పాయింట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

రెండు నగరాల్లో కుప్పలు తెప్పలుగా..

విజయవాడ, గుంటూరు నగరాల్లో కర్రీ పాయింట్లకు కొదవ లేదు. విజయవాడ లబ్బీపేట, మొగల్రాజపురం, ఆటోనగర్, పటమట, కృష్ణలంక, చిట్టినగర్, మధురానగర్, ఇబ్రహీంపట్నం, గుంటూరులోని బ్రాడీపేట, అరండల్‌పేట, గుజ్జనగుండ్ల, మార్కెట్టు సెంటరు ఇలా అన్ని ప్రాంతాల్లో వేల సంఖ్యలో కర్రీ పాయింట్లు పుట్టుకొచ్చాయి. వీటిలో నిబంధనల ప్రకారం శుచి, శుభ్రత పాటిస్తూ వ్యాపారం నిర్వహిస్తున్న కేంద్రాలు కూడా ఉన్నాయి. అయితే చాలా కేంద్రాలు లాభార్జనే ధ్యేయంగా నిబంధనలు గాలికి వదిలేశాయి.

దృష్టి సారిస్తేగా..



చిరు వ్యాపారమనే దృష్టితో అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీనినే ఆసరాగా తీసుకొని కొందరు నిర్వాహకులు చిత్తానుసారం పనిచేస్తున్నారు. వంటలు చేసే ప్రాంతం నుంచి విక్రయించే స్థలం వరకు ఎలాంటి శుభ్రత పాటించడం లేదు. ఇందులో వంట చేసే వారు.. వాటిని కింద కట్టి ఇచ్చే వారి వ్యక్తిగత శుభ్రత దారుణంగా ఉంటోంది. నిర్వాహకులు పని చేసే వారి శుభ్రతపై దృష్టి పెట్టడంలేదు. దీంతో కొందరు మురికి దుస్తులు, చేతికి గోళ్లలో మట్టి ఉండటం, కారుతున్న చెమట తుడుచుకొని అవే చేతులతో పని చేయడం, మరుగుదొడ్లను వినియోగించిన తర్వాత ఎలాంటి శుభ్రత పాటించడం లేదు. వండిన ప్రాతలను కూడా సక్రమంగా శుభ్రం చేయడం లేదు. పైపై కడిగి వాటిలో రెండో రోజు వండుతున్నారు. మిగిలిపోయిన కూరలను ఫ్రిజ్‌ల్లో పెట్టి రెండో రోజు విక్రయిస్తున్నారు. మాంసాహారం అయితే కొన్నిసార్లు ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉంచుతున్నారు. తర్వాత రోజు అందులో కాస్త కారం, నూనె, మసాలాలు వేయడంతో పాటు పైన కాస్త కొత్తిమీర చల్లి తాజాది అన్నట్లు భ్రమింపజేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

- కర్రీ పాయింట్లు శుభ్రమైన వాతావరణంలో నిర్వహించాలి. వంటశాల పారదర్శకంగా ఉండాలి. వంటలు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారికి ఎలాంటి అంటు రోగాలు ఉండకూడదు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.
- చేతికి గ్లౌజులు, తలకు టోపీ ధరించాలి. చేతి గోళ్లు పెరగకుండా, మట్టి లేకుండా చూసుకోవాలి. అవసరమైతే అవగాహన కల్పించాలి. వండిన వంటలపై మూతలు తప్పనిసరి. కిచెన్‌లో బొద్దింకలు ఇతర కీటకాలు లేకుండా చేసుకోవాలి.
- చాలాచోట్ల పొగలు కక్కే కూరలు తక్కువ మైక్రాన్‌లు ఉన్న ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి ఇస్తున్నారు. దీనివల్ల ఆ వేడికి ప్లాస్టిక్ కూరల్లో కలిసిపోతుంది. ఇలాంటి కూరలు తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.
- వేడికి ఎలాంటి సంకోచ వ్యాకోచాలు చెందని బయోడిస్పోజబుల్ కప్పులు వినియోగించాలి. అయితే ఖరీదు ఎక్కువ కావడంతో దాదాపు అన్నిచోట్లా ప్లాస్టిక్ సంచులనే వినియోగిస్తున్నారు.
- ప్రభుత్వం అనుమతించిన 50 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులను వాడటం వల్ల కొంత వేడి వరకు కరిగే పరిస్థితి ఉండదు. అయితే చాలా కేంద్రాల్లో అంతకంటే తక్కువ మందం ఉన్నవాటినే వినియోగిస్తున్నారు.
- ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకునే కంటే.. ఇంటి నుంచే బాక్సులు తీసుకెళ్లడం ఉత్తమం.

తింటే ఆరోగ్యం హరీ...

- చాలా కర్రీ పాయింట్లలో రుచి కోసం అధిక మసాలాలు, నూనెలు, కారం వాడేస్తున్నారు. మాంసాహారంలో అయితే ఈ పరిమాణం ఎక్కువే ఉంటోంది. తరచూ ఇలాంటివి తినడం వల్ల జీర్ణకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. దీర్ఘకాలంలో ఉదర, పేగు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని అంకాలజిస్టుల హెచ్చరిస్తున్నారు. శరీరంలోకి అధిక కేలరీలు చేరతాయి. దీనికి తోడు శారీరక శ్రమ లేక పోవడం వల్ల అధిక బరువు సమస్యగా మారుతుంది.
- మధుమేహం, అధిక రక్తపోటు ఇతర దీర్ఘకాలిక సమస్యలు ఉన్నవారికి సమస్యలు తప్పవు.
- వండిన మాంసాహారం, ఇతర కూరలను రోజుల తరబడి నిల్వ చేయడం వల్ల అందులో సాల్మోనెల్లా అనే ప్రమాదకర బ్యాక్టీరియా వృద్ధి చెందుతోంది. ఇది డయేరియా ఇతర వ్యాధులకు కారణమవుతుంది.
- చాలాచోట్ల వంటకు వాడే నీళ్లు కూడా పరిశుభ్రంగా ఉండటం లేదు. బోరు నీళ్లలో భార లోహాలు ఉంటే ప్రమాదం.



సక్రమమైన ఆహారంతోనే ఆరోగ్యం

ఈ రోజుల్లో ఆహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి. నగరంలో దొరికే ప్రతి వస్తువు కొందరు కల్తీ చేస్తున్నారు. దీంతో ఏది కొనాలన్నా.. ఏది తినాలన్నా భయపడాల్సి వస్తుంది. కొంత కర్రీపాయింట్ల యజమానులు, రోడ్డుపై తినుబండారాలు తయారు చేసి అమ్మేవారు తక్కువ ధరకు వస్తున్నాయని నాణ్యత లేని పదార్థాలతోనే వాటిని తయారు చేస్తున్నారు. దీంతో ఎక్కువగా అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. వీలైనంత వరకు బయట ఆహార పదార్థాల జోలికి పోకపోవడమే మంచింది. ఎప్పుడైనా బయట ఆహారం తినాల్సి వస్తే.. కాస్త శుభ్రత పాటించే వాటిని చూసుకొని వెళ్లడం మంచిది.

– మాలకొండారెడ్డి, వైద్యులు

తపాలా జీవిత బీమా సేకరణకు ఏజెంట్ల ఎంపిక

కలెక్టరేట్(గంటూరు), న్యూస్‌టుడే: తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాల జీవిత బీమా పాలసీల సేకరణకు ఏజెంట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్లు గుంటూరు డివిజన్ సూపరింటెండెంట్ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు బయోడేటాతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, పదో తరగతి, ఇంటర్మీడియట్ ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకురావాలని, ఎంపికయిన అభ్యర్థులు రూ. 250 అనుమతి రుసుం కింద జమ చేయాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 0863-2255988 నంబరును సంప్రదించవచ్చన్నారు.

స్వాస్థ్య విద్యా వాహిని తిరిగి ప్రారంభం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: స్వాస్థ్య విద్యా వాహిని కార్యక్రమం మంగళవారం నుంచి తిరిగి ప్రారంభమైంది. గత నెల రోజుల నుంచి సెలవులు ప్రకటించిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ మొదలుపెట్టారు. ఇది పది నెలల పాటు కొనసాగనుంది. పల్లెల్లో సామాజిక, ఆరోగ్య, అక్షరాస్యతపై వైద్య విద్యార్థులు అధ్యయనం చేయనున్నారు. ఎంపిక చేసిన గ్రామాలకు ఇద్దరు చొప్పున వెళ్లి అక్కడి పరిస్థితులపై నిర్ణీత నమూనాలో నివేదిక తయారు చేసి ఆన్‌లైన్‌లో సమర్పించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను సందర్శించి గమనించిన అంశాలను వారు తెలియజేయనున్నారు. గుంటూరు వైద్య కళాశాలలో ప్రధాన ఆచార్యులు సుబ్బారావు, వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో యాస్మిన్ విద్యార్థులు వెళ్లే వాహనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సామాజిక వైద్య శాస్త్ర విభాగం అధిపతి నాగేశ్వరరావు, సహాయ ఆచార్యులు భాస్కరి తదితరులు పాల్గొన్నారు.

తులసీ సీడ్స్ కంపెనీలో అధికారుల తనిఖీలు



ఫిరంగిపురంలోని తులసీ సీడ్స్ కంపెనీలో తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖ కమిషనరేట్ అధికారులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఫిరంగిపురంలోని తులసీసీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మంగళవారం వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయం ఏడీఏలు, జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి వ్యవసాయాధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో సీడ్ ప్రోసెసింగ్ కంపెనీ కావటంతో తనిఖీలు చేపట్టారు. కంపెనీలోని సరకు, లాట్స్ వివరాలతో పాటు హెర్బిసైడ్ టాలరెంట్ టెస్ట్ కోసం వ్యవసాయాధికారులు నమూనాలను సేకరించారు. తనిఖీల్లో కమిషనరేట్ కార్యాలయ ఏడీఏలు ఎం. గోపాల్, పి. ఆర్. శ్రీధర్‌రెడ్డి, ఏవోలు కె. రమణకుమార్, బి. బ్రాహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూటికి అరవై మార్కులు తెచ్చుకుంటే ఒక నక్షత్రం, 80 మార్కుల వరకు తెచ్చుకుంటే రెండు, అంతకు మించి వస్తే మూడు నక్షత్రాలు.. కార్పొరేట్ పాఠశాలలో మాదిరి పురపాలక పాఠశాలల్లో కొత్త మార్పులకు అధికారులు శ్రీకారం చుట్టారు. పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కుల సాధనపై ప్రత్యేక దృష్టి సారించారు. మార్కుల సాధన ఆధారంగా విద్యార్థులకు నక్షత్రాలు కేటాయిస్తున్నారు. మంచి గ్రేడు సాధించడంతో పాటు చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణనిచ్చి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక రూపొందించారు. ఒక్కొక్క పురపాలక ఉన్నత పాఠశాలలో కనీసం 10 మంది విద్యార్థులైనా 10కి 10 జీపీఏ సాధించేలా బోధన సాగిస్తున్నారు. ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

ఆ సత్తా ఉందా మీలో?



- ❖ పది విద్యార్థులకు మార్కులను బట్టి నక్షత్రాల కేటాయింపు
- ❖ పురపాలక పాఠశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణతకు ప్రణాళిక

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే

పురపాలక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను మూడు భాగాలుగా విభజించారు. దీనికి అనుగుణంగా విద్యార్థులను ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారు. విద్యార్థులకు వచ్చిన మార్కుల ఆధారంగా 35 నుంచి 58 శాతం మధ్య ఉన్న విద్యార్థులను సింగిల్ స్టార్‌ను, 58 నుంచి 80 శాతం మధ్య ఉన్నవారికి డబుల్ స్టార్, 80 శాతంపైన మార్కులు తెచ్చుకున్న వారికి ట్రిబుల్ స్టార్‌ను కేటాయించారు. వీరికి ప్రత్యేక మెటిరియల్ కూడా తయారు చేసి వారి సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యా బోధన చేస్తున్నారు. పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులకు సర్కిల్ 1, 2, 3, 4 అనే పరీక్షలు కూడా రాయిస్తున్నారు. ఒక్కొక్క సర్కిల్ పరీక్షకు 25 శాతం పాఠ్యాంశాలు వచ్చేలా ప్రశ్నపత్రాన్ని తయారు చేసి పరీక్షలు పెడుతున్నారు. వీటిని పబ్లిక్ పరీక్షల తరహాలో పరీక్షలు రాయిస్తుండటంతో విద్యార్థులకు పరీక్ష అంటే భయం లేకుండా చేస్తున్నారు. వచ్చిన మార్కులు ఆధారంగా వారికి పాఠ్యాంశాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.



చిలకలూరిపేట బీఆర్‌ఐజీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతి

విద్యార్థులకు అమలవుతున్న ప్రత్యేక తరగతుల వివరాలను ఎప్పటికప్పుడు డీఎంఏ కార్యాలయానికి ఆన్‌లైన్ సమాచారం అందిస్తున్నారు. జిల్లాలో చిలకలూరిపేట-1, తెనాలి-6, బాపట్ల-1, నరసరావుపేట-3, గుంటూరు-11, రేపల్లె-2, మంగళగిరి-1, పొన్నూరు-3 పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలో మొత్తం 28 పురపాలక సంఘ పాఠశాలల్లో 2533 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నారు.

సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు

పదో తరగతి విద్యార్థులు ప్రతిరోజు కూడా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. దీంతో పాటు జిల్లాలో అన్ని మున్సిపాలిటీ పాఠశాలల్లోని ప్రతిభ గలిగిన 250 మందికి 10కి 10 గ్రేడ్‌పాయిట్లు సాధించేలా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారు. పాఠశాల సెలవు రోజుల్లో కూడా ఉపాధ్యాయులు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు పాఠ్యాంశాల వారీగా తరగతులు నిర్వహిస్తూ మంచి మార్కులు సాధించేలా సూచనలు సైతం అందిస్తున్నారు. వీరికి భోజనం, అల్పాహారం కూడా పాఠశాలల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. 2017 డిసెంబర్ రెండో వారం నుంచి పది

ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధన



పురపాలక సంఘ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు వచ్చేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. దీంతోపాటు ఎక్కువ మంది విద్యార్థులకు పదికి పది గ్రేడ్ పాయింట్లు వచ్చేలా ప్రతిభ గల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నాం. 10కి 10 పాయింట్లు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు అందజేస్తున్నాం. నూరు శాతం సాధించిన పాఠశాలకు రూ.లక్ష కూడా ఇవ్వనున్నారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై పూర్తి స్థాయి పట్టు సాధించి మంచి మార్కులు సాధించడానికి బోధన సాగిస్తున్నాం.


- జి.సాంబశివరావు, చిలకలూరిపేట బీఆర్‌ఐజీ పురపాలక సంఘోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు




తమకు ఇచ్చిన ప్రత్యేక సామగ్రి చూపుతున్న విద్యార్థులు

ప్రతిన బూనుదాం.. పరిరక్షిద్దాం







అమ్మ మమ్మీగా.. నాన్న డాడీగా.. బడి స్కూల్‌గా..

కళాశాల కాలేజీగా.. దస్త్రం ఫైల్‌గా.. ఇలా, విద్యాలయం.. కుటుంబం.. ప్రభుత్వ కార్యాలయం.. చిత్రపరిశ్రమ.. ఇంటా బయట.. ప్రతిచోట ఆంగ్ల ఆధిపత్యం ఎక్కువైంది. అచ్చమైన.. స్వచ్ఛమైన తెలుగు పదాలు కనుమరుగవుతున్నాయి. ఫలితంగా మాతృభాష మృతభాషగా మారుతోంది.

న్యూస్‌టుడే, నగరం

తెలుగు జాతి మనది.. నిండుగా వెలుగు జాతి మనది అని గాయకుడు గళమెత్తినా... చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా.. గతమెంతో ఘనకీర్తి కలవోడా అని రచయత కలమెత్తినా... ఓ రోమాంచిత ప్రేరణ జాతిమొత్తాన్ని ప్రజ్వలింపజేస్తుంది. కానీ, ఆంగ్లభాష పెత్తనంతో తెలుగు మసకబారుతోంది. భాషాభిమానంతోనే మళ్లీ దానిని వెలిగించగలం అంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాతృభాషాభివృద్ధికి నడుం కట్టింది. ముఖ్యమంత్రి 2018ని తెలుగు భాష పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించారు. అయితే, ప్రజలు కూడా తమ కర్తవ్యం గుర్తెరగాలి. భాషా వికాసానికి నడుం కట్టాలి.. పరిరక్షణకు ప్రతిన బూనాలి.

మన ఇంటి నుంచే మొదలుపెడదాం

శిశువుకు మొదటి పాఠశాల అమ్మ ఒడే. అమ్మ పాల రుచి ఎలాంటిదో భాష తియ్యదనం అలాంటిది. ఉగ్గుపాల నుంచే బిడ్డకు తల్లి మనోభావాలు అర్థమవుతాయి. చందమామ రావే జాబిల్లి రావే అని పాట పాడుతూ తల్లి అన్నం ముద్దలు తినిపించిన వేళ... బిడ్డ ఎంత ఆనంద పరవశుడవుతాడో, తెలుగు సరస్వతీ అంతే పరవశురాలవుతుంది. కానీ, బిడ్డలు పుట్టినప్పటి నుంచి 'ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్' అనే ఆంగ్ల పద్యాలకు నేటి అభినవ అమ్మలు తొలి గురువులవుతున్నారు. ప్రస్తుతం ఇంట్లో వినియోగించే మాటలు కూడా ఆంగ్లమయంగా మారాయి. మంచినీరు కాస్త వాటర్‌గా మారింది. కుర్చీ ఛైర్‌గాను, కలం.. పెన్‌గా మారిపోయిన పరిస్థితి ప్రతి ఇంట్లోనూ మనకు కనిపిస్తోంది. ఈ పరిస్థితికి తల్లిదండ్రులే ముగింపు పలకాలి. ఇంట్లో సాధ్యమైనంత వరకు వాడుకలో ఉన్న తెలుగు పదాలే వినియోగించాలి.



మాతృభాషను కాపాడుకునేందుకు 2018ని తెలుగు భాష పరిరక్షణ సంవత్సరంగా ప్రకటిస్తున్నా. సాంస్కృతిక శాఖ, గ్రంథాలయ శాఖను అనుసంధానం చేసి భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలనే ఆలోచన చేస్తున్నా.

- నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

రాయలేరు.. చదవలేరు

నేటితరం విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో విద్యాభ్యాసం చేస్తూ అటు ఆంగ్లంపై పట్టు సాధించలేక.. ఇటు తెలుగు భాష రాక రెంటికీ దూరమవుతున్నారు. మొన్నటి వరకు పదో తరగతిలో తెలుగు భాషను వదిలేసి ఎక్కువ మార్కులు సాధించాలని సంస్కృతం తీసుకొన్నారు. కానీ, ప్రభుత్వం 12వ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేస్తూ తీసుకొన్న నిర్ణయంతో ఈ పరిస్థితి మారనుంది. ప్రభుత్వాలు ఎన్ని నిర్ణయాలు తీసుకొన్నా ఉపాధ్యాయులు సైతం తెలుగుభాషాభివృద్ధికి సహకరించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్లభాష అవసరం ఉంది. అయితే, తెలుగుకు సముచిత స్థానం కల్పిస్తూనే ఆంగ్లం నేర్చుకునేలా గురువులు విద్యార్థులను తీర్చిదిద్దాలి.

> **" ఓ ప్రైవేట్ పాఠశాలలో 50 మంది ఆంగ్ల మాధ్యమ విద్యార్థులకు తెలుగులో పరీక్ష పెడితే అందులో 30 మందికి తెలుగు సరిగ్గా రాయడం రాలేదు. తమ పేరు రాయడంలో సైతం అక్షర దోషాలు దొర్లాయి. అలా, అని వారికి ఆంగ్లంలోనూ సరైన పరిజ్ఞానం లేదు. "**



ఆదేశాలు అమ్మ భాషలోనే ఉండాలి..: తెలుగుభాషాభివృద్ధి కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతుల్లోని సమాచారం తెలుగు భాషలోనే ఉండాలని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమే. పొరుగు రాష్ట్రం తమిళనాడులో తమిళులు తమ భాషపై అపారమైన అభిమానం చూపుతారు. అక్కడి ప్రభుత్వం బస్సు టిక్కెట్లపై వివరాలన్నీ తమిళంలోనే ప్రచురించేలా ఎప్పుడో చర్యలు చేపట్టింది. ఇక్కడా కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేయాలి.

నాడు కన్నవారి కలలు, పాడి పంటలు, ఉమ్మడి కుటుంబం పండంటి కాపురం, మంగమ్మగారి మనవడు...

నేడు విడుదలవుతున్న చలన చిత్రాల్లో సగానికిపైగా ఆంగ్ల పదాలే ఉంటున్నాయి. తేనెలొలికే తెలుగు అక్షరాలున్నా ఆంగ్లంపై మోజు తగ్గడం లేదు. చిత్రం పేరు దగ్గర్నుంచి అందులో పాటలు, మాటల వరకు పరాయి పదాలే కనిపిస్తున్నాయి. హాయిగా నవ్వించే హాస్యమూ కరవైపోయింది. ద్వంద్వ అర్థాలు ఎక్కువయ్యాయి.

అత్యంత ప్రభావిత సాధనం.. చలన చిత్రమే

సినిమా అనేది ప్రజలను బాగా ప్రభావితం చేసే సాధనం. అలాంటిది నేటి చిత్రాలు ఆంగ్ల వాసనలు వెదజల్లుతున్నాయి. తెలుగు చిత్రం పేరు విన్నప్పుడు కలిగిన అనుభూతి ఇప్పటి పేర్లు వింటుంటే కలగడం లేదని భాషాభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రేక్షకులకు అర్థంకాని చిత్రాల పేర్లు ఎన్నో వస్తున్నాయి. సంభాషణల్లోనూ ఆంగ్లం ఆవహించింది. తెలుగు సినిమా సంగీతంలో అధిక శాతం అర్థం పర్థం లేని ఆంగ్లం పదాలే ఉంటున్నాయి. మార్పు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచీ రావాల్సిన అవసరం ఎంతగానో ఉంది. పూర్తి తెలుగుదనంతో నిర్మించిన బాహుబలి, గౌతమీపుత్ర శాతకర్ణిలాంటి సినిమాలు మాతృభాష గొప్పదనం చాటుతూనే, వసూళ్ల విషయంలో సంచలనం సృష్టించాయి. అలాంటి మార్పు పరిశ్రమలో రావాలి. అమ్మ భాష వర్ధిల్లాలి.

సాంకేతిక రూపకల్పన చేయాలి



వ్యవహారికంగా తెలుగు భాష ఇంకా సజీవంగానే ఉంది. ఆధునిక భాషగా నిలదొక్కుకోవాలంటే తెలుగు సాంకేతికంగా అభివృద్ధి చెందాలి. ఇలా చేయాలంటే ఇప్పటివరకు ఉన్న అన్ని తెలుగు నిఘంటువులకు సాంకేతిక రూపకల్పన చేయాలి. తెలుగు భాషా నిధి సమీకరించుకోవాలి. అప్పుడే మృత భాషగా కాక అమృతభాషగా సజీవంగా ఉంటుంది.

- రజని, తెలుగు ఉపాధ్యాయిని

ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి



మన మాతృభాష. మనలోని అంతర్గతమైన భావావేశాలు వ్యక్తపరచే అత్యంత ప్రధానమైన సాధనం. అమ్మభాష పునర్వికాసానికి, పరిరక్షణకు తెలుగు వారంతా తమవంతు బాధ్యత వహించాలి. జాతి అభివృద్ధి, సంస్కృతి పురోభివృద్ధి మన భాషపైనే ఆధారపడి ఉంటుంది. సంస్కృతి నాశనమైతే ఆ జాతి పతనమైనట్టే. కలిసికట్టుగా తెలుగుభాషాభివృద్ధికి కృషి చేద్దాం.

-కె.పుష్పమ్మ, తెలుగు అధ్యాపకురాలు

ప్రోత్సాహం కావాలి



ప్రభుత్వం 2018ని తెలుగు భాషా పరిరక్షణ నామ సంవత్సరం ప్రకటించడం అభినందనీయం, కానీ, భాష అభివృద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థలో మార్పు అవసరం. అందుకు ప్రభుత్వం తెలుగు భాషకు విశేషంగా కృషి చేసిన ప్రముఖుల జీవిత చరిత్రలు పాఠ్యాంశాలుగా చేర్చాలి. వ్యాసరచన, పద్యపఠనం, వక్తృత్వం. ఏకపాత్రాభినయం మొదలైన పోటీల నిర్వహణ ఏటా నిర్వహించాలి.

- వీరకుమార్, విద్యార్థి

ఆత్మవిశ్వాసం.. తెచ్చింది విజయం

- ❖ క్రీడల్లో రాణిస్తున్న గిరిజన విద్యార్థిని
- ❖ జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం
- ❖ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అచ్చమ్మకుంట తండా (మాచర్ల గ్రామీణ), న్యూస్‌టుడే



తల్లిదండ్రులు కూలీలు. కుటుంబ భారం మోసేందుకు ఆమె కూడా కూలికి వెళ్లింది.. కానీ చదవాలనే ఆశ ఆ బాలికను విద్యాలయానికి చేర్చింది. అటు చదువులో రాణిస్తూనే ఇటు తనకు ఇష్టమైన క్రీడల్లో సాధన చేసింది. మారుమూల గిరిజన తండా నుంచి జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం గెలిచింది. సాధించాలనే తపన.. కృషి.. పట్టుదల.. లక్ష్యంపై గురిపెడితే విజయతీరాలను సులభంగా చేరవచ్చని ఆమె నిరూపిస్తోంది.

❖ మండలంలోని అచ్చమ్మకుంట తండాకు చెందిన రమావత్ అంజలి మాచర్ల కస్తూర్బా విద్యాలయంలో 9వ తరగతి చదువుతోంది. పేదరికంలో పుట్టినా.. చదువు మానేసి తిరిగి పాఠశాలలో చేరి చదువుతున్నా తనకిష్టమైన క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధిసూ పతకాల పంట పండిస్తోంది. తన ప్రతిభతో మాచర్ల కస్తూర్బా విద్యాలయ కీర్తిని ఇనుమడింప జేస్తోంది.

ఏడాదిగా ప్రతిభకు పదును : అంజలి తల్లిదండ్రులు రమావత్ సరియా, బుజ్జిబాయి వ్యవసాయ కూలీలు కావడంతో ఆర్థిక భారంతో అంజలిని కూలి పనులకు తీసుకెళ్తుండేవారు. కస్తూర్బా విద్యాలయ ఉపాధ్యాయినులు ఆ గ్రామానికి వెళ్లినపుడు తల్లిదండ్రులకు నచ్చజెప్పి పాఠశాలలో చేర్చుకున్నారు. చదువుల్లో ప్రతిభ చూపుతూనే క్రీడలపై మక్కువ పెంచుకుంది. షాట్‌పుట్, జావలింగ్‌త్రోలో బాగా ఆడినా డిస్క్‌త్రోలో మంచి ప్రతిభ చూపేది. బాలిక ఆసక్తిని గమనించిన ఉపాధ్యాయినులు, వ్యాయమ ఉపాధ్యాయిని రాణి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు. దీంతో గతేడాది నరసరావుపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలు, ఇటీవల పిడుగురాళ్లలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 23.43 మీటర్ల డిస్క్‌త్రోలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం సాధించింది. మాచర్ల కేజీబీవీ ప్రత్యేకాధికారిణి సరళాదేవి ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీలకు సమాయత్తమవుతోంది.



అంజలిని అభినందిస్తున్న ఎస్‌వో సరళాదేవి, పీఈటీ రాణి

జాతీయ స్థాయిలో ప్రథమ స్థానమే లక్ష్యం

జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉంది. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనే ఆసక్తి ఉంది. జాతీయస్థాయికి చేరి మొదటి స్థానం సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాను.

- ఆర్.అంజలి

మీ ఆధార్ ఎంత భద్రం

దుర్వినియోగమైతే ఇలా తెలుసుకోవచ్చు




న్యూస్‌టుడే, నూజండ్ల

ప్రస్తుతం ప్రభుత్వం అన్ని అంశాలకు ఆధార్ తప్పనిసరి చేస్తోంది. రేషన్‌కార్డు మొదలు బ్యాంకు ఖాతా వరకు అన్నిటికీ దీని అనుసంధానం తప్పనిసరి. ఒక విధంగా చెప్పాలంటే ప్రతి విషయంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది. ఇంత వరకు బాగానే ఉన్నా... ఏటీఎం కార్డు పాస్‌వర్డ్ తెలుసుకుని ఖాతా నుంచి సొమ్ము కాజేస్తున్నట్లే మన ఆధార్‌ను వేరొకరు దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్న విషయం అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. ఈ భయం తొలగించేందుకు.. ఆధార్ కార్డు వినియోగంపై యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌లో సమాచారం పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఈ వివరాలు పరిశీలించి.. మన కార్డు దుర్వినియోగమైందీ లేనిది తెలుసుకోవచ్చు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ నంబరు అనుసంధానం తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ కార్డు భద్రతపై జాగ్రత్తగా ఉండవచ్చు.

హ్యాకింగ్‌కు గురికాకుండా...

ఈ మధ్యకాలంలో బ్యాంకు ఖాతాలు, ఏటీఎం పిన్ నెంబర్లను హ్యాకింగ్ చేసి నగదు మాయం చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆధార్ నెంబరు కూడా బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైనందున.. ఆధార్ నెంబరు సైతం హ్యాకింగ్‌కు గురయ్యే అవకాశం లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్ uidai.gov.in లోకి వెళ్లి ఆధార్ నంబరు నమోదు చేయడం ద్వారా మన సొమ్ము భద్రమా లేదా అన్నది తెలుసుకోవచ్చు. ఈ సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. ఇది ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయుక్తం కూడా ఉంటుంది.



వివరాల నమోదు పత్రం

ఇదీ విధానం...

కంప్యూటర్ లేదా స్మార్ట్ చరవాణిలో యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లి వివరాలు తెలుసుకోవచ్చు. హోమ్ పేజీలో ఆధార్ అథంటికేషన్ బటన్‌పై క్లిక్ చేస్తే... మరో విండో తెరుచుకుంటుంది. అక్కడ మన ఆధార్ నంబరు.. ఆ పక్కనే ఉన్న బాక్సులో సెక్యూరిటీ కోడ్ నమోదు చేయాలి. వెంటనే మనం రిజిస్ట్రేషన్ చేసుకున్న మొబైల్ నెంబరుకు ఓటీపీ నంబరు వస్తుంది. ఆ వివరాలను నమోదు చేస్తే... మన ఆధార్ కార్డు ఎక్కడెక్కడ, ఎన్ని సార్లు వినియోగమైందన్న వివరాలు తెలుస్తాయి. తద్వారా.. మన కార్డును వేరొకరు దుర్వినియోగం చేసినా తెలిసి పోతుంది. దీంతో మన అప్రమత్తం కావచ్చు.



BANK EXAMS

GENERAL AWARENESS

★ Bank of Maduhra Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer: Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్
ENGLISH METHODOLOOGY

METHODS OF TEACHING ENGLISH
APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'
- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught
By using it actively in the class room' -Franke

METHOD
1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.
Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH
1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.
Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE
1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.
Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:
★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:
★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:
✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:
★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:
★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:
✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:
★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:
★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:
✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far
The shortest road to speak and write it.'
- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:
★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:
★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:
✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:
★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:
★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:
✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

ఆసుపత్రి వద్ద అర్ధరాత్రి ఆందోళన

గర్భిణి మృతిపై బంధువుల నిరసన

మాచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే : గర్భిణి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆమె బంధువులు మాచర్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే మాచర్ల 24వ వార్డుకు చెందిన మస్తాన్‌బీ అలియస్ సోని (22) గురజాలకు చెందిన నాగుర్‌కు ఇచ్చి వివాహం చేశారు. రెండో కాన్పునకు పుట్టింటికి రావడంతో మాచర్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవం కోసం సోమవారం చేర్పించారు. వైద్యులు శస్త్రచికిత్స చేయాలంటూ గదిలోకి ఆమెను తీసుకెళ్లారు. అయితే ఆమె పరిస్థితి ఆందోళనగా ఉండటంతో పిడుగురాళ్లకు తీసుకెళ్లమని చెప్పి అంబులెన్స్‌లో ఎక్కించారు. పిడుగురాళ్ల వెళ్లాక మస్తాన్‌బీ చనిపోయింది. అయితే గర్భిణి మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ సోమవారం అర్ధరాత్రి ప్రైవేటు ఆసుపత్రి వద్ద మృతదేహంతో ఉన్న అంబులెన్సు ఉంచి మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. అంబులెన్సు అద్దాలు పగలకొట్టారు. అప్పటికే వైద్యశాల మూసివేయడంతో అక్కడ ఉన్న ద్విచక్ర వాహనాలను కిందకు తోసేశారు. అక్కడకు చేరుకున్న అర్బన్ సీఐ సాంబశివరావు ఆందోళనకారులతో చర్చించారు. సామరస్యంగా మాట్లాడుకుని సమస్య పరిష్కరించుకోవాలని సూచించడంతో ఆందోళనకారులు శాంతించారు. మృతురాలికి ఇప్పటికే ఓ పాప ఉంది. మృతదేహాన్ని చూసి బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.



బంధువులతో చర్చిస్తున్న అర్బన్ సీఐ సాంబశివరావు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చికందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "ఛోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

ఎస్వీబీసీ — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి టీవీ — **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

నాణ్యతలేని సాగు నీటితో సమస్యలు

తీర ప్రాంతంలో రైతులు మురుగు కాలువల్లోని నీటిని ఎత్తిపోతల పథకాలు, ప్రైవేటు మోటార్ల ద్వారా తోడి పంటలను సాగు చేస్తున్నారు. ఈ నీటిలో లవణీయత, సోడియం కార్బోనేట్లు, బైకార్బోనేట్లు ఎక్కువగా ఉండి భూసారం దెబ్బతినటంతో పాటు దిగుబడులపై ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలో నాణ్యత లేని సాగునీటి వాడుకలో ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులను బాపట్ల ఉప్పునీటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సాంబయ్య వివరించారు.

కారు నీటి వాడకం

- ★ భూభౌతిక లక్షణాలు దెబ్బతిని సేద్యానికి ప్రతికూలం అవుతుంది.
- ★ బంకమన్ను ఎక్కువగా ఉన్న బరువైన భూముల్లో తడి త్వరగా ఆరదు. పొడిగా ఉన్నప్పుడు గట్టిపడుతుంది. దీంతో సేద్య పనులకు సమయం చాలా తక్కువగా అందుబాటులో ఉంటుంది.
- ★ క్షార స్వభావం కలిగిన సాగునీటి వాడకం వల్ల సున్నం, మెగ్నీషియం లభ్యత తగ్గి సోడియం లభ్యత మొక్కలకు హానిచేసే స్థాయికి పెరుగుతుంది.





వరికి పారిస్తున్న తుంగభద్ర కాలువ నీరు ★ నీటిలో లవణీయత ఎక్కువున్న పేరలి కాలువ

యాజమాన్య పద్ధతులు

- ★ సోడియం కార్బోనేట్ల అవశేషాలు 2.5 మి.లీ. కంటే తక్కువ ఉండే నీరు సాగుకు అనుకూలం.
- ★ సోడియం కార్బోనేట్ల అవశేషాలు 2.5 నుంచి 4 మి.లీ. మధ్య ఉంటే జిప్సం వేయాలి.
- ★ వేసవిలో జల్లులు పడిన వెంటనే జిప్సం చల్లాలి. భూమిపై జిప్సంను వెదజల్లి వెంటనే గొర్రు సేద్యం చేయాలి.
- ★ క్షార జలాన్ని జిప్సం ఉన్న తొట్టెల నుంచి పొలానికి పారించాలి.
- ★ సాగునీరు ఎక్కువగాఅవసరమయ్యే వరి, చెరకు, మొక్కజొన్న పంటలను వీలైనంత వరకు క్షార గుణం కలిగిన నీటితో పండించరాదు.
- ★ వేసవిలో సాగు చేసే పంటలను ఈ నీటితో సాగు చేయరాదు.
- ★ సేంద్రియ ఎరువులు పొలంపై చల్లుకుని తర్వాత జిప్సం చల్లుకుంటే కేవలం జిప్సం మాత్రమే వాడిన దానికంటే ఎక్కువ ప్రతిఫలం ఉంటుంది.
- ★ వేరుశనగ సాగుకు 2.5 మి.లీ. కంటే ఎక్కువ స్థాయిలో ఆర్ఎస్సీ ఉన్న నీటిని వాడాల్సి వస్తే ఎకరానికి 200 కిలోల చొప్పున జిప్సంను భూమికి తప్పకుండా అందించాలి.
- ★ పైర్లకు నత్రజని ఎరువును సూచించిన మోతాదు కంటే 25 శాతం అదనంగా వేయాలి.
- ★ క్షారజలంతో సాగు చేసే పంటల్లో జింకు లోపం వచ్చే అవకాశాలు ఎక్కువ. నివారణకు ఎకరానికి 20 కిలోల చొప్పున జింక్‌సల్ఫేట్ వేయాలి.
- ★ బోదెలుచేసి, బోదెవాలుమీద విత్తనం నాటటం.. మేలైన పద్ధతి.
- ★ ఎకరాకు ఐదు టన్నుల చొప్పున పశువుల ఎరువు వేయటంతో పాటు ఆర్ఎస్సీ నీటిని జిప్సం ఉన్న తొట్టెలద్వారా పారించి వంగ, టమాటా, క్యాబేజి, దోస, బెండ, గోరుచిక్కుడు, ముల్లంగి, ఆకుకూరల పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చు.

క్షారగుణం ఉన్న నీటిని వాడేటప్పుడు: బరువైన భూముల్లో హెక్టారుకు 300 కిలోలు, తేలిక భూముల్లో 200 కిలోలు, ఎక్కువ ఇసుకతో కూడిన బంకమన్ను కలిగిన భూముల్లో 100 కిలోలు చొప్పున జిప్సం వేయాలి. పూర్తిగా ఇసుక భూముల్లో.. అప్పుడప్పుడు కొద్ది మోతాదులో జిప్సంను భూమిలో చల్లి పంటలు సాగు చేసుకోవచ్చు. ఇనుప ధాతు లోపాన్ని నివారించటానికి అన్నభేదిని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేస్తే.. బైకార్బోనేట్‌తో కలిగే అనర్థాలు తగ్గుతాయి.

చెడు ప్రభావాన్ని తొలగించే పద్ధతులు

- ★ పచ్చిరొట్టగా జీలుగను 5 టన్నులు లేదా పశువుల ఎరువు 10-15 టన్నుల చొప్పున హెక్టారు భూమిలో కలియదున్నాలి.
- ★ మొక్కల సాంద్రతను 50 శాతం పెంచి సాగు చేస్తే పంటల దిగుబడులు పెరుగుతాయి.
- ★ నత్రజని, భాస్వరం ఎరువుల మోతాదును సూచించిన మోతాదు కన్నా 50 శాతం ఎక్కువగా వాడాలి.
- ★ నల్లరేగడి భూముల్లో పండించే వేరుశనగ పైరుకు హెక్టారుకు 500 కిలోల చొప్పున జిప్సంను పైరుకు ఊడలు దిగే సమయంలో వేస్తే మంచి దిగుబడులు వస్తాయి.
- ★ విత్తనాన్ని బోదెల వాలుపై విత్తే పద్ధతి పాటించాలి.

– న్యూస్‌టుడే, బాపట్ల

సత్తా చాటేందుకు వేదిక

ఈనాడు-ఈతరం, ఎస్‌ఆర్‌ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ ఆధ్వర్యంలో స్మార్ట్ పరీక్ష


ప్రతిభావంతులకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం పెంచటం ప్రతిభ సమీక్షించుకునేందుకు 'ఈనాడు' సంస్థలు నిర్వహిస్తున్న స్మార్ట్ పోటీ దోహదపడుతుందని వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు, భావనా జూనియర్ కళాశాల డైరెక్టర్లు జి. రామచంద్రారెడ్డి, సీహెచ్. పుల్లారావు పేర్కొన్నారు. అరండల్‌పేటలోని కళాశాలలో 'ఈనాడు-ఈతరం, ఎస్‌ఆర్‌ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ పరీక్ష నిర్వహించారు. గణితం, ఆంగ్లం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం పాఠ్యాంశాల నుంచి 25 మార్కుల చొప్పున పరీక్ష సాగింది. అనంతరం విజేతలను ప్రకటించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో రాణించేందుకు స్మార్ట్ పరీక్ష ఉపయోగపడుతుందని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాయల శ్రీనివాసరావు, ఆనంద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజేతలు వీరే: వాగ్దేవి జూనియర్ కళాశాల: మీర్జా ఆషా ప్రథమ, కొల్లి కావ్యశ్రీ ద్వితీయ, జంపుల మౌనిక తృతీయ బహుమతులు సాధించారు.

★ భావనా జూనియర్ కళాశాల: ఎమ్. ఈశ్వర్ ప్రథమ, భూసిరెడ్డి రాజ్యలక్ష్మి ద్వితీయ, షేక్ జాస్మిన్ తృతీయ బహుమతులు అందుకున్నారు.

'స్మార్ట్‌టెస్ట్‌లో' పేట విద్యార్థుల సత్తా

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు పోటీతత్వాన్ని అలవరచడం కోసం 'ఈనాడు - ఈతరం క్లబ్-ఎస్‌ఆర్‌ఎం ఇనిస్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' సంయుక్త ఆధ్వర్యంలో 'స్మార్ట్ టెస్ట్'ను చిలకలూరిపేటలోని గాంధీపేటలో ఉన్న చైతన్య జూనియర్ కళాశాల, మోడరన్ జూనియర్ కళాశాలల్లో మంగళవారం నిర్వహించారు.

రెండు చోట్ల పెద్దఎత్తున ఈ పరీక్షకు విద్యార్థులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ఉన్న సీబీఎస్‌ఈ పాఠశాలల్లో 12వ తరగతి విద్యార్థులకు(ఎంబైపీసీ), సీనియర్ ఇంటర్ విద్యార్థులకు(ఎంపీసీ) అయా పాఠశాల/కళాశాలల స్థాయిలో ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఆప్టిట్యూడ్ టెస్ట్‌తో పాటు(గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం) ఎంపిక చేసిన అంశంపై వంద పదాలకు మించని వ్యాసాన్ని ఆంగ్లంలో రాసేలా ప్రశ్నపత్రాలను రూపొందించి అందజేశారు. పరీక్ష అనంతరం అక్కడికక్కడే జవాబు పత్రాలను అధ్యాపకుల ద్వారా మూల్యాంకనం చేయించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి స్వర్ణ, రజత, కాంస్య పతకాలను, ధ్రువపత్రాలను అందజేశారు. తొలి దశలో ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో 125 పాఠశాలలు/కళాశాలల్లో 125 మంది విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేస్తారు. రెండో దశలో ఇరు రాష్ట్రాల్లో వేర్వేరుగా ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేస్తారు. వీరికి ఎస్‌ఆర్‌ఎం ఇనిస్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి బహుమతులు అందజేస్తారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచే విద్యార్థికి ల్యాప్‌ట్యాప్, ద్వితీయ స్థానం పొందిన వారికి ట్యాబ్, తృతీయ స్థానంలో నిలిచే విద్యార్థికి స్మార్ట్ ఫోన్‌ను బహుమతులుగా అందజేయనున్నారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువపత్రాలను అందజేశారు. చైతన్య జూనియర్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వలేటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ షేక్ అబ్దుల్ రజాక్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు కావూరి విజయశ్రీ, ఎం. సాయిసింధూరి, డేరంగుల తరణ్‌కుమార్‌లకు బహుమతులు అందజేశారు. మోడరన్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జి. రాజు, ఇన్‌ఛార్జి సీహెచ్ శ్రీరాములు, ఎంసెట్ ఇన్‌ఛార్జి జి. మహావిష్ణుమూర్తి, ఆర్. శ్రీనివాసరావు, ప్రభాకర్‌రావు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఎస్‌కే హాఫీజాషఫీనా, సీహెచ్ కల్యాణ చక్రవర్తి, జి. భువనేశ్వరిలకు బహుమతులు అందజేశారు.


భావనా జూనియర్ కళాశాలలో బహుమతులు అందుకున్న విద్యార్థులతో కళాశాల డైరెక్టరు


బహుమతులు అందుకున్న విద్యార్థులతో వలేటి వెంకటేశ్వరరావు, అబ్దుల్ రజాక్


విజేతలతో మోడరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజు, ఇన్‌ఛార్జి శ్రీరాములు

రసవత్తరంగా ఎడ్ల బండ లాగుడు పోటీలు


పరుగులు తీస్తున్న ఎడ్ల జత

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడులో గింజుపల్లి పెదబాపయ్య మెమోరియల్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. నిర్వాహకులు నూతలపాటి పరమేశ్వరరావు, కాకాని సురేష్ ఆధ్వర్యంలో సోమ, మంగళవారాల్లో 2 పళ్ల, 4 పళ్ల విభాగాల్లో పోటీలు జరిగాయి. 2 పళ్ల విభాగంలో 14 జతలు పాల్గొనాయి. ఈ విభాగంలో ప్రథమ స్థానంలో అరిగల కార్తీక్ ఎడ్లజత (ఇనిమెట్ల, రాజుపాలెం, గుంటూరు), రెండో స్థానంలో సిరిగిరి రామకోటయ్య ఎడ్ల జత (దమ్మాలపాడు, ముప్పాళ్ల మండలం, గుంటూరు), మూడో స్థానంలో కాసాల వెంకటరెడ్డి ఎడ్ల జత (పెదగార్లపాడు, దాచేపల్లి, గుంటూరు), నాలుగో స్థానంలో చందోలు చినకొటేశ్వరరావు ఎడ్లజత (అగ్రహారం, నర్సారావుపేట, గుంటూరు), అయిదో స్థానంలో అల్లం వేమారెడ్డి, గుదిబండి మణికంఠ ఎడ్ల జత (కొల్లిమర్ల, గుంటూరు) నిలిచాయి.

మొదటి స్థానంలో ప్రకాశం జిల్లా ఎడ్ల జత..

మంగళవారం జరిగిన నాలుగు పళ్ల విభాగం పోటీలో 12 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. నుసుం బైపురెడ్డి (పొట్లపాడు, కురిచేడు మండలం, ప్రకాశం) ఎడ్ల జత ప్రథమ స్థానం సాధించింది. రెండో స్థానంలో పట్టిగుండ భార్గవ్ చౌదరి ఎడ్ల జత (లింగాపురం, అమరావతి మండలం, గుంటూరు), మూడో స్థానంలో మేకా అంజిరెడ్డి ఎడ్లజత (చల్లగుండ్ల, నకరికల్లు, గుంటూరు), నాలుగో స్థానంలో నుసుం బైపురెడ్డి ఎడ్ల జత (పొట్లపాడు, కురిచేడు మండలం, ప్రకాశం), అయిదో స్థానంలో మండాది కోటేశ్వరరావు ఎడ్ల జత (గుంటిపాలెం, శ్యామలాపురం మండలం, గుంటూరు) వచ్చాయి.

నమ్మించి గొంతు కోశాడు

- పోతనకట్టవారిపాలెంలో వ్యక్తి దారుణ హత్య
- ఆలస్యంగా వెలుగులోకి

పోతనకట్టవారిపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : పొలాల్లో మద్యం తాగుదామని చెప్పి తీసుకెళ్లి గొంతుకోసి దారుణంగా ఓ వ్యక్తిని హత్య చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం గ్రామానికి చెందిన మన్నెం ఏడుకొండలు(45) గతేడాది డిసెంబర్ 30న రాత్రి 8 గంటల సమయంలో ఖాజీపాలెం మద్యం దుకాణం వద్ద మద్యం తాగుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ఉప్పాల నాంచారయ్య మందు సీసా తీసుకుని ఇక్కడ వద్దు.. పొలం వద్ద తాగుదాం రమ్మని నమ్మకంగా తన ద్విచక్రవాహనంపై ఏడుకొండలును ఎక్కించుకొని వెళ్లాడు. నాంచారయ్యతో కలిసి వెళ్లిన ఏడుకొండలు మరుసటి రోజు కూడా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. మతిభ్రమించి తాగుడికి బానిస అయిన నాంచారయ్య వెంట వెళ్లాడని తెలియడంతో తీవ్ర ఆందోళనతో తమ బంధువుల గ్రామాల్లో విచారించారు. ఎలాంటి ఆచూకీ దొరక్కపోవటం, నాంచారయ్య చరవాణి పనిచేయకపోవడంతో చుట్టుపక్కల పొలాల్లో, కాల్వ కట్టలపై వెతుకుతుండగా పోతనకట్టవారిపాలెం డొంక పొలాల్లో మృతదేహం కనిపించింది. బాగా కుళ్లి గుర్తు పట్టలేకుండా ఉంది. శరీరంపై ఉన్న దుస్తులను బట్టి మృతి చెందింది ఏడుకొండలుగా నిర్ధారించారు. మృతుని కుమారుడు ఆర్మీలో పనిచేస్తున్నాడు. మృతదేహాన్ని చూసిన భార్య దేవి, కుమార్తె, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకొన్న చందోలు ఎస్సై చెన్నకేశవులు సంఘటన స్థలానికి వెళ్లారు. మృతదేహం పరిశీలించి మద్యం మత్తులో పగులకొట్టిన సీసాతో గొంతు కోసి హత్య చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని బాపట్ల డీఎస్పీ గంగాధరరావు, సీఐ కోటేశ్వరరావు పరిశీలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేశారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ
అంతర్ చిత్రంలో ఏడుకొండలు (పాతచిత్రం)

నిందితుని ఆత్మహత్య...


మృతిచెందిన నాంచారయ్య

రేపల్లె అర్బన్ : ఏడుకొండలు హత్య కేసులో నిందితుడైన దమ్మనవారిపాలేనికి చెందిన ఉప్పాల నాంచారయ్య (38) ఆత్మహత్య చేసుకొన్నాడు. రేపల్లె హెచ్‌పీ గ్యాస్ కార్యాలయ సమీపంలో క్రిమిసంహారక మందుతాగి పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు 108 సహాయంతో ఆయన్ను స్థానిక ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కనగాల (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కనగాల బస్ షెల్టర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. చెరుకుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం బస్ షెల్టర్ వద్ద 80 ఏళ్ల వృద్ధుడు మృతి చెంది ఉండటంతో స్థానికులు వీఆర్‌వో అజీజ్‌కు సమాచారం అందించారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు వివరాలను సేకరించారు. ఇటీవల ఆ వృద్ధుడు యాచకునిగా గ్రామంలో సంచరిస్తూ.. ఎవరు ఏది పెడితే అది తింటూ.. షెల్టర్‌లో నిద్రపోయేవాడని తెలిపారు. చలి తీవ్రతకు సోమవారం రాత్రి నిద్రలోనే ప్రాణం పోయి ఉంటుందని వారు భావిస్తున్నారు. ఏఎస్సై బ్రహ్మం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంగళవారం విలేకరులకు తెలిపారు. పంచనామా అనంతరం రేపల్లె ప్రాంతీయ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించారు. మృతుని ఆచూకీ తెలిస్తే 94409 00874కు సమాచారం అందించాలని ఆయన కోరారు.


మృతి చెందిన వృద్ధుడు

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్‌ఐఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

బాపట్ల భూకేటాయింపులపై అభ్యంతరం

ఆ మున్సిపాలిటీ తీర్మానాలు అమలు చేయొద్దన్న ఉమ్మడి హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: బాపట్లలోని లయన్స్ క్లబ్‌కు, ప్రగతి టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు, భావపురి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు భూమిని కేటాయిస్తూ మున్సిపాలిటీ చేసిన తీర్మానాలను అమలు చేయరాదంటూ మంగళవారం ఉమ్మడి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కేటాయించే అధికారం మున్సిపాలిటీకి ఉందో లేదో తేలుస్తామని స్పష్టం చేసింది. బాపట్ల మున్సిపాలిటీ భూముల్ని కేటాయిస్తూ తీర్మానించడాన్ని సవాలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై మంగళవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోకుండా భూములను కేటాయించడానికి వీల్లేదని వివరించారు. ధర్మాసనం స్పందిస్తూ ప్రభుత్వం అనుమతించినా ఎవరు అడిగితే వారికి భూములను కేటాయిస్తారా అని నిలదీసింది.

జన్మభూమి జోష్

మొదటిపేజీ తరువాయి

పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొనగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా మినహా ప్రతిపక్ష వైకాపా ఎమ్మెల్యేలు జన్మభూమికి దూరంగా ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో తెదేపా ఇన్‌ఛార్జులు హాజరయ్యారు. నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులుగా నియమితులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర అధికారులు కూడా పాల్గొన్నారు.

నిరంతర పర్యవేక్షణ: రాష్ట్ర ప్రభుత్వం 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవటంతో జిల్లా కలెక్టరు కోన శశిధర్ ప్రత్యేక పర్యవేక్షణను చేపట్టారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. టోల్ ఫ్రీ 18004254099 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు జన్మభూమికి సంబంధించి సమాచారంతో పాటు సలహాలు, సూచనలు ఇవ్వొచ్చని తెలిపారు. ఈ నెల 11వ తేదీ వరకు కంట్రోల్ రూం పని చేస్తుంది. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంతో పాటు జిల్లాపరిషత్తు కార్యాలయంలోనూ పర్యవేక్షణ విభాగాలను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో గ్రామ సభలకు రెండు బృందాలుగా ఏర్పడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఆయా చోట్ల నియోజకవర్గాల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్తు సీఈవో నాగార్జునసాగర్ జడ్పీలో ప్రత్యేకంగా పర్యవేక్షణ విభాగాన్ని అయిదుగురు ఉద్యోగులతో ఏర్పాటు చేశారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సమాచారాన్ని సేకరించేందుకు ప్రత్యేకంగా ఒక్కొక్క ఉద్యోగికి బాధ్యతలు కేటాయించారు. దీంతో గ్రామాలు, మండలాల్లో జరిగిన గ్రామ సభలకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారులు, ఉద్యోగులకు ఫోన్లు చేసి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు సంబంధించి నిరుపేదలకు పంపిణీ చేసిన ఆస్తులు, ఉపకరణాలతోపాటు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేసిన వివరాలను సేకరించి నమోదు చేస్తున్నారు. వివాదాలు ఎక్కడైనా చోటుచేసుకుంటే వాటిని కూడా నమోదు చేసుకుని సమస్యల పరిష్కారానికి సూచనలు చేస్తారు. ఆయా రోజుల్లో ప్రాధాన్య దినాలుగా ప్రకటించటంతో వాటిపై ఎక్కువ దృష్టి సారిస్తారు.



వినుకొండలో రూ.200లకే కుళాయి కనెక్షన్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

మంజూరు పత్రాల అందజేత: గ్రామ సభల్లో రేషన్ కార్డులు, పింఛన్లు, గృహాలకు సంబంధించి ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నారు. 11వ తేదీ వరకు జరిగే గ్రామసభల్లో ఆయా గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లోని లబ్ధిదారులను గుర్తించి మంజూరు పత్రాలను ఇస్తారు.

కేకులొద్దని మెమో కేక

మొదటిపేజీ తరువాయి

రాసిన లేఖ మంచి సత్ఫలితాలను ఇచ్చింది. గుంటూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలోకి ఆరోజు రూరల్ జిల్లా నుంచి కనీసం డీఎస్పీలు సైతం వచ్చేందుకు సాహసం చేయలేదు.

ఎందుకంటే...: డిసెంబరు 31న రాత్రంతా పోలీసులు విధుల్లో ఉంటారు. మరుసటి రోజు దూరాభారం నుంచి తనను కలవటానికి వచ్చే క్రమంలో రాత్రంతా మేల్కొని ఉండటంతో అలసిపోయి వాహనం డ్రైవ్ చేసే క్రమంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగినా లేదా ఆ స్టేషన్ పరిధిలో ఇంకేదైనా అయితే సకాలంలో అక్కడికి వెళ్లలేరని ఎస్పీ భావన. తనకు ఖరీదైన స్వీట్లు ఇవ్వాలని చాలా ఖర్చుచేస్తారని, ఇదంతా తనకు ఇష్టం లేకే ముందుగానే మెమో ఇచ్చానని ఎస్పీ వెంకట అప్పలనాయుడు తెలిపారు. ఏటా జరుగుతున్న సంప్రదాయ తంతునకు భిన్నంగా జిల్లాలోని అన్ని స్టేషన్లకు ఎస్పీ కేకు పంపించి సిబ్బందికి అందేలా చర్యలు తీసుకుంటూ సరికొత్త సంప్రదాయాన్ని నెలకొల్పారు. సమీపంలోని పట్టణాల నుంచి వీటిని అందించడానికి ఏర్పాట్లు చేశారు.

అంతర పంటలతో అధికాదాయం

మొదటిపేజీ తరువాయి

నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా రైతుల శిక్షణ శిబిరం మూడోరోజు పలు అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ప్రకృతి సేద్యంలో రైతులు పాటించాల్సిన మెలకువలు తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు పాలేకర్ ప్రసంగాన్ని ఆసక్తి వింటూ శ్రద్ధగా రాసుకుంటున్నారు. మొత్తం తొమ్మిదిరోజుల శిక్షణలో భాగంగా మూడోరోజు కార్యక్రమం కొనసాగింది. రెండు రోజుల శిక్షణలో రసాయన, సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే నష్టాలను వివరించిన పాలేకర్ మంగళవారం ప్రకృతి సేద్యం అనుసరించే క్రమంలో భూమిని సిద్ధం చేసుకోవాల్సిన అంశాలను రైతులకు వివరించారు. ఇప్పటివరకు యూరోపియన్ విధానాలు అనుసరిస్తే దేశీయ విధానాన్ని నాశనం చేసుకుంటున్నామని, పూర్వీకుల వల్లే మూలాల్లోకి వెళ్లి సాగుచేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తున్నారు. ప్రకృతిసాగు విధానంలో పండించిన ఉత్పత్తుల వల్ల ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవని, భవిష్యత్తులో అవసరాలకు అనుగుణంగా దిగుబడులు సాధించే సత్తా ఈవిధానానికే ఉందని స్పష్టం చేశారు.

మూడురోజులుగా మార్చని మెనూ : రైతు శిక్షణ శిబిరంలో మనరాష్ట్రంలో 13 జిల్లాల నుంచి వచ్చిన రైతులతో పాటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు హాజరవుతున్నారు. విభిన్న ప్రాంతాల నుంచి వచ్చిన రైతులకు మూడురోజులుగా ఒకే రకమైన ఆహారపదార్థాలు వడ్డించడం, అల్పాహారంగా కిచిడి పెట్టడంతో కొందరు రైతులు అస్వస్థతకు గురయ్యారు. కొందరు రైతులు రోజూ ఒకే విధమైన పదార్థాలు పెడుతున్నారంటూ నిర్వాహకులతో వాదనకు దిగారు. మంగళవారం ఉదయం వడ్డించిన కిచిడి రుచికరంగా లేదని, తమ ప్రాంతంలో ఇలాంటి అల్పాహారం ఉండదని మరికొందరు వాదనకు దిగారు. దీంతో అప్రమత్తమైన జిల్లా జేసీ-2 ముంగా వెంకటేశ్వరరావు ఉదయం నుంచి పదార్థాలు తయారుచేసే ప్రాంతంలోనే తిరుగుతూ పలు సూచనలు చేశారు. వేలమంది రైతులు వచ్చినప్పుడు ఆహార పదార్థాలు తయారీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాల వారీగా వారు సూచించే ఆహారపదార్థాలు వడ్డించడానికి ప్రయత్నిస్తున్నాన్నారు. ఈవిషయమై వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్ వద్ద ప్రస్తావించగా ఉదయం అల్పాహారం సరిపడక నలుగురు అస్వస్థతకు గురయ్యారని వారిని వెంటనే ఆసుపత్రికి తరలించామన్నారు. ఈరోజు నుంచి ఆహారపదార్థాల తయారీలో మరింత అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులకు సూచించామన్నారు.

ఆద్యంతం ఆసక్తిగా శిక్షణ: ఉదయం 9.30 గంటలకు మొదలైన శిక్షణ రాత్రి 7.30 గంటల వరకు కొనసాగుతోంది. శిక్షణలో పాల్గొంటున్న రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే సాగు ప్రారంభించిన రైతులు వారికి వస్తున్న సమస్యలను తోటి రైతులకు వివరించి పరిష్కారాలు తెలుసుకుంటున్నారు. రైతులతోపాటు క్లస్టర్ స్థాయిలో పనిచేసే యంత్రాంగం కూడా శిక్షణలో పాల్గొని రైతులకు సహాయకారిగా ఉంటున్నారు. శిక్షణకు ఐటీ ఉద్యోగులు సుమారు 170 మంది హాజరుకావడాన్ని రైతులు ఆసక్తిగా గమనిస్తున్నారు. కొందరు రైతులు తాము ప్రకృతి సాగు విధానంలో పంటలు పండిస్తున్నామని, సాధారణ మార్కెట్‌లో విక్రయిస్తున్నామని చెబుతున్నారు. ఈవిధానంలో పండించిన ఉత్పత్తులకు మార్కెట్ వసతి కల్పిస్తే అధికధర లభిస్తుందని చెబుతున్నారు. రైతులకు వేదిక పక్కనే బస ఏర్పాటుచేశారు. సౌకర్యాలు బాగానే ఉన్నా రైతులు ఒక్కసారిగా భోజనానికి, అల్పాహారానికి వెళ్లినప్పుడు దుమ్ము రేగుతోందని, భోజనం చేసే సమయంలో ఇబ్బందిగా ఉంటోందని నిర్వాహకుల దృష్టికి తీసుకువచ్చారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి నీళ్లు చల్లుతూ దుమ్ము రేగకుండా చూస్తున్నారు. మహిళారైతులకు నాగార్జున విశ్వవిద్యాలయం వసతిగృహంలో వసతి ఏర్పాటుచేశారు. సదస్సు ప్రాంగణానికి రావడానికి, తిరిగి వసతిగృహాలకు వెళ్లడానికి పది బస్సులు ఏర్పాటుచేసినట్లు గుంటూరు జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు విజయభారతి తెలిపారు. రైతులకు విద్యుత్తు సౌకర్యం కల్పనలో భాగంగా 600కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసి ప్రాంగణంలో విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు విజయ్‌కుమార్, గుంటూరు జిల్లా వ్యవసాయశాఖ అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమన్వయకర్తలు, రైతులు పాల్గొన్నారు.



భోజనాల కోసం బారులుదీరిన మహిళా రైతులు

ఇక తీస్తారు తాట!

మొదటిపేజీ తరువాయి

తెరదించడంతో యంత్రాంగం అక్రమాలపై ఉక్కుపాదం మోపటానికి సన్నాహాలు చేస్తున్నారు. కృష్ణా, గుంటూరు రెండు జిల్లాల్లో వ్యాపారుల విభజన ప్రక్రియ పూర్తయి వారం రోజులు కావస్తోంది.

టర్నోవర్ ప్రాతిపదికన..: వార్షికంగా వ్యాపారి ఎంత టర్నోవర్ చేస్తారో దాని ఆధారంగా డీలర్ల విభజనకు చర్యలు తీసుకున్నారు. ఇప్పటి దాకా దీనిపై ఒక స్పష్టత లేకపోవటంతో వ్యాపార వ్యవహారాలను పట్టించుకోవటం మానేశారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు ప్రజల నుంచి జీఎస్టీ ముక్కుపిండి వసూలు చేసి దాన్ని ఖజానాకు జమచేయకపోవటం.. మరికొందరైతే బిల్లులు లేకుండా జీరో వ్యాపారానికి తెగబడటం వంటివి చోటు చేసుకున్నాయి. కొందరు వ్యాపారులైతే పన్నులు వసూలు చేసి కూడా జీఎస్టీ లైసెన్సు నంబరు లేకుండా ఇంకా పాత చట్టాలైన టిన్, వ్యాట్ నంబర్లే కేటాయించి ప్రజల్లో చేతిలో బిల్లులు పెట్టి ఆమేరకు మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. పక్కదారి పట్టిన ఆదాయాన్ని వెలుగులోకి తెస్తామని అధికారులు చెబుతున్నారు. గత ఆర్నెల్ల కాలంలో ఎక్కడ సరకు కొనుగోలు చేశారు? వాటిని జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలిగిన వ్యాపారుల నుంచే తెప్పించారా లేదా అని మూలాల్లోకి వెళ్లి చూస్తామని గుంటూరు జిల్లా జీఎస్టీ (వాణిజ్యపన్నులశాఖ) సంయుక్త కమిషనర్ పి.రాజాబాబు 'ఈనాడు'కు స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017-18) చివరి త్రైమాసికంలో(జనవరి-మార్చి) ఉన్నాం. ఈమూడు మాసాల్లో ఇప్పటికే జరిగిపోయిన 9 మాసాల వ్యాపార లావాదేవీలు ఎలా నిర్వహించారు? వ్యాపారి జీఎస్టీ రిజిస్ట్రేషన్ కలిగిన వారి నుంచి కొనుగోళ్లు జరిపి వాటికి సంబంధించిన పన్నుల రిటర్న్స్ దాఖలు చేశారా లేదా అనేది ఈ మూడు మాసాల్లో విస్తృతంగా పరిశీలన చేయటానికి ఇటు వాణిజ్యపన్నులు, అటు ఎక్సైజు యంత్రాంగంతో సమన్వయం చేసుకుందన్నారు.

వారి పరిధులు ఇలా..: వార్షిక టర్నోవర్ రూ.1.50 కోట్ల లోపు ఉన్న వ్యాపార సంస్థలను 90 శాతం వరకు రాష్ట్రానికి చెందిన వాణిజ్యపన్నుల అధికారులు, మిగిలిన 10 శాతం వ్యాపార సంస్థలపై కేంద్ర పరిధిలో పనిచేసే సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ టాక్సెస్ అధికారులు అజమాయిషీ చేస్తారు. ఈ 90 శాతం వ్యాపార సంస్థల వివరాలను ఇప్పటికే రాష్ట్ర వాణిజ్య పన్నుల అధికారులకు, మిగిలిన వారి వివరాలను కేంద్ర అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా వార్షిక టర్నోవర్ రూ.1.50 కోట్లు పైబడి ఉన్న వ్యాపార సంస్థలను చెరిసమానంగా తనిఖీలు చేసేలా నిర్ణయం జరిగింది. ఏ వ్యాపారి వద్దకు అయినా ఇరు శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీలకు వెళ్లాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

సమన్వయ సమావేశానికి సన్నాహాలు..

ఇప్పటికే ఒకసారి జిల్లా పాలనాధికారి కోనశశిధర్ ఆధ్వర్యంలో ఈ రెండు శాఖల యంత్రాంగం సమావేశమై జీఎస్టీ అమలుపై చర్చించారు. ఆతర్వాత తిరిగి సమావేశం కాలేదు. ఎవరికి వారు యమునా తీరు అనేలా అటు కృష్ణా, ఇటు గుంటూరు జిల్లాలో రెండు శాఖల అధికారులు వేర్వేరుగానే డీలర్లకు అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ ఎవరి పని వారు చేసుకుపోతున్నారు. అయితే జీఎస్టీలో రెండు శాఖల యంత్రాంగం కలిసి పనిచేస్తేనే రాష్ట్రంలో వ్యాపారవర్గాలనుంచి నిర్దేశిత లక్ష్యం మేర పన్నుల ఆదాయం సాధ్యపడుతుంది.

గుంటూరు జిల్లాలో రాష్ట, కేంద్ర ప్రభుత్వ అధికారుల పరిధిలోకి వచ్చిన వ్యాపారుల వివరాలు ఇలా..

- ☛ గుంటూరు-1 డివిజన్‌లో మొత్తం 11,375 మంది వ్యాపారులు జీఎస్టీ పరిధిలో ఉన్నారు.
- ☛ వీరిలో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పరిధిలోకి 7,948 మంది రాగా 2,088 మంది కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటారు.
- ☛ నరసరావుపేట డివిజన్‌లో మొత్తం 13,224 వ్యాపార సంస్థలు జీఎస్టీ పరిధిలో ఉన్నాయి.
- ☛ వీరిలో రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషిలో 9,306 మంది, కేంద్రం అజమాయిషిలో 3,918 మంది వస్తారు.
- ☛ విజయవాడ-1,2 రెండు డివిజన్లలో కలిపి మొత్తం 35,345 వ్యాపార సంస్థలు జీఎస్టీ పరిధిలో ఉన్నాయి.

రెండు జిల్లాల్లో ఇలా..

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వాణిజ్యపన్నులశాఖ ద్వారా విజయవాడ-1 డివిజన్ నుంచి రూ.1258 కోట్లు, విజయవాడ-2 డివిజన్ నుంచి రూ.4096కోట్లు, గుంటూరు-1 నుంచి రూ.835 కోట్లు, నరసరావుపేట డివిజన్ నుంచి రూ.550 కోట్లు సమకూరింది. ప్రస్తుతం ఈ మేర ఆదాయాన్ని రెండు శాఖల అధికారులు కలిసి పనిచేస్తే తప్ప సమకూరదని ఇరువురు ఒకరికొకరు సహకరించుకుంటేనే అది సమకూరుతుందని అధికార వర్గాలు అంటున్నాయి.

నేత్రపర్వంగా ఆరుద్రోత్సవం

తరలివచ్చిన భక్తజనం ☛ తెల్లవార్లు స్వామివారికి రుద్రాభిషేకాలు



త్రికోటేశ్వరునికి పంచదారతో అభిషేకం



ఫలాభిషేకం



భస్మాభిషేకం



గంధాభిషేకం



కుంకుమాభిషేకం

నరసరావుపేట, న్యూస్‌టుడే: ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండలోని త్రికోటేశ్వరునికి సోమవారం అర్ధరాత్రి దాటాక వైభవంగా ఆరుద్రోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలను భక్తులు తెల్లవార్లు తిలకించి పులకించారు. సోమవారం సాయంత్రం నుంచి ఆరుద్రోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్రి పైకొండమీద ఉన్న పాత కోటేశ్వరుని దేవస్థానం వద్ద కర్పూర జ్యోతిదర్శనం అనంతరం గణపతి పూజ, రుత్వికవరుణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు ప్రారంభమయ్యాయి. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పండ్లు, సుష్కఫలాలు, విభూది, గంధం, తైలం తదితర ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. చివరిగా అన్నాభిషేకం చేసి స్వామిని అలంకరించారు. ఈ సందర్భంగా యాగ మండపంలో గణపతి, మేధా దక్షిణామూర్తి రుద్రాభిషేకాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. వంశపారంపర్య ధర్మకర్త రాజామ్రాజు రామకృష్ణ, దేవస్థాన కార్యనిర్వహణాధికారి యడ్లపల్లి బైరాగి, ధర్మకర్తల మండలి సభ్యులు అనుమోలు వెంకయ్యచౌదరి, బెల్లంకొండ పిచ్చయ్య, చెరుకూరి ప్రసాద్, గుడిపల్లి నాగభూషణం హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శివమాల ధరించి వచ్చిన భక్తులు ఇరుముడి సమర్పించారు.

☛ ఏళ్లుగా అన్నదానం: ఆరుద్రోత్సవానికి ఏటా తరలివచ్చే భక్త జనానికి ఐదారేళ్లుగా తాళ్ల వెంకట కోటిరెడ్డి, విజయవాడకు చెందిన సికో బయోటెక్స్ యజమాని కోటిరెడ్డి, మరో దాత వల్లూరి రమేష్‌లు అన్నదానం చేస్తున్నారు. ఆరుద్రోత్సవం నేపథ్యంలో సోమవారం రెండు పూటలా కలిసి సుమారు 5వేలమంది భక్తులు అన్నదానంలో పాల్గొన్నట్లు తెలిపారు.



పూజా సామగ్రి సమర్పిస్తున్న ఈవో బైరాగి, ధర్మకర్త రామకృష్ణ

9న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: పింఛను సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 9న తాలుకా స్థాయిలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు, ఐకాస జిల్లా ఛైర్మన్ షేక్.బాజిత్ పేర్కొన్నారు. మంగళవారం ఏపీ ఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాలుకా స్థాయిలో ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలంతా పాల్గొనాలని కోరారు.



ధర్నా కరపత్రాలను విడుదల చేస్తున్న షేక్ బాజిత్, సమితి ప్రతినిధులు

గొట్టిపాడులో కొనసాగుతున్న 144 సెక్షన్

☛ రెండు వర్గాలపై కేసులు నమోదు

☛ పరిస్థితిని సమీక్షించిన అర్బన్ ఎస్పీ

గొట్టిపాడు (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: మండలంలోని గొట్టిపాడు గ్రామంలో ఇరు సామాజిక వర్గాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో పోలీసులు విధించిన 144 సెక్షన్ కొనసాగుతోంది. మంగళవారం మధ్యాహ్నం పరిస్థితిని తెలుసుకునేందుకు అర్బన్ ఎస్పీ విజయరావు గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయం వరకు కాలినడకన తిరిగారు. డీఎస్పీ, సీఐలతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. డ్రోన్ కెమెరాల పనితీరు పరిశీలించారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహిళల నిరసన

నూతన సంవత్సరం నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి ఏం జరిగిందో తెలుసుకోకుండా, పోలీసులు, అధికారులు ఏకపక్షంగా మాపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ మంగళవారం ఉదయం ఓ సామాజిక వర్గానికి చెందిన మహిళలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూర్చొని నిరసన తెలిపారు. వెంటనే అక్కడే ఉన్న పోలీసులు వారికి నచ్చజెప్పి నిరసనను విరమింపజేశారు.

అర్ధరాత్రి 12.30 గంటల వరకు కలెక్టర్ చర్చలు

ఇదిలా ఉండగా సోమవారం అర్ధరాత్రి 12.30 గంటల వరకు కలెక్టరు శశిధర్, అర్బన్ ఎస్పీ విజయరావు ఇరు సామాజిక వర్గాలతో వేర్వేరుగా చర్చలు జరిపారు. ఘటనపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ జరిపిస్తామని ఇరు వర్గాలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు చేస్తామని, ఇరు వర్గాలకు సంబంధించి కొన్ని పేర్లు ఇవ్వాలని చెప్పడంతో, అయిదుగురు చొప్పున రెండు వర్గాలు పేర్లు ఇచ్చాయి.

54 మందిపై కేసులు

సోమవారం జరిగిన ఘర్షణకు సంబంధించి ఇరు సామాజిక వర్గాలకు చెందిన 54మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఓ వర్గానికి సంబంధించి 19 మందిపై, మరో వర్గం 35 మందిపై ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం గ్రామంలో భారీగా పోలీసులు మోహరించి ఉన్నారు. అదనపు ఎస్పీ రాయుడు, ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, ఎనిమిదిమంది ఎస్సైలు, నలుగురు హెడ్‌కానిస్టేబుళ్లు, 22మంది కానిస్టేబుల్స్‌తో పాటు ఏఆర్, ఇతర బలగాలు 60 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది.



గ్రామంలో తిరుగుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు, అదనపు ఎస్పీ రాయుడు, డీఎస్పీలు

వైద్య కమిషన్ ఏర్పాటును పునఃపరిశీలించాలి

☛ వారం రోజులు ఆసుపత్రులు బంద్ చేస్తేనే ప్రభుత్వంలో కదలిక

☛ గుంటూరు సర్వజనాసుపత్రి ఎదుట వైద్యుల ఆందోళన

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: భారతీయ వైద్య మండలి(ఎంసీఐ) స్థానంలో జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఏర్పాటు చేయడాన్ని నిలిపివేయాలంటే కనీసం వారం రోజుల పాటు దేశ వ్యాప్తంగా రోజువారీ వైద్య సేవల్ని నిలిపివేస్తేనే కేంద్ర ప్రభుత్వంలో కదలిక వస్తుందని పలువురు వైద్యులు సూచించారు. ఎన్ఎంసీని ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన బిల్లును వ్యతిరేకిస్తూ భారత వైద్య సంఘం(ఐఎంఏ), జూనియర్ వైద్యులు సంయుక్తంగా మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా గుంటూరు సర్వజనాసుపత్రి పరిపాలనా భవనం ఎదుట ఎన్ఎంసీని నిలిపివేయాలని నినాదాలు చేశారు. అనంతరం ఐఎంఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన పలువురు హోమియోపతి, ఆయుర్వేదం వంటి కోర్సుల్ని పూర్తి చేసినవారు ప్రత్యేక బ్రిడ్జి కోర్సును పూర్తి చేస్తే అల్లోపతిలోనూ వైద్య సేవలను అందించేందుకు అవకాశం ఇవ్వడం ద్వారా రోగులకు తీవ్ర నష్టం కలుగుతుందనే ఉద్దేశంతోనే తాము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇటువంటి వారి వద్దకు రాజకీయ నాయకులు లేదా వారి బంధువులు వైద్య సేవల కోసం వెళ్తారా? అని ప్రశ్నించారు. వైద్య విద్యలో ప్రమాణాలు, భారతీయులందరికీ నాణ్యమైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా ఆవిర్భవించిన ఎంసీఐలో లోపాలుంటే సరిచేయడానికి ఎవరికీ అభ్యంతరం ఉండదన్నారు. ఆ వ్యవస్థనే పూర్తిగా రద్దు చేయాలన్న ప్రతిపాదననే వైద్యులంతా వ్యతిరేకిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర శాఖ పూర్వ అధ్యక్షుడు కిషోర్, నగరశాఖ కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మోహనభాస్కర్, సంయుక్త కార్యదర్శి ప్రసాద్‌తోపాటు సభ్యులు రాఘవశర్మ, రాఘవరావు, టీసీరెడ్డి, విశ్వేశ్వరరావు, బాబూరావు, పద్మావతి తోపాటు పలువురు జూనియర్ వైద్యులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న వేణుగోపాల్

అనుమతి అవసరం లేదంటే ఎలా?

వైద్య కళాశాలల్లో కొత్తగా సీట్లు పెంచుకోవాలన్నా, పీజీ కోర్సులు ప్రారంభించాలన్నా అనుమతి పొందాల్సిన అవసరం లేదని ఎన్ఎంసీ బిల్లులో పొందుపర్చడం వల్ల వైద్య విద్యలో ప్రమాణాలు పడిపోతాయని ఐఎంఏ నగరశాఖ అధ్యక్షుడు వేణుగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. రుసుముల నియంత్రణ ఎత్తివేత, లాభార్జన ఆశించే సంస్థల్ని వైద్యకళాశాలల ఏర్పాటుకు అనుమతించడం వంటివి కొత్త భయాల్ని రేకెత్తిస్తున్నాయన్నారు. దీనివల్ల ప్రతిభావంతులైన విద్యార్థులకు వైద్య విద్య అందదన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలను ఇదే రీతిగా అనుమతించడం వల్లే కళాశాలలో సాంకేతిక విద్యను పూర్తి చేసుకుని వచ్చిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు.



సర్వజనాసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న ఐఎంఏ ప్రతినిధులు, జూనియర్ వైద్యులు

వైద్యవృత్తిపై విశ్వాసం చెక్కు చెదరకుండా చూసుకోవాలి

వైద్య వృత్తి పట్ల విశ్వాసం చెక్కు చెదరకుండా చూసుకోవటం మనందరి బాధ్యతని పలువురు సీనియర్ వైద్యులు సూచించారు. కొద్ది మంది వైద్యులు నైతిక విలువలు పాటించకపోవడం వల్లే వైద్యంలో నీతి, నిబద్ధతల తీరుతెన్నులను పౌరులు ప్రశ్నిస్తున్నారన్నారు. చికిత్స విధానాల్లోనూ నైతికతకు, పారదర్శకతకు కొందరు వైద్యులు తిలోదకాలిస్తుండటం వల్లే వైద్యులు-రోగుల మధ్య ఉండాల్సిన నమ్మకం స్థానే అనుమానాలు, అపోహలు, అభియోగాలు వస్తున్నాయన్నారు. మనలోని లోపాలను సరిచేసుకుని వైద్యులు-రోగుల మధ్య సుహృద్భావ వాతావరణాన్ని పునరుద్ధరించడానికి కృషి చేయాలని హితవు పలికారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు టీసీ రెడ్డి మాట్లాడుతూ తన తల్లికి వేరే చోట శస్త్రచికిత్స చేయించిన సందర్భంలో తాను వైద్యుడినని చెప్పినప్పటికీ అధికంగా బిల్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం గుంటూరులో చికిత్స చేయించగా తాను బిల్లు చెల్లిస్తానని స్వచ్ఛందంగా ముందుకొచ్చినప్పటికీ తీసుకోలేదన్నారు.

5న జిల్లా అథ్లెటిక్స్ పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5న బి.ఆర్ క్రీడాప్రాంగణంలో జిల్లా అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని అసోసియేషన్ కార్యదర్శి శేషయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-10 విభాగంలో బాలబాలికలకు 60, 100, 150 మీటర్ల లాంగ్‌జంప్, అండర్-12 విభాగంలో బాలబాలికలకు 80, 100, 150 మీటర్ల లాంగ్‌జంప్, షాట్‌పుట్ అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ఎంట్రీలను ఈనెల 4వ తేదీ లోగా అథ్లెటిక్స్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

పెన్షనర్స్ సాధన సమితి ఏర్పాటు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, సంఘాలతో జిల్లాస్థాయి పెన్షన్ సాధన సమితి ఏర్పాటైంది. కన్వీనర్‌గా షేక్.బాజిత్, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్, పీఆర్‌టీయూ, ఏపీ సీపీఎస్, రూప్, టీఎన్‌యూఎస్ తదితర ఉద్యోగ సంఘాలకు చెందిన పది మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

బాపట్ల

30 లీటర్ల నాటుసారా స్వాధీనం

స్టూవర్టుపురం(బాపట్ల), న్యూస్‌టుడే : స్టూవర్టుపురం రైల్వేస్టేషన్ సమీపంలో ఆబ్కారీ శాఖ, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ఆధ్వర్యంలో నాటుసారా తయారీ కేంద్రాలపై సీఐలు నయనతార, లీనా సిబ్బందితో కలిసి మెరుపుదాడి చేశారు. నాటుసారా తయారీ కోసం సిద్ధం చేసిన వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొన్నారు. కార్యక్రమంలో ఎస్సై కిశోర్, ఆబ్కారీ సిబ్బంది పాల్గొన్నారు.

కర్లపాలెం ఏఎస్సై బదిలీ

కర్లపాలెం, న్యూస్‌టుడే : కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న యన్.పాలస్ నరసరావుపేట 1వ పట్టణ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన గతంలో చుండూరు స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తూ ఎనిమిది నెలల క్రితం కర్లపాలెంకు బదిలీపై వచ్చారు. మంగళవారం విధుల నుంచి రిలీవ్ అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ



సంక్రాంతి కానుక అందజేస్తున్న సర్పంచి శివ

యాజలి (కర్లపాలెం), న్యూస్‌టుడే : ప్రజలు సంక్రాంతి పండగ సంతోషంగా జరుపుకోవాలని యాజలి సర్పంచి గుండ్రెడ్డి శివ అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 1000 మందికి చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు పి.సుబ్బారావు, కార్యదర్శి సుబ్బారావు, డీలర్లు శంకరరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దాడులు నియంత్రించాలి



మాట్లాడుతున్న చార్వాక

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : దళితులపై పెరుగుతున్న దాడుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జి.చార్వాక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్.ఎన్.పి. అగ్రహారంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలం పెద్దగొట్టిపాడు గ్రామంలో గతేడాది డిసెంబరు 31న దళితులపై అగ్రకులాల వారు చేసిన దాడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దళితుల సంక్షేమం కోసం అన్ని విధాలా కృషి చేస్తున్నామని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న దాడులు నివారించే దిశగా దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, గొర్రుమొచ్చు వందనం తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

శ్రీనివాస : హలో, **అలంకార్ :** వివేకం, **అన్నపూర్ణ :** ఒక్కక్షణం, **విజయకృష్ణ :** ఎంసీఏ

గ్యాస్ సమాచారం

హెచ్.పి.గ్యాస్, కర్లపాలెం	08643- 272645 (9666023456)	28-12-17
హెచ్.పి. గ్యాస్, బాపట్ల	08643-224145 (9666023456)	31-12-17
ఇండేన్‌గ్యాస్, బాపట్ల	08643-224737 (9848824365)	01-01-18
ఇండేన్‌గ్యాస్, పిట్టలవానిపాలెం	08643-258555 (9848824365)	29-12-17



(నిన్నటివి) కాకరకాయ-30, గోరుచిక్కుడు-30, టమాట-14, బెండకాయ-40, దోసకాయ-25, వంకాయ-40, సన్నవంకాయ-30, బంగాళాదుంప-18, దొండకాయ-20, పచ్చిమిర్చి-25, క్యాబేజీ-25, బీరకాయ-50, క్యారెట్-60, మునగకాయ-140(కేజీ), సొరకాయ(1)-20, పొట్లకాయ(1)-20. చేపలు కిలో(రూ.లలో) : మొయ్యిలు-330, బొచ్చులు-320, మోసులు-260, బంగారు తీగలు-170, కొరమేను-250రొయ్యలు కిలో (రూ.లలో) : టైగర్ -500, సామ్మేలే-250, చిన్నరొయ్య-170పూలు (రూ.లలో) : మల్లెలు-15, కనకాంబ్రాలు-20, విరజాజి-15, గులాబి (వంద)-250

బాపట్ల నుంచి బస్సు సర్వీసుల వేళలు

హైదరాబాద్ (బీహెచ్‌సీఎల్)- రాత్రి 8, 10 గం.
హైదరాబాద్ (ఈసీఐఎల్) - రాత్రి 9 గం.
విజయవాడ- ఉదయం 6, 7.30గం, మధ్యాహ్నం 1 గం, సాయంత్రం 4.15 గం.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే

వాట్సప్ నంబరు: **80085 73145**

- పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే

ప్రమాదకరంగా కల్వర్టు



సమస్య : సంగుపాలెం పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌లో సాగు నీటి కాలువపై నిర్మించిన కల్వర్టు వద్ద సీసీ రహదారి పగుళ్లిచ్చి కిందికి కుంగటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోంది. రాత్రివేళ పిల్లలు, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్నిసార్లు సమస్యను విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులైనా స్పందించాలి. **-ప్రసాద్, రాజీవ్ నగర్**

సమాధానం : సాగునీటి కాల్వపై సీసీ రహదారి నిర్మించినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రహదారి దెబ్బతింది. సంబంధిత అధికారితో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాను. **-జిలాని, పంచాయతీ కార్యదర్శి**

శిథిలావస్థలో వైద్యశాల



సమస్య : సంగుపాలెం గ్రామీణ పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పైకప్పు బీటలు వారి పెచ్చులూడుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. చుట్టుపక్కల ఆరు గ్రామాల పశువులకు వైద్య సేవలు అందించే భవనం గురించి అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త భవనం నిర్మించాలి. **-వెంకట్రావు, సంగుపాలెం**

సమాధానం : కొత్త భవనానికి గతంలో నిధులు మంజూరయ్యాయి. కొన్ని కారణాల వల్ల నిర్మాణం జరగలేదు. ఈ ప్రాంతంలో పశువైద్యశాల రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంది. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం.

-వనజాలక్ష్మి, మండల పశువైద్యాధికారిణి

పాఠశాల విద్యార్థులకు ఇక్కట్లు



సమస్య : చందోలు ప్రధాన పాఠశాల చుట్టూ మురుగు నిల్వ ఉంటోంది. చెత్త కూడా వేస్తుండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. చుట్టుపక్కల వారు మూత్ర విసర్జన కూడా ఇక్కడే చేస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించాలి. **-వెంకటరమణ, చందోలు**

సమాధానం : చుట్టుపక్కల వారికి చెత్త వేయొద్దని చెప్పాం. అయినా వేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. **-జిలాని, పంచాయతీ కార్యదర్శి**

కాల్వ కట్టపై కోళ్ల వ్యర్థాలు



సమస్య : చందోలు రహదారి పక్కనే ఉన్న పంట కాల్వ కట్టపై కోళ్లు కోసిన వ్యర్థాలు వేయడంతో రైతులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిరోజూ గ్రామంలోని మాంసం దుకాణాల నుంచి తెచ్చిన వ్యర్థాలు ఇలా రహదారి పక్కనే వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. దారి వెంట వెళ్లే వారు ముక్కు మూసుకొని వెళ్తున్నారు. వ్యర్థాలు ఇక్కడ వేయకుండా చూడాలి. -కరీముల్లా, చందోలు

సమాధానం : కోళ్ల వ్యర్థాలు వేస్తున్న మాట నిజమే. దుకాణదారులను పిలిచి వ్యర్థాలు వేయొద్దని చెబుతాం. మళ్లీ వేస్తే చర్యలు తీసుకుంటాం.


-సుల్తానా బేగం, సర్పంచి, చందోలు

ఆదర్శ పంచాయతీగా బుద్దాం



గ్రామ సర్పంచి వెంకటస్వామి

బుద్దాం(కర్లపాలెం), న్యూస్‌టుడే : కర్లపాలెం మండల పరిధిలోని బుద్దాం ఆదర్శ పంచాయతీగా నిలిచింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా సర్పంచి నర్రా వెంకటస్వామి(ముసలయ్య), పంచాయతీ కార్యదర్శి మాణిక్యమ్మ ఇద్దరూ ఇంటింటికీ తిరిగి ప్రజల్లో చైతన్యం తెచ్చి నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించారు. రూ.15 లక్షల ప్రభుత్వ నిధులతో పంచాయతీ భవన నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ త్వరలో భవనం పూర్తి చేస్తామన్నారు. 2017లో రూ.38 లక్షల ఎమ్మెల్సీ నిధులు, రూ.2.6 లక్షల 14వ ఆర్థిక సంఘం నిధులతో సిమెంటు రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఇటీవల రూ.7.50 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపట్టామని.. త్వరలో పూర్తి చేస్తామన్నారు. దాహార్తి తీర్చుకునేందుకు గ్రామస్థులు కలిసికట్టుగా విరాళాలు సేకరించి.. కొంత దాతల సహకారంతో ఎన్టీఆర్ సుజల కేంద్రాలు ఏర్పాటు చేసుకొన్నారని చెప్పారు. బుద్దాంను జిల్లా అధికారులు ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసినట్లు ఎంపీడీవో పులి శరత్‌బాబు పేర్కొన్నారు. అందుకు సహకరించిన అధికారులకు, గ్రామస్థులకు సర్పంచి ధన్యవాదాలు తెలిపారు.



నిర్మాణంలో పంచాయతీ భవనం

ఆధ్యాత్మికత.. దాతల చేయూత



నిర్మాణంలో కల్యాణ మండపం

పెదగొల్లపాలెం(కర్లపాలెం), న్యూస్‌టుడే : గ్రామస్థులు, దాతల చేయూతతో పెదగొల్లపాలెంలో రూ.2.25 కోట్లతో శివాలయం, కల్యాణ మండప నిర్మాణం చేపట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పమిడి భాస్కరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో 1.05 ఎకరాల విస్తీర్ణంలో వీటిని నిర్మిస్తున్నామన్నారు. గ్రామంలో అందరి సహకారంతో ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చేపట్టిన శివాలయ నిర్మాణానికి రూ.70 లక్షలు, కల్యాణ మండపం, ప్రహరీ నిర్మాణానికి రూ.1.55 కోట్ల ఖర్చవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇంకొంతమంది దాతలు స్పందించి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జూన్ నాటికి పనులు పూర్తిచేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. ఆలయ కమిటీలో పమిడి రవీంద్ర, యల్లావుల సుబ్బారావు, బొమ్మనబోయిన సాంబయ్య, కాటూరి కామేశ్వరరావు సభ్యులుగా సమష్టిగా పనిచేస్తున్నామని చెప్పారు.

బాపట్ల

సీపీఎస్ విధానం రద్దుకు వినతి

బాపట్ల, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఎస్ ఉద్యోగుల సంఘం డివిజన్ కన్వీనర్ ఉయ్యూరు సురేష్ అన్నారు. ఈతేరులో ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ను ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం కలిసి తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. పాత పింఛను విధానం పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ రమేష్, ఏఈఈ శ్రీకాంత్‌రెడ్డి, వీఆర్వో అమానుల్లాఖాన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి

అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కాగృహాలు ❖ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

గుడిపూడి, ఈతేరు, పూండ్ల(బాపట్ల), న్యూస్‌టుడే : ప్రజాసమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ అన్నారు. గుడిపూడి, ఈతేరు, పూండ్లలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. ఈతేరు ఎస్టీ కాలనీలో 24 పేద కుటుంబాలకు తెదేపా తరఫున పక్కాగృహాలు నిర్మించి ఇస్తామన్నారు. గుడిపూడిలో తాగునీరు సక్రమంగా అందటం లేదని, పైపులైన్ల వ్యవస్థ బాగా లేదని సమస్య పరిష్కరించాలని పలువురు ఎమ్మెల్సీకి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంపీపీ మానం విజేత మాట్లాడారు. లబ్ధిదదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారాన్ని ఎమ్మెల్సీ, ఎంపీపీ పంపిణీ చేశారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వైదేహమ్మ, జీడీసీసీబీ డైరెక్టర్ విజయ్, శివ, మండల ప్రత్యేకాధికారి రత్నావతి, తహశీల్దారు వల్లయ్య, ఎంపీడీవో సుబ్బారావు, ఎంఈవో నిరంజన్, సీడీపీవో గీతాంజలి, సర్పంచులు సువార్తమ్మ, విజయరాజు, వీరయ్యచౌదరి, ఎంపీటీసీ సభ్యులు పద్మావతి, నాగభూషణమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఈతేరులో గర్భిణులకు సీమాంతం చేసి ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్సీ సతీష్, వైస్‌ఎంపీపీ వైదేహమ్మ తదితరులు

త్వరలో ఎన్టీఆర్ సుజల కేంద్రం ప్రారంభం..

పట్టణంలోని బేతనీకాలనీలో ఎన్టీఆర్ సుజల కేంద్రం సంక్రాంతికి నాటికి నిర్మించి ప్రారంభించి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని ఎమ్మెల్సీ సతీష్ తెలిపారు. 01, 17, 18, 19 వార్డుల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. పురపాలక అధ్యక్షురాలు తోట మల్లీశ్వరి, పురపాలక ఉపాధ్యక్షుడు లేళ్ల రాంబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి వెంకటసుబ్బయ్య, పురపాలక కమిషనర్ వెంకటకృష్ణయ్య, తెదేపా జిల్లా కార్యదర్శి నారాయణ, పట్టణాధ్యక్షుడు దయాబాబు, ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రామారావు, కౌన్సిలర్లు కోటేశ్వరమ్మ, లక్ష్మి, వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ ఏడీ రామకృష్ణప్రసాద్, డీఈ సీతారామారావు, టీపీవో రమణమూర్తి, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల కాకుమాను విద్యార్థినులతో కలిసి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.

కర్లపాలెంలో..

నాగరాజుపాలెం(కర్లపాలెం): నాగరాజుపాలెంలో సర్పంచి వహీదాబి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త రేషన్ కార్డులు అందజేశారు. అనంతరం గర్భిణులకు సీమంతం జరిపారు. ఎంపీడీవో పులి శరత్‌బాబు, మండల ప్రత్యేక అధికారి ఏవీఎస్ శాస్త్రి, మార్కెట్ యార్డు అధ్యక్షుడు ఆంజనేయరాజు, ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు నక్కల వెంకటస్వామి, అధికారులు పాల్గొన్నారు.

తుమ్మలపల్లిలో...

తుమ్మలపల్లి సర్పంచి దబ్బుకూటి సామ్రాజ్యం అధ్యక్షతన మంగళవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దారు నూనె వెంకట ప్రసాదు, ఎంపీటీసీ సభ్యుడు మల్లారపు వీరయ్య, వైద్యులు అబ్రహం, శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందుకోవాలి

కోడూరు(పిట్టలవానిపాలెం) : ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులందరూ అందుకోవాలని, అందుకే ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్సీ సతీష్‌ప్రభాకర్ పేర్కొన్నారు. కోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కోమలిలో ఎంపీపీ బొలగాని వెంకటసులోచన మాట్లాడుతూ పింఛన్లు, రేషన్‌కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులకు తప్పకుండా కార్డులు అందజేస్తామన్నారు. వ్యవసాయ శాఖ రాయితీపై రైతురథం పథకం కింద మంజూరు చేసిన ట్రాక్టరు తాళాలను రైతుకు అందజేశారు. ప్రత్యేకాధికారి ఉషారాణి, సర్పంచి శ్రీనివాసరావు, కోమలి పీఏసీఎస్ అధ్యక్షుడు వుయ్యూరి వెంకటేశ్వరరావు, నీటి సంఘాల అధ్యక్షులు వెంకటఅశోక్, జాలాది లోకారాధ్యుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కడియాల ప్రసాద్, అధికారులు, ఖాజీపాలెం డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో..

సంగుపాలెం(పిట్టలవానిపాలెం) : సంగుపాలెం, జి.ఎన్.పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద బుధవారం 5వ విడత 'జనభూమి-మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్డీ సుజాత తెలిపారు. గత జన్మభూమిలో దరఖాస్తు చేసుకొన్న వారిలో అర్హులకు రేషన్ కార్డు, పింఛన్ల మంజూరు పత్రాలు అందజేస్తామన్నారు. గ్రామస్థులకు ఏమైనా సమస్యలు ఉంటే రాత పూర్వకంగా అందజేయాలని ఆమె సూచించారు.

సంక్రాంతికి తాగునీరు అందిస్తాం..

సంగుపాలెం(పిట్టలవానిపాలెం) : సంగుపాలెం రక్షిత మంచినీటి పథకం చెరువులో నీరు రంగుమారి దుర్వాసన రావడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువులు కూడా తాగలేని విధంగా నీరు దుర్వాసన వస్తున్నాయని, సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మంగళవారం అధికారులతో కలిసి రక్షిత నీటి పథకం చెరువును పరిశీలించారు. సమస్య పరిష్కారానికి చందోలు వద్ద బోర్లు వేసి పైపులైను ద్వారా సంక్రాంతి నాటికి తాగునీరు అందించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచించారు. అందుకు రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తెదేపా నాయకులు లోకారాధ్యుడు, అశోక్, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చెరువులో రంగుమారిన నీటిని పరిశీలిస్తున్న సతీష్ ప్రభాకర్

నూరుశాతం ఉత్తీర్ణతే ధ్యేయం

పూండ్ల(బాపట్ల): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి.. నాణ్యమైన విద్య అందించడం ద్వారా నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోందని ఎంపీపీ మానం విజేత అన్నారు. మంగళవారం నిర్వహించిన జన్మభూమి సభ ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి మెటీరియల్‌ను విజేత పంపిణీ చేశారు. తొలుత ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తహశీల్దారు తిరుమలశెట్టి వల్లయ్య, సర్పంచి వీరవల్లి వీరయ్య చౌదరి, ఎంపీటీసీ సభ్యురాలు రావిపాటి పద్మ, నాయకులు అప్పసాని మహేంద్ర, కమతం బ్రహ్మానందరెడ్డి, ఇనగంటి శ్రీనివాసరావు, ఈవోఆర్డీ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సొంతూరు అభివృద్ధిలో భాగస్వాములు కండి

బాపట్ల, న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సొంతూరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కేఎల్ స్వరూప్ అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటి పచ్చదనం పెంచి కాలుష్యం నివారించాలని నినాదాలు చేస్తూ కళాశాలల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు రాజ్యలక్ష్మి, సుబ్బారావు, ఎన్‌సీసీ అధికారి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో విద్యార్థులు, అధికారులు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ వినయ్‌కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని బేతని కాలనీ, రామకృష్ణాపురం, గంగపుత్ర కాలనీ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో రోడ్లపై మద్యం తాగి రాకపోకలకు ఇబ్బందికి గురిచేస్తున్నారని మంగళవారం స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఐ ప్రతిరోజూ రాత్రి వేళల్లో ఆయా ప్రాంతాల్లో గస్తీ పెంచుతామని చెప్పారు.

గ్యాస్ లీకై పూరిల్లు దగ్ధం

అల్లూరు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : అల్లూరు పంచాయతీ పరిధిలోని నత్తలవారిపాలెంలో బడుగు జీవనకుమార్‌కు చెందిన పూరిల్లు మంగళవారం అగ్నికి ఆహుతైంది. గ్యాస్ పొయ్యి మీద నీళ్లు పెట్టి బయటికి వచ్చానని... గ్యాస్‌లీకు కావడంతో మంటలు వ్యాపించాయని బాధితుడు తెలిపాడు. యువకులు గ్యాస్ బండ బయటికి తీసుకొచ్చి మంటలు ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, సంఘటనలో రూ.80వేలు వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ఆయన వాపోయారు. ఆర్ఐ స్వప్న, వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు దగ్ధమైన ఇంటిని పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

నిర్లక్ష్యం.. నిలిచిన నిర్మాణం



అసంపూర్తిగా ఆలయ మండపం

గుడిపూడి(బాపట్ల), న్యూస్‌టుడే : గుడిపూడిలో శివాలయం ముఖమండపాన్ని రెండేళ్ల క్రితం అసంపూర్తిగా నిర్మించి వదిలేశారు. మండపం పనులు పూర్తి చేసేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించేందుకు దాతలు ముందుకు వచ్చినా అధికారుల నుంచి కనీస స్పందన కరవైంది. దేవాదాయ శాఖాధికారులు అనుమతి ఇస్తే మండప నిర్మాణం తామే పూర్తి చేస్తామని దాతలు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి పనులు పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

పేరలి(కర్లపాలెం), న్యూస్‌టుడే : విద్యార్థులు కష్టపడి చదివి నూరుశాతం ఉతీర్ణత సాధించాలని పేరలి నరసయ్య ఛారిటబుల్ ట్రస్టు కన్వీనర్ టి.వి.సుబ్బారావు సూచించారు. మంగళవారం నుంచి పేరలి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించనున్నామని ప్రధానోపాధ్యాయుడు పి.వి. సుబ్బారావు తెలిపారు. వారికి నరసయ్య ట్రస్టు సహకారంతో ప్రతిరోజూ పౌష్టికాహారం ఇస్తామన్నారు. ట్రస్టు అధ్యక్షుడు పేరలి బాలకృష్ణ మూర్తి రూ.10,000 ఆర్థిక సహాయం చేశారని ట్రస్టు కన్వీనర్ టి.వి.సుబ్బారావు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో బొమ్మనబోయిన సాంబయ్య, బుర్ల సురేష్, లక్ష్మీకాంతమ్మ, రాజు, రామారావు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.



పౌష్టికాహారం అందజేస్తున్న వెకటసుబ్బారావు, పి.వి.సుబ్బారావు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు..

బాపట్ల: పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కారాదని ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల ద్వారా ఉచితంగా నాణ్యమైన విద్య అందిస్తూ వసతి గృహాల్లో భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తోందని సరస్వతి స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.వేదవతి అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 32వ వార్డు దగ్గుమల్లివారిపాలెంలో సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి పట్టణంలో ప్రదర్శన చేశారు. సమన్వయకర్త జయశీల, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్వాన రహదారితో అవస్థలు

గుడిపూడి(బాపట్ల), న్యూస్‌టుడే : గుడిపూడి-ఏట్రవారిపాలెం రహదారి గోతులమయంగా మారింది. ఈ మార్గంలో వాహనాల రాకపోకలు సాగించేందుకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ధాన్యం, పంట ఉత్పత్తులు మార్కెట్ యార్డు గోదాములు, ఇళ్ల వద్దకు తరలించేందుకు ఇక్కట్లు తప్పడంలేదు. వాహనాలు దెబ్బతిని మరమ్మతులకు గురవుతున్నాయని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల, కర్లపాలెం మండలాలు కలిపే ప్రధాన రహదారి దారుణంగా తయారైనా మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు సమస్యపై దృష్టి సారించి తక్షణమే గోతులు పూడ్పించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.



దెబ్బతిన్న గుడిపూడి-ఏట్రవారిపాలెం మార్గం

చిలకలూరిపేట

యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

సొలస(యడ్లపాడు), న్యూస్‌టుడే : మండలంలోని సొలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం, ప్రధానోపాధ్యాయుడు ఈవీ శ్రీనివాసరావు, ఎంపీడీవో స్వరూపరాణి యూటీఎఫ్ దైనందిని, కాలమానిలను మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎం. చింతయ్య, కార్యదర్శి ఎస్.ఎం ఈసా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవరుకు గాయాలు

యడ్లపాడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో డ్రైవరుకు గాయాలైన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై యడ్లపాడు నూలుమిల్లు వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు



ధ్వంసమైన కారు

వైపు నుంచి వస్తున్న కారు ప్రమాదవశాత్తు లారీని ఢీకొనడంతో కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారు డ్రైవరుకు గాయాలయ్యాయి. పోలీసుల కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్కడైనా గెలుస్తాం..

కరాటేలో జవహర్ నవోదయ విద్యార్థినుల ప్రతిభ
అంతర్జాతీయ పోటీలకు ముగ్గురి ఎంపిక

చిలకలూరిపేట గ్రామీణ న్యూస్‌టుడే

చిలకలూరిపేట మండలం మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయలో చదువుతున్న విద్యార్థినులు కరాటే పోటీల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. పోటీలు ఎక్కడ జరిగినా మద్దిరాల నవోదయకు గుర్తింపు తీసుకువస్తున్నారు. ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ సత్తా చాటారు. 11వ తరగతి విద్యార్థినులు వెంకటలక్ష్మి, భార్గవి, అలివేలి, లక్ష్మీ భవాని, వందన, స్వర్ణలత, నందిని, షిజాపెర్సిస్, సాయిలక్ష్మి నవ్యలు అండర్-19 విభాగంలో విజేతలుగా నిలిచారు. అనంతరం కాకినాడలో జరిగిన జాతీయ స్థాయి పోటల్లో షిజాపెర్సిస్, వందన, నందినిలు అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు. త్వరలో నేపాల్‌లో జరగనున్న ఈ పోటీలకు సంబంధించి ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా కరాటేలో ప్రతిభ కనపరుస్తున్న వీరిని, తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు గోవిందమ్మ, కిషోర్ కుమార్‌లను విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌వీడీ విజయకుమారి తదితరులు అభినందించారు.





నవోదయ విద్యాలయ విద్యార్థినుల విన్యాసం, ప్రతిభ కనపరిచిన విద్యార్థినులతో ప్రిన్సిపల్, పీఈటీ

చదువుతోపాటు అన్ని రంగాల్లో శిక్షణ



జవహర్ నవోదయ విద్యాలయలో చదువుతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇదే మాకు కలిసొచ్చిన అంశం. ప్రతి రోజూ తెల్లవారు జాము నుంచే ప్రక్రియ మొదలవుతుంది. ఉదయం 5.30లకు ఆట స్థలంలోకి వెళ్లి, ప్రతి ఒక్కరూ యోగా.. ధ్యానం చేయాల్సిందే. ఇదే చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా చేస్తుంది. ఏ పని చేసినా ఏకాగ్రత లభిస్తుంది. మాది నరసరావుపేట. తల్లిదండ్రులు ప్రసాదరావు ఉషారాణిలు. ఇద్దరూ ఉపాధ్యాయులే. వారందించే ప్రోత్సాహం కూడా లక్ష్య సాధనకు తోడ్పడుతుంది. బాలికలు సంకోచం లేకుండా ధైర్యంగా ఉండాలంటే కరాటే తప్పని సరిగా నేర్చుకోవాలి. ఇటీవల ప్రభుత్వం కూడా కరాటే విద్యను ప్రవేశపెట్టడం అభినందనీయం. నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని అక్కడ కూడా సత్తాచాటుతా. **- కె.షిజాపెర్సిస్, IIవ తరగతి**

చాలా ఆనందంగా ఉంది



ఇతర దేశం వెళ్లి కరాటే పోటీల్లో పాల్గొనే అవకాశం రావడంతో చాలా ఆనందంగా ఉంది. విద్యాలయలో ప్రిన్సిపల్, పీఈటీలు అందిస్తున్న సహకారంతో సత్తా చాటగలుగుతున్నాం. చదువు విజ్ఞానాన్ని అందిస్తే, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. కరాటే వంటి యుద్ధ విద్యలు ఆత్మరక్షణతోపాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి. నలుగురిలో ధైర్యంగా మాట్లాడడం, ఆరోగ్యంగా ఉండడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుంది. మాది విజయనగరం జిల్లా అయినా, గుంటూరులో ఉంటున్నాం. మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేలా రాణిస్తా.
- ఇ.వందన, IIవ తరగతి

నవోదయలో చదువుకోవడం అదృష్టమే



జవహర్ నవోదయలో సీటు సాధించి చదువుకోవడం అదృష్టమే. రూ.లక్షలు ఖర్చుపెట్టి కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్నా అన్ని రంగాల్లో శిక్షణ పొందలేకపోతున్నారు. కారణం ఒత్తిడితో కూడిన విద్య అందించడమే. నవోదయలో ఆ పరిస్థితి మచ్చుకైనా కనిపించదు. విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, గ్రంథాలయం...ఇలా ఎన్నో సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజు యోగా, ధ్యానం, ఆట పోటీలు అన్ని రంగాలలో వారికి శిక్షణ అందిస్తుంది. అందుకే ఎక్కడికి వెళ్లినా మా విద్యార్థులు విజయం సాధించి మద్దిరాల నవోదయ పేరును నిలబెడుతుంది. ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఉన్న చాలా మంది నవోదయ విద్యార్థులు కావడం గొప్పతనాన్ని చాటుతుంది. పోటీలు ఎక్కడ నిర్వహించినా, ఎంత ఖర్చయినా నవోదయ భరిస్తుంది. అందుకే విద్యార్థులు నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ పోటీలకు కూడా పంపుతున్నాం. విద్యార్థులు క్రమ శిక్షణతో అంకిత భావంతో చదువుతోపాటు ఏ విద్యనైనా నేర్చుకోవచ్చు.
- ఎన్‌వీడీ విజయకుమారి, ప్రిన్సిపల్, జేఎన్‌వీ మద్దిరాల

వైకాపా కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్

సంగంగోపాలపురం (యడ్లపాడు), న్యూస్‌టుడే : తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించిన నవరత్నాల పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తామని వైకాపా రాష్ట్ర కార్యదర్శి మర్రి రాజశేఖర్ అన్నారు. మండలంలోని సంగంగోపాలపురంలో కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. జగన్ సీఎం అయిన తర్వాత అన్ని వర్గాల అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కల్లూరి విజయ్‌కుమార్, ఆర్. చింతారావు, బశల శివరామకృష్ణ, సైదులు, ప్రసాద్, అంజయ్య, పాపయ్య, అల్లాఉద్దీన్ పాల్గొన్నారు

దాహం తీర్చరూ!

'జన్మభూమి-మా ఊరు'లో సాతులూరు వాసుల నివేదన ★ ఏళ్లుగా పరిష్కారం కాని సమస్య



సాతులూరు చెరువు

సాతులూరు (నాదెండ్ల), న్యూస్‌టుడే : ఏళ్లుగా తాగేందుకు గుక్కెడు నీరు అల్లాడుతున్నాం.. ఎంత మందికి ఫిర్యాదు చేసినా పట్టించుకున్నవారు లేరు.. ఇకనైనా తమ సమస్య పరిష్కరించాలని మండలంలోని సాతులూరు వాసులు మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నివేదించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్య పట్టించుకోవాలని కోరుతున్నారు. కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై సాతులూరు గ్రామం మేజరు పంచాయతీ అయినా.. వసతుల పరంగా పరిశీలిస్తే వెనుకబడింది. 2011 లెక్కల ప్రకారం 7,619 మంది జనాభా ఉన్నారు. గ్రామంలో 1987 కుటుంబాల అవసరాలకు ప్రతి రోజు 5.33 లక్షల లీటర్లు రక్షిత మంచి నీటిని సరఫరా చేయాల్సి ఉంది. అయితే ఇక్కడ వనరులు పుష్కలంగా ఉన్న తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా జరుగుతోంది. గ్రామానికి ఇరువైపుల ప్రవాహించే సాగర్ కాలువలు, సువిశాలమైన సాగునీటి చెరువు, రక్షిత పథకానికి ఏడాది పొడవున తరగని జలవనరులున్నాయి. అయితే తాగేందుకు శుద్ధమైన నీటి కరవుతో గ్రామస్థులు అల్లాడాల్సిన విచిత్ర పరిస్థితి నెలకొంది. మూడు దశబ్దాల క్రితం జరిగిన రైలు ప్రమాదంలో ప్రయాణికులను రక్షించినందుకు గ్రామానికి అప్పటి పాలకులు రక్షిత పథకాన్ని బహుమతిగా అందించారు. 1989లో 1.2 లక్షల లీటర్ల సామర్థ్యంతో రక్షిత మంచి నీటి పథకాన్ని అప్పటి సర్పంచి నార్నె గోపాలరావు నిర్మించారు. శివాలయం వద్ద ఉన్న ఊట బావి నీటిని ట్యాంకుకి ఎక్కించి నాటి నుంచి నేటికి సరఫరా చేస్తున్నారు. వేసవి కాలం వచ్చిందంటే బావిలో ఊట తగ్గిపోయి సరఫరాను కుదించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. బావిలో క్లోరిన్ ప్రభావం కూడా ఉండటంతో గృహావసరాలకు మాత్రమే వినియోగించాలని సాక్షత్తు అధికారులే సూచనలు చేయడం పరిపాటిగా మారింది. గ్రామానికి శివారు ప్రాంతాలైన బండారుపల్లివారిపాలెం, బొమ్మలాట కాలనీ, ఓబీసీ కాలనీ, బైరేగుల కాలనీ, ఎస్సీ కాలనీలకు సరఫరా అందడం లేదు. ఊట బావులకు మోటార్లు ఏర్పాటు చేసి నీటిని అందించేందుకు గ్రామీణ నీటి సరఫరాశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. డబ్బా నీటి కోసం గ్రామస్థులు పరుగులు తీయడం నిత్యకృత్యమైంది.

ప్రభుత్వ ఆమోదం తెలపాల్సి ఉంది

ఇప్పటికి రెండు పర్యాయాలు అంచనాలు రూపొందించి ప్రభుత్వ ఆమోదానికి పంపించాం. తొలుత రూ. 3.50 కోట్ల అంచనాలు తయారు చేసి ఎన్ఆర్‌డీడబ్ల్యూ పథకానికి ప్రతిపాదించాం. అక్కడ తిరస్కరణకు గురవడంతో మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 3.19 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వ ఆమోదం లభిస్తే పనులు చేయించేందుకు సిద్ధంగా ఉన్నాం. గ్రామంలోని వివిధ చోట్ల మూడు ఊట బావులకు మోటార్లు బిగించి నీటి సరఫరాలకు తాత్కాలిక చర్యలు తీసుకున్నాం.
- సీహెచ్.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈ, నాదెండ్ల

ఆమోదానికి నోచుకోని ప్రతిపాదనలు

పంచాయతీ వాసులకు ప్రతి రోజు 5.33 లక్షల లీటర్లు శుద్ధ నీటిని అందించాలన్నా లక్ష్యంతో అధికారులు రూ. 3.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనాలు రూపొందించారు. జాతీయ గ్రామీణ తాగునీటి అభివృద్ధి(ఎన్ఆర్‌డీడబ్ల్యూ) పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి దస్త్రాన్ని పంపించారు. అక్కడ దీనికి ఆమోదం లభించలేదు. తిరిగి మరోసారి రూ.3.19 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు పంపారు. దీనిపై కూడా ఇప్పటి వరకు స్పష్టత లేకపోవడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, యనమల రామకృష్ణుడుకి కూడా గ్రామానికి చెందిన నాయకులు పలుమార్లు విన్నవించారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తుందన్న ఆశతో విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.



బావిలో వ్యర్థాలు

మంత్రి దృష్టికి ....

మంగళవారం గ్రామంలో జరిగిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా పాలనాధికారి కోన శశిధర్‌కి గ్రామ నాయకుడు బండారుపల్లి సత్యనారాయణ దీనిపై నివేదించారు. ఏడాదిన్నర క్రితం సాతులూరికి వచ్చిన ఆర్థికశాఖ మంత్రి యనుమల రామకృష్ణుడుకి విన్నవించగా ఆయన అప్పట్లో సానుకూలత తెలిపారు. ఆ తర్వాత దీన్ని గురించి పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. మరోసారి ఈ విషయం ప్రస్తావనకు రావడంతో మేజరు పంచాయతీ వాసులు తమ సమస్య పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

చిలకలూరిపేట



(నిన్నటివి): టమాటా: రూ.10, బీరకాయ 36, దోసకాయలు 24, వంకాయలు 26, దొండకాయలు 24, బెండకాయలు 30, పచ్చిమిర్చి 24, క్యాబేజీ 24, గోరుచిక్కుళ్లు 45, చిక్కుళ్లు 40, కాకర 30, బంగాళాదుంపలు 26, క్యారెట్ 48, బీట్రూట్ 36, కాలిఫ్లవర్ 30, ఉల్లి 42, సొరకాయ 12, కూర అరటి 5, మునగకాయ 8 రూపాయలు

రూ.2500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

జన్మభూమి సభలో మంత్రి పుల్లారావు

సొలస(యడ్లపాడు), న్యూస్‌టుడే : అభివృద్ధి పనులను ఇదే ఒరవడిలో కొనసాగిస్తే నియోజకవర్గంలో సమస్యలంటూ ఏమి మిగలవని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు మండలంలో మంగళవారం మొదలయ్యాయి. సొలస గ్రామ సభలో మంత్రి మాట్లాడుతూ రూ.2500 కోట్ల నిధులను తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత తెదేపాకే దక్కుతుందన్నారు. రైతురథం పథకం ద్వారా 200 ట్రాక్టర్లను పంపిణీ చేశామన్నారు. సొలస గ్రామస్థులు అడకుండానే రూ.4.5 కోట్లు అభివృద్ధి నిధులు అందించామన్నారు. మూడేళ్ల కాలంలో గ్రామంలో రూ.22.38 కోట్ల సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించామన్నారు. ఈసందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛను నగదు, రేషన్‌కార్డులను మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి హేమామునియప్ప, తెదేపా నేతలు మద్దూరి వీరారెడ్డి, మద్దూరి శ్రీనివాసరెడ్డి, ఆలోకం సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరరావు, ఎంపీపీ పిల్లి స్టీఫెన్ కరుణాకర్, జడ్పీటీసీ కె.సాయిబాబు, పోపూరి శివరామకృష్ణ, కుర్రా రత్తయ్య, కందిమళ్ల రఘురామారావు, నెల్లూరి సదాశివరావు పాల్గొన్నారు.

చిలకలూరిపేట గ్రామీణ: సమస్యల పరిష్కారానికి జన్మభూమి- మా ఊరు ఒక మంచి వేదికగా నిలుస్తుందని ఎంపీడీవో వసంతలక్ష్మి అన్నారు. మండలంలోని కుక్కపల్లివారిపాలెం, వేలూరు గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి సభలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని జడ్పీటీసీ సభ్యురాలు రాయిపూడి సుజ్ఞానమ్మ ప్రారంభించారు. గ్రామ సర్పంచి కట్టా రామారావు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. వేలూరు గ్రామంలో జరిగిన గ్రామసభకు సర్పంచి యంపరాల రాజకుమారి అధ్యక్షత వహించారు. ఇటీవల మృతిచెందిన ఈసా సుబ్బులు కుటుంబానికి చంద్రన్న బీమా ద్వారా రూ.2 లక్షల చెక్కును ఎంపీపీ యలగాల సాంబయ్య అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఎన్.బాబురావు, అధికారులు ఫణిబాబు, జగన్, తులసిదాస్ పాల్గొన్నారు.

దత్తత గ్రామం.. రుణం తీర్చుకుంటా..

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కష్టపడి గెలిపించారు.. మీ రుణం తీర్చుకొనే అవకాశం వచ్చింది. ఏ పని ఉన్నా అడిగి చేయించుకోవాలి. పనులు కాకపోతే ఆ బాధ్యత స్థానిక నాయకులదేనని మంత్రి పుల్లారావు పేర్కొన్నారు. మండలంలోని గొట్టిపాడులో జన్మభూమి సభలో మంత్రి మాట్లాడుతూ ఒక్క గొట్టిపాడు పంచాయతీలోనే మూడున్నరేళ్లలో రూ.16 కోట్ల అభివృద్ధి జరిగిందంటే ఎంత వేగంగా తెదేపా ప్రభుత్వం పనులు చేపట్టి పూర్తి చేస్తుందో ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవాలన్నారు. గొట్టిపాడు గ్రామాన్ని దత్తత తీసుకున్నాను. ఈ గ్రామంలో ఏ సమస్య ఉండటానికి వీలులేదంటూ హర్షధ్వానాల మధ్య తెలిపారు. ముగ్గుల పోటీలలో విజేతగా నిలిచిన సుప్రియ, మాధురిలకు బహుమతులు అందజేశారు. బీసీ కాలనీలో రహదారులను ప్రారంభించారు. ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రూ.15లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన 2 శ్మశానవాటికలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మానికల పోలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు గొట్టిపాటి నాగేంద్రం, తెదేపా నాయకులు నాగభైరు ఆంజనేయులు, తాళ్లూరి సాంబశివరావు, దండా శ్రీనివాసరావు, కొత్త మోహనరావు, కేతినేని శ్రీహరి పాల్గొన్నారు.


సొలసలో సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి


వైద్యశిబిరం ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రాయిపూడి సుజ్ఞానమ్మ


గొట్టిపాడులో మాట్లాడుతున్న ప్రత్తిపాటి

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేత

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘ పరిధిలోని అర్హులైన ప్రతిఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నామని పురపాలకసంఘ కమిషనర్ నామా కనకారావు పేర్కొన్నారు. పట్టణంలో 3, 4, 5 వార్డుల్లో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 52 ఎకరాల్లో పేదలకు గృహాలు నిర్మిస్తున్నామని, అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పురపాలకసంఘ వైస్ ఛైర్మన్ మద్ది వెంకటఅప్పారావు, పురపాలకసంఘ డీఈ శ్రీనివాసరెడ్డి, ఎస్సై ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ నామా కనకారావు, పక్కన వైస్ ఛైర్మన్ మద్ది వెంకట అప్పారావు

'జాతీయ వైద్య కమిషన్‌తో తీరని నష్టం'

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ వైద్య కమిషన్‌కు వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ కమిషన్ ఛైర్మన్‌ను మెడికల్‌కు సంబంధం లేని వారిని నియమిస్తారని, ఇతర వ్యక్తులను కమిషన్‌లోకి తీసుకుంటారన్నారు. దీని వల్ల మెడికల్ చదువుకునే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. మెడికల్ కళాశాలల్లో కూడా 40 శాతం ప్రభుత్వపరంగా, మిగిలిన 60 శాతం ప్రైవేటు యాజమాన్యం చేతుల్లో ఉంటుందన్నారు. జాతీయ వైద్య కమిషన్ వల్ల తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ ఎంపీ రాయపాటి సాంబశివరావుకు, తహశీల్దార్ వినతిపత్రం అందజేస్తున్నామన్నారు. వైద్యుల నిరసనతో పట్టణంలో ఉదయం 6 గంటల ఉంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రైవేటు వైద్యశాలలు మూసివేశారు. అత్యవసర చికిత్సను చేశారు. కార్యక్రమంలో వైద్యులు పెద్దబాయి, కొల్లా అమర్, సతీష్, లావు అరుణ, మధులత, వీరశంకరరావు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శనలో వైద్యులు

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

గణపవరం (నాదెండ్ల), న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై నాదెండ్ల మండలం గణపవరం వద్ద గత నెల 28న తండ్రి కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఒడిశాకు చెందిన కార్మికుడు ప్రతాప్ బిశ్వాల్ తన కుమారునితో కలిసి గణపవరం వద్ద రహదారి దాటుతుండగా గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొన్న సంగతి తెలిసిందే. క్షతగాత్రులు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై ప్రతాప్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుని నియామకం

చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా గోపిదేసి అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ అధ్యక్షుడు నిడమానూరు సాంబశివరావు చేతుల మీదుగా మంగళవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ఉప్పాళ్ల భాస్కరరావు, పొన్నూరు కోటయ్య, తుపాకుల అప్పారావు, చాపా ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలని రిలే నిరాహారదీక్ష


రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోటా సుబ్బు మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం వర్గీకరణపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దావులూరి రవి, వినోద్‌కుమార్, బండారు దేవసహాయం, గోపి, బాబు, డి. కోటి తదిరులు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న రజని తదితరులు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 7వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు. చంద్రమౌళి పార్కులో జరిగిన కార్యక్రమంలో విడదల రజని వార్డులోని 125 మంది పేదలకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కార్యదర్శి సమద్‌ఖాన్, నాయకులు పావులూరి శ్రీనివాసరావు, గంజి మోహన్, అందెల శౌరి, దార్ల రాజేష్, గట్టుపల్లి మాణిక్యరావు, పాస్టర్ మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

గణపవరం (నాదెండ్ల), న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్థాయి అంతర్ కళాశాలల విభాగంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకున్న సీఆర్ కళాశాల క్రీడాకారులను పాలక మండలి అభినందించింది. నాదెండ్ల మండలం గణపవరం సీఆర్ డిగ్రీ కళాశాలలో జట్టు సభ్యులకు గురువారం అభినందన సభని నిర్వహించారు. గత నెల 29 నుంచి 31 వరకు జరిగిన పోటీల్లో మొదటి బహుమతిని సాధించడంపై పాలక మండలి అధ్యక్షుడు చుండి వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు.

కనిపించని దృశ్యం

నాదెండ్ల మండలం సాతులూరులో నిర్వహించిన 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా పాలనాధికారి కె.శశిధర్ పాల్గొని ప్రసంగించారు. సభ ముగిసిన వెంటనే వారు మరో కార్యక్రమానికి వెళ్లిపోయారు. వారితో పాటు జిల్లా యంత్రాంగం కూడా నిష్క్రమించింది. స్థానిక అధికారులు వేదికపై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అంతర్జాలం ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రసారం చేయడంలో విఫలమయ్యారు. పగటి పూట కావడంతో సీఎం చిత్రం కనిపించలేదు. కేవలం ప్రసంగాన్ని లౌడ్ స్పీకర్లలో వినిపించారు. దీనికి జనం కూడా అంతగా ఆసక్తి చూపలేదు. ప్రజలను వేదిక వద్దకు రప్పించడం సాధ్యపడలేదు. ఒకట్రెండు గ్రామాల్లో మినహా మిగతా చోట కూడా సీఎం ప్రసంగాన్ని ప్రసారం చేసేందుకు గ్రామ స్థాయి అధికారులు శ్రద్ధ తీసుకోలేదు.


తెరపై కనిపించని సీఎం ప్రసంగం

గురజాల

ఉపాధ్యాయురాలికి సన్మానం

నడికూడి (దాచేపల్లి), న్యూస్‌టుడే : నడికూడి పంచాయతీ ఇరికేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు యశోదాదేవిని మంగళవారం తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. గతేడాది విద్యా సంవత్సరంలో సెలవలు ఉన్నా వాటిని వినియోగించుకోకుండా ఆమె 14 రోజులు పాఠశాలకు వచ్చారు. ప్రధానోపాధ్యాయుడు గగారిన్, ఉపాధ్యాయులు సత్యానందం, శ్రీనూ నాయక్, బాసిత్, వెంకట్రావు, సుధాకర్, బీఈడీ, డీఈడీ విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన నిరాహారదీక్ష

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హైదరాబాద్‌లో చేస్తున్న ఆమరణ దీక్షకు మద్దతుగా మండల శాఖ నేతలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి.

ప్రశాంతంగా 'జన్మభూమి- మాఊరు'

★ గ్రామసభలకు విశేష స్పందన ★ అధికారులకు అర్జీలు అందజేసిన గ్రామస్థులు



మోర్జంపాడు : ముఖ్యమంత్రి సందేశం వినిపిస్తున్న ఎంపీడీఓ

పిన్నెల్లి, మోర్జంపాడు (మాచవరం), న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజు పిన్నెల్లి, మోర్జంపాడు గ్రామాల్లో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన గ్రామసభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రెండు గ్రామాల నుంచి పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇతర సమస్యలపై దాదాపు 398 అర్జీలు అందజేశారు. తొలుత విద్యార్థులు జాతీయ గీతం ఆలపించారు. అధికారులు ముఖ్యమంత్రి సందేశం, ప్రతిజ్ఞ చేయించారు. తర్వాత పలువురు అధికారులు తమ శాఖల పనితీరు గురించి వివరించారు. మధ్యాహ్నం నుంచి 'సంక్షేమం- సాంఘిక భద్రత'పై చర్చ నిర్వహించారు. గ్రామసభలు సజావుగా నిర్వహించేందుకు పిడుగురాళ్ల గ్రామీణ సీఐ సుబ్బారావు, ఎస్సై జగదీష్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు షేక్ చింతపల్లి మోహిద్దీన్‌బీ, మేఘావత్ శివనాయక్, ప్రత్యేకాధికారి ఎన్‌బీఆర్ పాల్, ఎంపీపీ కత్తి సరోజని, జడ్పీటీసీ సభ్యురాలు బాణావత్ లాలీబాయి, ఎంపీడీఓ దాసరి రాంబాబు, తహశీల్దారు తుపాకుల మస్తాన్, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ శేషగిరిరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాతగణేశునిపాడు, కోనంకి (పిడుగురాళ్ల గ్రామీణ) : ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి మధు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాతగణేశునిపాడు, కోనంకి గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. మధు హాజరయ్యారు. తొలుత ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని ప్రజలకు చూపించారు. తర్వాత గ్రామంలో అర్హులకు పింఛన్లు అందజేశారు. గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాతగణేశునిపాడు గ్రామ ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సీసీ రహదారులు వేయడం లేదంటూ కాలనీవాసులు అధికారులను నిలదీశారు. స్పందించిన ఏఈ వీరాస్వామి ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రహదారుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని.. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే పనులు మొదలు పెడతామని చెప్పారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో సర్పంచి రామావతు ధనలక్ష్మీభాయి, ఎంపీడీఓ పాండు, గుర్రం శ్రీను, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పిన్నెల్లి : చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న మస్తాన్



పిడుగురాళ్ల గ్రామీణ : సీమంతంలో ఎంపీడీఓ, ప్రత్యేకాధికారి

పులిపాడు (గురజాల) : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి గ్రామసభలు నిలుస్తున్నాయని జన్మభూమి కమిటీ ఛైర్మన్ పులుకూరి కాంతారావు అన్నారు. పులిపాడులో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రభుత్వపరంగా నిధులు మంజూరు అవుతున్న నేపథ్యంలో ఈ వేదికల ద్వారా పరిష్కారానికి కృషి చేద్దామని కోరారు. గ్రామీణ వికాసం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఉదయం 11కు ప్రారంభమైన సభ మధ్యాహ్నం 2 వరకు మొదటి విడతలో సాగింది. భోజనాల అంతరం టీవీ ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని విన్నారు. పలు అంశాలపై చర్చలు నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. రైతులకు తైవాన్ స్ప్రేయర్లు, విద్యార్థులకు ఉప కార వేతనాలు అందజేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. ప్రత్యేక అధికారి బి.రవి బాబు మాట్లాడుతూ గ్రామసభలు పండగ వాతావరణంలో జరగాలని, అధికారులు పూర్తిస్థాయిలో పాల్గొనాలని కోరారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.వి.అరుణకుమారి తమ శాఖ ద్వారా అందుతున్న పథకాలను వివరించారు. తహశీల్దార్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ మేరికమలమ్మ, నీటి సరఫరా విభాగం ఎ.ఇ. పి.గోపాల్ సురేష్ నాయక్, మండల వ్యవసాయాధికారి వై.పుల్లారెడ్డి, పశు వైద్యుడు మల్లారెడ్డి, ఏపీఎం వెంకట్రావు, ఉద్యానశాఖాధికారి కె.శారద, కెనాల్ ఎ.ఇ. ఎల్.సౌజన్య, సర్పంచి చిన్నం వెంకట నరసమ్మ, గనిపల్లి శ్యామ్, ఎ.పి.ఒ. మల్లికార్జునరావు, సీడీపీఓ బి.స్వరూపరాణి పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : సమస్యలు తెలుసుకోవటానికి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని పురపాలిక అధ్యక్షురాలు భవనాసి హైమావతి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 5,6,7,8వ వార్డుల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ సుందరయ్య కాలనీ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తామని.. స్థానికుల ఇళ్ల స్థలాల విషయం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు చెబుతామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని కోరారు. పురపాలిక ఉపాధ్యక్షుడు అద్దంకి రత్నాకరరావు మాట్లాడుతూ వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక ద్వారా సిమెంట్ రోడ్ల నిర్మాణం చేసినట్లు వివరించారు. సుందరయ్య కాలనీలో సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. కమిషనరు కె.శివరామిరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌కు ప్రధాని, నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. తెదేపా నేత భవనాసి యల్లారావు మాట్లాడుతూ రాష్ట్రవిభజన వల్ల ఆర్థిక లోటు ఉన్నా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. జూనియర్ కళాశాలలో నిర్వహించిన సభలో అంగన్‌వాడీ కార్యకర్తలు పిల్లలకు గుడ్లు ఇవ్వటం లేదని స్థానికులు చెప్పారు. డి.ఇ. ఎర్రినాయుడు, ఎ.ఇ. వసంతరావు, వార్డు కౌన్సిలర్లు కె.పద్మావతి, రంగానాయక్, సయ్యద్ గౌసియా, వీఆర్వో మధు, పశుసంవర్ధక శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రామాపురం, పొందుగల (దాచేపల్లి) : మండలంలోని పొందుగల, రామాపురంలో మంగళవారం నేతలు, అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పేదలకు రేషన్ కార్డులు, విద్యార్థులకు వెలుగు విభాగం ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.



పిడుగురాళ్ల : అంగన్‌వాడీలపై ఫిర్యాదు చేస్తున్న స్థానికులు



గురజాల : మాట్లాడుతున్న తెదేపా నేత కాంతారావు

విద్యార్థులకు సమదుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న సిబ్బంది

జానపాడు (పిడుగురాళ్ల గ్రామీణ), న్యూస్‌టుడే : మండలంలోని జానపాడు మండల పరిషత్ (మెయిన్) పాఠశాలలో మంగళవారం సమదుస్తులను స్నేహహస్తాలు సభ్యుడు బండ్ల హనుమంతురావు పంపిణీ చేశారు. 1 నుంచి 5వ తరగతి చదువుతున్న 95 మంది విద్యార్థులకు సమదుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాండు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు ఎల్ఐసీ వెంకటేశ్వర్లు, బుడే, వుమామహేశ్వరరావు, మస్తాన్ పాల్గొన్నారు.

'చంద్రన్న సంక్రాంతి కానుక' అందజేత



కానుక అందజేస్తున్న సర్పంచి

చెన్నాయపాలెం (మాచవరం), న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందించే 'చంద్రన్న సంక్రాంతి కానుక'ను మంగళవారం చెన్నాయపాలెంలో అందజేశారు. ఇన్‌ఛార్జి సర్పంచి బొగ్గవరపు అంజయ్య, జన్మభూమి కమిటీ సభ్యుడు బండ్ల నరసింహారావు వీటిని కార్డుదారులకు పంపిణీ చేశారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల వితరణ



పుస్తకాలు అందుకుంటున్న విద్యార్థులు

నారాయణపురం (దాచేపల్లి), న్యూస్‌టుడే : శ్రీను వన్ అండ్ ఓన్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాచేపల్లిలో ఇంటర్మీడియట్ చదువుతున్న పలువురు విద్యార్థులకు మంగళవారం నగదుతో పాటు పాఠ్య పుస్తకాలను అందజేశారు. స్థానిక ప్రభుత్వ కళాశాలతో పాటు నోబుల్ సాయి కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో అర్హులైన 25 మంది నిరుపేద విద్యార్థులను ఎంపిక చేశారు. వారికి రూ.1500 నగదుతో పాటు పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, పెన్నులు, స్టడీ మెటీరియల్‌ను ఫౌండేషన్ అధ్యక్షుడు పెనుగొండ శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోబుల్ ప్రిన్సిపల్ గోనుగుంట్ల వెంకటేశ్వర్లు, ఏఓ పయ్యావుల శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకుడు రాజీవ్‌గాంధీ, తుమ్మలచెరువు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఏవీ రత్నం పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

గురజాల, న్యూస్‌టుడే : గురజాల పట్టణానికి చెందిన జంపాని రామారావు (63) మంగళవారం గుంటూరు రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మాచర్ల- గుంటూరు వైపు వెళ్లే రైలు మాడుగుల అడ్డరోడ్డు వద్ద రైలు కింద ఇతను పడ్డాడు. కుటుంబ వివాదాల నడుమ మానసికంగా కుంగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని పలువురు చెపుతున్నారు. ఇటీవల తనను కుటుంబ సభ్యులు సరిగా చూసుకోవడంలేదని, తనను కొడుతున్నారని గురజాల పోలీసుస్టేషన్‌లో ఇతను ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. కూతుళ్లు అమెరికాలో ఉండగా మృతుని భార్య వారి వద్ద ఉంది. రామారావు కుమారుని వద్ద ఉంటున్నట్లు తెలిసింది. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి ఇంకా చేరుకోలేదు. పూర్తిస్థాయిలో శరీరం ఛిద్రమైంది.

గురజాల

ఎండు తెగులు నివారణకు చర్యలు

మోర్జంపాడు (మాచవరం), న్యూస్‌టుడే : 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మంగళవారం మోర్జంపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామానికి చెందిన రైతులతో కలిసి మిరప పొలాలు పరిశీలించారు. పైరులో ఎండుతెగులు గుర్తించి వాటి నివారణకు చర్యలు వివరించారు. కార్యక్రమంలో ఏవో కృష్ణయ్య, ఎంపీఈఓ హనుమంతురావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర సంచార పుస్తకాలయం ప్రారంభం



రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న సర్వేశ్వరరావు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని జీడీసీసీ బ్యాంకు డైరెక్టరు వడ్డవల్లి సర్వేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చల్లా గిరిబాబు, యలవర్తి హరిప్రసాద్, నెల్లూరి రాములు, వడ్డవల్లి కోటి, జమాల్, పుస్తకాలయం ప్రతినిధి సుధాకర్ పాల్గొన్నారు.

సేవాభావం అభినందనీయం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : కుమార్తె జ్ఞాపకార్థంగా సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలు చేయటం గొప్ప విషయమని సత్తెనపల్లి డీఎస్పీ వి.కాలేషావలి చెప్పారు.



మాట్లాడుతున్న భవనాసి యల్లారావు

మంగళవారం పట్టణంలోని జానపాడు రోడ్డులో శర్య సపోర్టు సంస్థ వ్యవస్థాపకులు తాళ్లూరి రాధాకృష్ణమూర్తి, రమాదేవి కుమార్తె ప్రథమ వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు, టవళ్లు అందజేశారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. పేదలకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నేత భవనాసి యల్లారావు, బి.కె.సుహాసిని, తాళ్లూరి రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ

కేసానపల్లి (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని కేసానపల్లి కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినులు జిల్లా స్థాయి ఆటల పోటీల్లో రాణించారు. జిల్లాలో ఉన్న 24 కస్తూర్బా బాలికల పాఠశాలల్లో చదివే వారికి ఇటీవల పిడుగురాళ్లలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. అందులో కేసానపల్లి బాలికలు ప్రతిభ చూపారు. 8, 9, 10 తరగతులు చదువుతున్న సౌందర్య, పావని, శిరీష వివిధ రకాల ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన ముగ్గురు అక్కడి నేతలు, అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. దాంతో మంగళవారం పాఠశాలలో వారిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఏఎ జ్యోతి, పీఈటీ మరియమ్మ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో విజేతలు

ముగ్గుల పోటీల పర్యవేక్షణ

పొందుగల (దాచేపల్లి), న్యూస్‌టుడే : మండలంలోని పొందుగలలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను మంగళవారం ఆర్డీఓ మురళి పరిశీలించారు. గ్రామంలో బాలికలు, విద్యార్థినులు, మహిళలు ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులను వేశారు. వాటిని పరిశీలించిన ఆర్డీఓ మురళి ఐసీడీఎస్ ప్రాజెక్టు దాచేపల్లి సెక్టార్ ఏసీడీపీఓ అనురాధ, పర్యవేక్షకురాలు కొత్త ఆదిలక్ష్మీ, మూడు ముగ్గులను ఎంపిక చేశారు.

మాట తప్పిన అధికారులు

★ గుంతలు పూడుస్తామని పని చేయరే

మోర్జంపాడు (మాచవరం), న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపాలెం- మోర్జంపాడు పంచాయతీరాజ్ రహదారి నిర్మించి ఏడాది గడిచిందో లేదో అప్పుడే గుంతలు పడ్డాయి. దాదాపు రూ.1.30 కోట్లతో నిర్మించిన ఈ రహదారి దెబ్బతినటంతో స్థానికుల నుంచి సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావటంతో అప్పట్లో ఆ శాఖ ప్రత్యేక ఏఈ వారం, పది రోజుల్లో గుత్తేదారుతో మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలా చెప్పి నెలలు గడుస్తున్నా ఆ ఊసే మరిచారు. 'అధికారుల మాటలు.. నీటిపై రాతలు' అనే సూక్తిని నిజం చేశారు. ఇప్పటికైనా గుంతలు పూడ్చాలని ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, రైతులు, కూలీలు కోరుతున్నారు. దీనిపై పీఆర్ ప్రత్యేక ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కచ్చితంగా 15 రోజుల్లో గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



రహదారిపై పడిన గుంతలు



బయటపడిన కంకర, చిప్స్

విద్యార్థులకు ఆటల పోటీలు

గామాలపాడు, ముత్యాలంపాడు, మాదినపాడు (దాచేపల్లి), న్యూస్‌టుడే : జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు ప్రారంభించారు. గామాలపాడు, ముత్యాలంపాడు గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలు, మాదినపాడులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల ఆటల, వ్యాసరచన పోటీలు పెట్టారు. విజేతలకు గ్రామసభల్లో నేతలు, అధికారుల నుంచి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తారు.





క్యారమ్స్, ఆటలాడుతున్న విద్యార్థులు

ఘనంగా పడిపూజ



కార్యక్రమంలో నేతలు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే : పట్టణ శివారులోని అయ్యప్పస్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామికి దివ్య పడిపూజ సోమవారం రాత్రి భక్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అఖండ దీపారాధనను వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి వెలిగించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్సీ టి.జి.వి.కృష్ణారెడ్డి, దేవస్థానం శాశ్వత ధర్మకర్త గుండా శ్రీనివాసరావు, దేవస్థానం కమిటీ అధ్యక్షుడు జూలకంటి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి, రేపాల శ్రీనివాసరావు, అంచూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కష్టాలు తప్పనున్నాయి..

కరాలపాడు (పిడుగురాళ్ల (గ్రామీణ), న్యూస్‌టుడే : ఎన్నో ఏళ్లుగా కరాలపాడు గ్రామ అంతర్గత రహదారులు గోతులమయంగా ఉన్నాయి. రహదారిపై ప్రయాణించాలంటే నరకయాతన తప్పదని గ్రామస్థులు అనేవారు. వర్షం వస్తే అడుగులోతు బురదమయంగా మారేది. దీంతో ఎట్టకేలకు స్పందించిన అధికారులు గ్రామంలో సీసీ రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో పనులు సాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో ఇవి నిర్మిస్తున్నారు.



కరాలపాడులో నిర్మిస్తున్న సీసీ రహదారి

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన



నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

దాచేపల్లి, న్యూస్‌టుడే : ధనుర్మాసంలో భాగంగా భక్తితత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంగళవారం పలువురు భక్తులు, మహిళలు దాచేపల్లి ప్రధాన వీధుల్లో నగర సంకీర్తన చేశారు. శ్రీరంగనాయకస్వామి ఆలయం నుంచి బయలుదేరిన వారంతా గ్రామ వీధుల్లో ప్రదర్శన చేశారు. తొలుత ఆలయంలో స్వామికి పూజలు చేశారు.

విద్యాజ్యోతి పుస్తకాల అందజేత

మాచవరం, న్యూస్‌టుడే : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మంగళవారం



పుస్తకాలతో విద్యార్థులు

'చంద్రన్న విద్యాజ్యోతి' స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమానికి సర్పంచి తాడిగిరి జయకుమారి, ఎంపీపీ కత్తి సరోజని, జడ్పీటీసీ సభ్యురాలు బాణావత్ లాలీబాయి ముఖ్య అతిథిగా విచ్చేసి వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి, ముక్కపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.

దాచేపల్లి : మండలంలోని తంగెడ, దాచేపల్లి, రామాపురం, మాదినపాడు, నారాయణపురం, పెదగార్లపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం జడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎడ్లూరి పిచ్చయ్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నంద్యాల ఆంజనేయులురెడ్డికి నివాళి

మాచవరం, న్యూస్‌టుడే : పిల్లుట్ల జి.వి.జి.కె.రెడ్డి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మాజీ సమితి అధ్యక్షుడు నంద్యాల ఆంజనేయులురెడ్డికి విద్యార్థులు ఆయన సమాధి వద్ద మంగళవారం నివాళి అర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా విద్యార్థులు పాఠశాల నుంచి ప్రదర్శనగా వెళ్లారు. ఆయన కుమారుడు నంద్యాల ధనుంజయరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీనివాసరెడ్డి, పీఈటీ నర్సిరెడ్డి సమాధికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు జోహార్లు పలుకుతూ నివాళి సమర్పించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమాలు

పిడుగురాళ్ల : జయలక్ష్మి, హలో : అశ్విని, 2 కంట్రీస్ : గంగామహల్, ఎంసీఏ : దాచేపల్లిలో... అలంకార్ ఎంసీఏ, హలో: తిరుమల, ఒక్కక్షణం : రామకృష్ణ ఆక్సిజన్ : గురజాలలో... సత్యనారాయణ ఐనాక్స్ 2 కంట్రీస్, ఎంసీఏ

నరసరావుపేట

104 సమాచారం

నరసరావుపేట పట్టణం: ఏరియా ప్రభుత్వ వైద్యశాల పరిధిలోని సంతగుడిపాడు, విప్పర్ల, కొత్తపల్లి, చాకలికుంట గ్రామాల్లో బుధవారం 104 వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ వైద్య, ఆరోగ్య అధికారిణి శ్యామలాదేవి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సిబ్బంది సేవలు అందిస్తారన్నారు.



టమాటాలు రూ.10, బంగాళాదుంప రూ.25, వంకాయ రూ.30, బీరకాయ రూ.30, పచ్చిమిర్చి రూ.30, దోసకాయ రూ.20, కాకరకాయ రూ.40, క్యాబేజీ రూ.40, దొండకాయ రూ.30, బెండకాయ రూ.40. పొట్లకాయ రూ.30, క్యారెట్ రూ.70, కీరదోస రూ.30. క్యాప్సికం రూ.80, చామదుంప రూ.40, గోరుచిక్కుళ్లు రూ.25, సొరకాయ రూ.20, మునగకాయ రూ.15.

విద్యార్థుల ప్రతిభకు స్లాష్

జనవరి 5నుంచి 8వరకూ పరీక్షలు

సామర్థ్యాల గుర్తింపునకు సర్వే



పాఠశాలలో విద్యార్థినలు

న్యూస్‌టుడే, రొంపిచర్ల

ఐదోతరగతి పూర్తయ్యే నాటికి కనీసం తెలుగు అక్షరాలు మొత్తం రాని పరిస్థితి. ఉన్నత పాఠశాలల్లో కనీసం తోటి విద్యార్థుల పేర్లను ఆంగ్లంలో రాయలేని పరిస్థితిలో చాలాచోట్ల బోధన కొనసాగుతోంది. ఉపాధ్యాయుల మొక్కుబడి పనితీరు కారణంగా తీసివేతలు, గుణకారం చేయటం రాని విద్యార్థులు నేటికి పాఠశాలల్లో అధిక సంఖ్యలో ఉన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం సడలుతోంది. పిల్లలను ప్రయివేటు విద్యాలయాలకు పంపిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి స్లాష్ పరీక్ష నిర్వహించనున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది. ఈ పరీక్షను ఏటా నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి అనుగుణంగా వాటిని పెంపొందించేలా ఉపాధ్యాయులకు ప్రభుత్వం శిక్షణ ఇవ్వనుంది.

★ జనవరి 5వతేదీ నుంచి 8వ తేదీ వరకు భాష, గణితం సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు నిర్వహించనున్నారు. 5న 4వతరగతికి, 6న 6వ తరగతికి, 8న 9వ తరగతి విద్యార్థులకు ఉదయం భాష, మధ్యాహ్నం గణితం సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు.

జిల్లాలో వంద పాఠశాలలు ఎంపిక

ప్రతి మండలం నుంచి సుమారు నాలుగు పాఠశాలల్లో ఈ పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వీటిని ఓఎమ్మార్ షీట్‌లతో నిర్వహిస్తారు. ఉపాధ్యాయులకు సంబంధం లేకుండా అంతా ఎన్యూమనేటర్లే ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఎంపిక చేసిన పాఠశాలలో ఇది జరగనుంది. జిల్లా వ్యాప్తంగా 100 పాఠశాలలను ఎంపిక చేశారు. 50 తెలుగు, 50 ఇంగ్లీషు మీడియం పాఠశాలలు ఉన్నాయి. ఇప్పటికే నరసరావుపేట నియోజక వర్గంలో ఐదు పాఠశాలలను ఎంపిక చేశారు. రొంపిచర్ల మండలంలో సెయింట్ ఫిలోమినాస్ పాఠశాలలో 4వతరగతి విద్యార్థులకు, నరసరావుపేట మండలంలోని నాలుగు పాఠశాలల్లో 4, 6, 9తరగతి విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించనున్నారు.

మూడు దశల్లో..

స్టేట్ లెవల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షలు జనవరి ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకూ మూడు దశల్లో నిర్వహించనున్నారు. ఈ పరీక్షను సీఆర్పీలు పక్క మండలానికి వెళ్లి పరిశీలించాల్సి ఉంది. అత్యంత పకడ్బందీగా ఈ పరీక్షలు జరపనున్నారు. పరీక్ష జవాబు పత్రాలను పరీక్ష అనంతరం ప్యాకెట్లు కట్టి సీల్ వేసి మండల విద్యావనరుల కేంద్రానికి తీసుకెళ్లి అప్పగించాల్సి ఉంటుంది.

ఈ పరీక్షతో విద్యార్థుల సామర్థ్యాలు తెలుస్తాయి. జిల్లాలో ఏ మండలంలో విద్యా బోధన ఎలా ఉందో, విద్యార్థుల సామర్థ్యాలు ఎలా ఉన్నాయో బహిర్గతమవుతాయి. దీంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల పని తీరు కూడా తెలుసుకోవచ్చు. పరీక్షను పక్కాగా నిర్వహించేందుకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుంది.

పకడ్బందీగా పరీక్ష



ఎంపిక చేసిన పాఠశాలల్లో అత్యంత పకడ్బందీగా పరీక్ష జరపనున్నాం. మండల కేంద్రాల నుంచి పరీక్ష పేపర్లను సీఆర్పీలు తీసుకెళ్లి నిర్వహించి మళ్లీ నిర్ణీత సమయానికి మండల వనరుల కేంద్రానికి చేర్పించాల్సి ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల సామర్థ్యాలు, ఉపాధ్యాయుల పనితీరు వెల్లడవుతోంది.

-బాబురెడ్డి, ఎంఈవో రొంపిచర్ల

పట్టణ కార్యదర్శిగా బుల్లెబ్బాయి



నియామకపత్రం అందజేస్తున్న జాన్‌పాల్ తదితరులు

నరసరావుపేట పట్టణం, న్యూస్‌టుడే: మాలమహానాడు పట్టణ కార్యదర్శిగా బుల్లెబ్బాయి నియమితులయ్యారు. అరండల్‌పేటలోని మాలమహానాడు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు జాన్‌పాల్ ఈ మేరకు నియామకపత్రం అందజేశారు. మండల ఉపాధ్యక్షునిగా బ్రహ్మయ్యను నియమించినట్లు జాన్‌పాల్ తెలిపారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవదానం, జయపాల్, ప్రసాద్, కోటిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానంపై అవగాహన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విజ్ఞానంపై అవగాహన కల్పించారు. సాతులూరులో నిర్వహిస్తున్న శిబిరంలో భాగంగా మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం చేపట్టారు. పలు అంశాలను తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.ఎస్.కె.ప్రసాదిని, పూర్ణయ్య, కళాశాల వ్యాయామ సంచాలకులు హనుమంతరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బాలబాలికలకు కంప్యూటర్ విజ్ఞానంపై అవగాహన కల్పన

నేడు మూడు గ్రామాల్లో జన్మభూమి

గ్రామీణ నరసరావుపేట, న్యూస్‌టుడే: ఈనెల 3వ తేదీ బుధవారం జొన్నలగడ్డ, లింగంగుంట్ల, అల్లూరివారిపాలెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో తహశీల్దార్, ఎంపీడీవో, ఈవోపీఆర్డీ బృందాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు.

కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు

నరసరావుపేటలీగల్, న్యూస్‌టుడే: కోటప్పకొండ రోడ్డులోని కోడెల శివప్రసాదరావు కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలని కోరుతూ కాలనీవాసులు గ్రామీణ ఎస్పీకి, సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు వినతి పత్రాలు అందజేసినట్లు కల్పన, సత్య, రమణ, కోటమ్మ తదితరులు తెలిపారు. కాలనీకి చెందిన అన్నపురెడ్డి శివయ్య అతని బంధువులు పట్టణంలో ఉంటూ కాలనీలో ఇళ్ల అద్దెకు తీసుకొని వ్యభిచారం చేయించడంతో పాటు బెట్టింగ్, పేకాట వంటివి నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శివయ్య కార్యాకలాపాలను కాలనీకి చెందిన మహిళ సావిత్రి ప్రశ్నించగా ఆమెపై దాడి చేశారని తెలిపారు. సావిత్రి కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేస్తే వికలాంగురాలని కూడా చూడకుండా ఆమెపై దాడి చేశారన్నారు.

సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి



మాట్లాడుతున్న ఏడీఏ గణేష్‌బాబు

దొండపాడు (గ్రామీణ నరసరావుపేట), న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ ఏడీఏ గణేష్‌బాబు అన్నారు. దొండపాడులో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకంతో భూములు నిస్సారమవుతున్నాయన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రాయితీపై విత్తనాలను, యంత్ర పరికరాలను అందజేస్తుందని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. ఎన్నార్జీఎస్ ఏపీవో ప్రసాద్ మాట్లాడుతూ వలసలు నివారించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. వెలుగు ఏపీవో రామాంజనేయులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకు లింకేజీ, వడ్డీలేని రుణాలను అందజేస్తున్నామన్నారు. పెదరెడ్డిపాలెంలో ఈవోపీఆర్డీ శివసుబ్రహ్మణ్యం బృందం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈ రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాచి పట్టినా పట్టించుకోరా!

నరసరావుపేటలీగల్, న్యూస్‌టుడే: వేలాది ఎకరాల పంటలకు, నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణాలకు సాగునీరు అందించే చిలకలూరిపేట మేజరు కాలువ పరిస్థితి దయనీయంగా మారింది. నీటి సంఘాల నేతలుగానీ, అధికార యంత్రాంగం గాని స్పందించని కారణంగా కాలువలో పలుచోట్ల పాచి పట్టి పైకి తేలుతూ కనిపిస్తోంది. పాచికింద పారుతున్న నీరే అటు పంటలకు, చిలకలూరిపేట పట్టణ ప్రజలకు తాగునీటి కింద సరఫరా చేస్తున్నారు. అధికార యంత్రాంగం తక్షణం స్పందించి కాలువలో పాచి మొత్తం తీయించాలని ప్రజలు కోరుతున్నారు.



పెట్లూరివారి పాలెం వద్ద కాలువలో పాచి

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ



ఆరేపల్లిలో చంద్రన్న సంక్రాంతి కానుక అందజేసిన కనకదుర్గ

ఆరేపల్లి (రొంపిచర్ల): పేదలు పండుగ ఘనంగా జరుపుకోవడానికి చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్నట్లు తెలుగు మహిళ అధ్యక్షురాలు కనకదుర్గ అన్నారు. మండల పరిధిలోని ఆరేపల్లిలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్డుదారులకు కానుకలను అందించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు కార్డుదారులకు కానుకలను పంపిణీ చేశారు.

రేపల్లె

క్రీడాకారుల్ని ప్రోత్సహించాలి

రేపల్లె, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ క్రీడాకారుల్ని ప్రోత్సహించాలని పరిటాల యువసేన ప్రతినిధి దండమూడి ధరణికుమార్ అన్నారు. స్థానిక పురపాలిక పాత కార్యాలయం వద్ద క్రీడాప్రాంగణంలో నిర్వహించిన పోటీలో విజేతలు నికిల్, ప్రభు, అజయ్, టి.హర్షలకు మంగళవారం బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాగంటి సాంబశివరావు, శిక్షకుడు చైతన్య, పరిటాల యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగిపై అవినీతి వదంతులు

రేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉద్యోగి అవినీతికి పాల్పడినట్లు వదంతులు గుప్పుమన్నాయి. సదరు ఉద్యోగి దాదాపు రూ.15లక్షలు ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు అందుకు అతడ్ని విధుల నుంచి తొలగించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సబ్‌రిజిస్ట్రార్ అధికారి డి.భాస్కరరావు మంగళవారం మాట్లాడుతూ కార్యాలయంలోని ఒక ఉద్యోగి కక్షిదారులు ఇచ్చిన చెక్కులను జమ చేయటంలో మూడు నాలుగు రోజులు ఆలస్యం చేశాడని అందుకు అతన్ని మందలించామని, అంతకు మించి ఎలాంటి చర్యలూ లేవని చెప్పారు.

సంక్షేమ ఫలాలు అందరికీ చేరాలి

అట్టహాసంగా మొదలైన జన్మభూమి గ్రామ సభలు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

పల్లపట్ల (నిజాంపట్నం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ చేరాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 'జన్మభూమి-మాఊరు' నిర్వహిస్తుందని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం పల్లపట్లలో గ్రామ సభ జరిగింది. సర్పంచి మట్లపూడి ద్వారయ్య అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నా.. పేదల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. స్వచ్ఛాంధ్ర సాధనకు నూటికి నూరుశాతం మరుగుదొడ్లు ఉండాలనే లక్ష్యంతో పనులు పూర్తి చేయించారన్నారు. రేపల్లె నియోజకవర్గం గతంలో కంటే బాగా అభివృద్ధి చెందిందని, మిగిలిన సమస్యలు రాబోయే రోజుల్లో పరిష్కరిస్తానన్నారు. అనంతరం పొదుపు మహిళా గ్రూపులకు రూ.1.5 కోట్ల రుణాల చెక్కును పంపిణీ చేశారు. పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కూచినపూడి వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి 40 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. పల్లపట్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు జరిగాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హోంగార్డు ఐజీ కేటీ ఉజ్వల్, బాపట్ల డీఎస్పీ గంగాధరం, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ధనుంజయ, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహశీల్దారు అబ్దుల్‌వాహెద్, ఎంపీడీవో పృథ్వీరాజు, సీడీపీవో అరుణ, సీఐ వీరాంజనేయులు, ఎస్సై సోమేశ్వరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నడింపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: 'జన్మభూమి- మా ఊరు'లో భాగంగా మంగళవారం నడింపల్లిలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి టి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచి గోగినేని వసుధ అధ్యక్షత వహించిన గ్రామ సభలో అధికారులు తమ శాఖల పనితీరు వివరించారు. గ్రామంలోని 64 పొదుపు సంఘాలుండగా వారికి గతేడాది రూ.2.40కోట్ల బ్యాంక్ లింకేజీ అందించామని వెలుగు ఏపీఎం గోపీ తెలిపారు. గ్రామంలో 17 మంది నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే వారిలో ఏడుగురికి కార్డులు మంజూరు కాగా, వాటిని పంపిణీ చేశామని తహశీల్దార్ ఎ.శేషుకుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. ఉదయం పశువైద్య శిబిరాన్ని కనగాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కంప్యూటర్లతో ఆన్‌లైన్ ఫిర్యాదు కేంద్రాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పల శ్వేత, ఏవో వేణుగోపాల్, ఎంఈవో ఆంజనేయులు, అధికారులు సువర్చల, బాషా, నేతలు ఎమ్మార్కే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న అధికారులు: నడింపల్లిలో జన్మభూమి కార్యక్రమం సజావుగా సాగుతుందో..లేదో అనే అనుమానాల నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే సత్యప్రసాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఎంపీపీలతో, ప్రత్యేకాధికారులతో రేపల్లెలో సమావేశమయ్యారు. ఉదయం 8.30గంటల నుంచే వారందరితో ఆయన సమీక్ష నిర్వహించారు. దీంతో సభ వద్దకు చేరినవారు రేపల్లెలో ఏం జరుగుతోందని వాకబు చేశారు. 11 గంటలకు సభకు చేరుకున్న అధికారులు కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై అనగాని ఆగ్రహం వ్యక్తం చేశారని, శిలాఫలకాన్ని కూల్చివేసిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు నేతలు సభ వద్ద చర్చించుకొన్నారు.

తొలి రేజే మమ అనిపించిన అధికారులు

చెరుకుపల్లి మండలంలోని కుంచాలవారిపాలెంలో 5వ విడత 'జన్మభూమి-మా ఊరు' ఎంపీడీవో షేక్ మహబూబ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు పిట్టు శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పింఛన్ల కోసం వచ్చిన వృద్ధులు, అధికారులు, డ్వాక్రా మహిళలు, తెదేపా నేతలు మాత్రమే ఉన్నారు. సభ వద్ద 100 కుర్చీలు వేస్తే కనీసం 30 మంది కూడా లేకపోవడం, ఉన్న వృద్ధులు కూడా తమకు పింఛన్ ఇవ్వడం లేదని, ఇస్తే ఇళ్లకు వెళ్లతామంటూ గొడవ చేయడంతో సిబ్బంది వారికి ఫించన్ ఇవ్వడం ప్రారంభించారు. సభలో కనీసం 300 మందికి తగ్గకుండా ఉండాలని సీఎం చెప్పినా అది అమలు కాలేదు. నడింపల్లిలో 400మంది పాల్గొంటే, కుంచాలవారిపాలెంలో వందలోపు స్థానికులు పాల్గొన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకొందాం

రేపల్లె, న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరులో భాగంగా మన ప్రాంత అభివృద్ధికి అందరూ సహకరించాలని పురపాలిక ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఒకటి, రెండు, మూడు వార్డుల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేరవేసేందుకు, వారి సమస్యలు తెలుసుకొనేందుకు ఇది చక్కటి వేదికని ఆయన తెలిపారు. పేదలందరికీ పక్కా గృహ సదుపాయం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నూరు శాతం రాయితీతో రుణాలందించనున్నాయని తెలిపారు. అర్హులు దీన్ని వినియోగించుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పురపాలిక ఉపాధ్యక్షుడు తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. పురపాలిక కమిషనర్ చంద్రన్న బీమా ఆవశ్యకతను తెలిపారు. పలు శాఖల అధికారులు ప్రసంగించారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, బాధితులకు చంద్రన్నబీమా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు డొక్కు వీరయ్య, తాడిబోయిన ఆశీర్వాదం, దేవగిరి రంగారావు, డీఈఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అద్దంకివారిపాలెం(నగరం), న్యూస్‌టుడే: నగరం మండల పరిధిలోని అద్దంకివారిపాలెంలో జన్మభూమి.. మా ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే అనగాని పాల్గొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్, రేషన్ కార్డులు తదితర సమస్యలపై 30 అర్జీలు స్వీకరించారు. అనంతరం ప్రత్యేక అధికారి ఉజ్వల్ మాట్లాడుతూ ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపేందుకు ఈ కార్యక్రమం మంచి వేదిక అని ప్రజలు పూర్తిస్థాయిలో దీన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ విచారపు వీరయ్య, జడ్పీటీసీ మేకా శివరామకృష్ణ, ఎపీడీవో గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె మండలంలో 146 అర్జీలు

మోళ్లగుంట (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరును నిర్వహిస్తోందని జడ్పీటీసీ సభ్యుడు కాగితాల సుబ్బారావు అన్నారు. మండలంలోని మోళ్లగుంట, గంగడిపాలెం, కామరాజుగడ్డనార్త్ గ్రామాల్లో మంగళవారం 'జన్మభూమి- మా ఊరు' జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలా వినియోగించుకోవాలో అధికారులు వివరించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డు, నివేశన స్థలం, పింఛను మంజూరు చేయాలని పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మోళ్లగుంటలో 94, గంగడిపాలెం 37, కామరాజుగడ్డనార్త్‌లో 15 చొప్పున గ్రామస్థులు అర్జీలు అందజేశారు. సర్పంచులు వడ్డి రాజారావు, వెంకటేశ్వరరావు, తహశీల్దారు రమణకుమారి, ఎంపీడీవో శోభారాణి, హేండ్‌లూమ్స్ ఏడీ సాయిప్రసాద్, ఈవోపీఆర్డీ శివ శంకరరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నడింపల్లిలో మాట్లాడుతున్న తహశీల్దార్ శేషుకుమార్



కుంచాలవారిపాలెంలో ఖాళీగా కుర్చీలు



మాట్లాడుతున్న పురపాలిక ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాన్యవారిపాలెం (నగరం), న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి తెదేపా ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాన్యంవారిపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలోని అనగాని రంగారావు ఎస్టీ కాలనీలో రూ.29లక్షలతో నిర్మిస్తున్న రోడ్డుకు, ఎన్‌టీఆర్ గృహనిర్మాణ పథకం కింద నిర్మించనున్న 33 గృహాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ విచారపు వీరయ్య, జడ్పీటీసీ మేకా శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



చంద్రన్న సంక్రాంతి కానుక అందిస్తున్న సర్పంచి

బావాజీపాలెం (నిజాంపట్నం), న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం పని చేస్తోందని బావాజీపాలెం సర్పంచి మహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ జరిగింది. దీనిలో సర్పంచి పాల్గొని మాట్లాడుతూ పేదల కోసమే చంద్రన్న కానుకలు అందిస్తున్నారన్నారు. పంచాయతీలో 600 మందికి చంద్రన్న కానుకలు కేటాయించారన్నారు. కార్యక్రమంలో నూరుద్దీన్, దాదాపీర్, యూనస్, ఇబ్రహీం గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రాజోలు (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: చెరుకుపల్లి మండలంలోని రాజోలు పడమటిపాలెంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ జరిగింది. మంగళవారం గ్రామంలోని చౌక ధరల దుకాణం వద్ద సర్పంచి తుళ్లూరి శివవెంకట రామారావు లబ్ధిదారులకు కానుకల సంచులను అందించారు. ప్రతి ఒక్కరు పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వీటిని అందిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధికి కష్టపడుతున్న ఆయనను అందరు దీవించాలని కోరారు. కార్యక్రమంలో చౌక ధరల దుకాణదారుడు కొమ్మూరి కృష్ణమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

రాజోలు గ్రామానికి చెందిన కట్టుపల్లి నాగేంద్రమ్మ(56) సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. మరణానంతరం ఆమెకు బీమా వర్తించడంతో మంగళవారం మట్టిఖర్చులకు నగదును అందించారు. సర్పంచి తుళ్లూరి శివవెంకట రామారావు, బీమా మిత్ర మండె మాణిక్యమ్మ మృతురాలి భర్త నాగేశ్వరావుకు రూ.5వేలను అందించారు.

పొన్నపల్లిలో 5న కల్యాణోత్సవం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం, సమరసత సేవాఫౌండేషన్లు సంయుక్తంగా పొన్నపల్లి ఎస్టీకాలనీలో రామాలయం నిర్మించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 5న తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే శ్రీనివాస కల్యాణం మహోత్సవం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ధర్మప్రచారక్ ఉప్పు సాంబశివరావు తెలిపారు.

నేడు హారిస్‌పేటలో గ్రామ సభ

హారిస్‌పేట (నిజాంపట్నం), న్యూస్‌టుడే: మండలంలో బుధవారం ఉదయం హారిస్‌పేటలో జన్మభూమి మా ఊరు గ్రామ సభ జరుగుతుందని ఎంపీడీవో పృథ్వీరాజు తెలిపారు. మధ్యాహ్నం గుర్నాధనగర్‌లో గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు సమస్యలపై అర్జీలు సమర్పించి పరిష్కరించుకోవాలన్నారు.

రేపల్లె

బ్రిడ్జి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ఐటీఐలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్ బ్రిడ్జి కోర్సులో ప్రవేశానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌సీ హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వివరాలకు నిజాంపట్నం, తెనాలి ఐటీఐ కళాశాల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ కేంద్రం.. సాంకేతిక పథం

కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే

ఏ పనినైనా సులభంగా చేయడానికి, దానిలో పారదర్శకత కోసం ప్రభుత్వం అనేక శాఖల్లో సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్ ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులు, పథకాల అమలు తీరును సీఎం చంద్రబాబు తన కోర్ డ్యాష్ బోర్డు నుంచే పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాల్లో స్మార్ట్ ఫోన్ల వాడకం జరుగుతోంది. నేడు అంగన్‌వాడీలకు వీటిని అందించనున్నారు. మాతా శిశు సంక్షేమ విభాగంలో పారదర్శకత తీసుకొచ్చేందుకు త్వరలో అంగన్‌వాడీలకు స్మార్ట్ ఫోన్లను అందించనున్నారు. ఇక నుంచి ఈ కేంద్రాల్లో జరిగే అన్ని పనులు ఆన్‌లైన్ కానున్నాయి. అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లను అందించి వారితో ఇంటింటి సర్వే చేయించాలని. . అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే ఈ ఫోన్లు ఐసీడీఎస్ కేంద్రాలకు చేరాయి. వీటి వినియోగంపై త్వరలో శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఆ తరువాత ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. ప్రతి కుటుంబంలోని గర్భిణులు, బాలింతలు, శిశువుల సమగ్ర సమాచారాన్ని సేకరించనున్నారు. దీని ద్వారా మాతా శిశు మరణాల రేటును బాగా తగ్గించడం, గర్భిణులు, పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేస్తున్నదీ లేనిది ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి వీలు కలుగుతుంది.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి కొలతను సేకరిస్తున్న సిబ్బంది (దాచిన చిత్రం)

ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో..

ప్రభుత్వం ఈ స్మార్ట్ ఫోన్లకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తోంది. 'కామన్ అప్లికేషన్' సాఫ్ట్‌వేర్‌తో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రభుత్వం మాతా శిశు సంరక్షణను ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. మాతా శిశు మరణాలను బాగా తగ్గించాలనే ధ్యేయంగా పలు కార్యక్రమాలకు రూపకల్పన చేస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా ఇప్పుడు అంగన్‌వాడీలకు సాంకేతికతను విస్తరించడం జరుగుతోంది.

జిల్లాలో ఇలా..

జిల్లాలో మొత్తం 4,464 వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు. వీరంతా తమ కేంద్రాల ద్వారా నిత్యం పలు కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ కేంద్రాల పరిశీలనంతా సంబంధిత అధికారుల పర్యవేక్షణలోనే కొనసాగింది. దీంతో అంగన్‌వాడీల సేవలతో పాటు, వారు మాతాశిశు సంరక్షణకు తీసుకుంటున్న చర్యలన్నీ మొక్కుబడిగానే సాగుతున్నాయి. ఇప్పుడు వీటిలోనూ పారదర్శకతకు తోడు జవాబుదారీతనాన్ని పెంచేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. ఇప్పటికే పలు ప్రభుత్వ సంస్థల్లో ఇది పక్కాగా అమలవుతోంది. ఇక నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు స్మార్ట్‌ఫోన్‌తో అందరికీ అందుబాటులోకి రావడం ద్వారా వారి సేవల్లో పారదర్శకత పెరిగే అవకాశముంది.

అంతా ఆన్‌లైన్..

ఇప్పటి వరకు గర్భిణుల వివరాలను, వారి ఆరోగ్య స్థితిగతులను ఆరోగ్య కార్యకర్తలు ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్ చేస్తున్నారు. నెలలు నిండిన తరువాత ప్రసవానికి దగ్గరుండి సేవలు అందించేందుకు ఉన్నతాధికారులకు ఆన్‌లైన్ సమాచారం ఎంతో ఉపయోగపడుతోంది. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో..ట్యాబ్‌ల ద్వారా తెలుసుకునే వీలుంది. గర్భిణులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం, పాలు, గుడ్లు అందుతున్నాయో లేదో ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ఏరోజుకారోజు కేంద్రంలో ఎంత మంది హాజరయ్యారో వెంటనే తెలుస్తుంది. ఆటపాటలతో కూడిన బోధన ఎలా సాగుతుందో ఉన్నతాధికారులు పరిశీలించవచ్చు. కేంద్రాల్లో ఉన్న ఇబ్బందులను దృశ్య శ్రవణం ద్వారా పరిశీలించవచ్చు. పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించడం తేలికవుతుంది. కేంద్రానికి వచ్చే వారి ఆరోగ్య స్థితి ఆరోగ్య కార్యకర్తలకు తెలుస్తుంది కాబట్టి, వారు కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించే వీలుంటుంది. అధికారుల పర్యవేక్షణ ఉంటుంది కాబట్టి సిబ్బంది కూడా కచ్చితంగా పనిచేస్తారు. తద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ జవాబుదారీతనం పెరుగుతుంది.

జనవరిలో శిక్షణ తరగతులుంటాయి



అంగన్‌వాడీ కేంద్రాలకు ట్యాబ్‌లను అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జనవరి తొలివారంలో గుంటూరులోనే కార్యకర్తలకు ట్యాబ్‌లు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై శిక్షణ తరగతులను నిర్వహిస్తాం. 4,400లకు పైగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ట్యాబ్‌లను ఇవ్వనున్నాం. అన్ని కేంద్రాలు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. ట్యాబ్‌ల వలన ఎంతో ప్రయోజనం ఉంది. సమాచారం త్వరగా పొందేందుకు ఉపయోగపడుతుంది. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు, ఇబ్బందులను అధిగమించేందుకు దోహదపడతాయి.

-సుఖజీవన్ బాబు, పీడీ, ఐసీడీఎస్ ప్రాజెక్టు, గుంటూరు

సీపీఎస్ రద్దుకు సహకరించాలి

అద్దంకివారిపాలెం (నగరం), న్యూస్‌టుడే: సీపీఎస్ రద్దుకు తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందనే నమ్మకం తమకు ఉందని సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం అద్దంకివారిపాలెంలో నిర్వహించిన 'జన్మభూమి..మన ఊరు'లో ఎంమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌కు సీపీఎస్ రద్దు కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ సీపీఎస్ అంశంపై అనగాని సానుకూలంగా స్పందించారని, ఆయన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతారనే పూర్తి విశ్వాసం తమకు ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాల కోటేశ్వరరావు, నాయకులు బుష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెదమట్లపూడి (నగరం), న్యూస్‌టుడే: ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు మంజూరు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఇమాముద్దీన్ ఖాదరీ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం పెదమట్లపూడి ఎయిడెడ్ పాఠశాలలో ఎస్‌టీయూ దైనందిని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఎస్‌టీయూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి యేసురత్నం, గౌరవాధ్యక్షుడు పి.శివరామకృష్ణ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపల్లెలో నేటి నుంచి చేనేత వస్త్ర ప్రదర్శన

రేపల్లె, న్యూస్‌టుడే: స్వయంకృషి అఖిల భారత చేనేత హస్తకళాకారుల ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ మైనేని సీతారామయ్య కల్యాణ మండపంలో ఈ నెల మూడో తేదీ నుంచి 13వ తేదీ వరకూ చేనేత హస్తకళా మేళా, వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాల అందజేత

పేటేరు (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు సరఫరా చేసిన చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాన్ని మంగళవారం మండలంలోని పేటేరు, లంకెవానిదిబ్బ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేశారు. మండల ఉపాధ్యక్షుడు కొపనాతి రాజశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు కాగితాల సుబ్బారావు, సర్పంచి గోలి నాంచారమ్మ, ప్రధానోపాధ్యాయులు ప్రభుకుమార్, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం



పుస్తకాలను అందిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: పది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా సాధన చేయాలని జడ్పీటీసీ సభ్యుడు పిట్టు శ్రీనివాసరెడ్డి విద్యార్థులను కోరారు. గుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జడ్పీ నిధులతో అందించే పుస్తక మెటీరియల్‌ను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జడ్పీ పాఠశాలలు గతేడాది 98.65శాతం ఉత్తీర్ణత సాధించడంతో జిల్లాలో చెరుకుపల్లి మండలం ముందంజలో ఉందన్నారు. ఇచ్చిన మెటీరియల్‌ను ఉపయోగించుకొని ఈ ఏడాది ప్రతి విద్యార్థి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ దుండి శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం పులి లాజర్, నేతలు గుర్రం వెంకటేశ్వర్రావు, అలుమోలు శ్రీనివాసరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు వాకా ధర్మారావు, ఉపాధ్యాయులు లచ్చి శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వరెడ్డి, వై.నాంచరయ్య, మల్లికార్జునరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కార్యక్రమాలు

రేపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాభారతి వారిచే రాష్ట్ర సేవికా సమితి ప్రాంత కార్యవాహిక ఆధ్వర్యంలో.. స్థానిక రైలుపేట శ్రీరామకృష్ణ విద్యానిలయంలో మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించిన ఆయా కార్యక్రమాల్లో రామకృష్ణ విద్యానికేతన్‌తో పాటు భాష్యం, శ్రీచైతన్య, రామకృష్ణపబ్లిక్ స్కూల్, వివేకానంద విద్యావిహార్, ఓరియంటల్ పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. పలువురు విద్యార్థులు భగవద్గీతా శ్లోకాలను శ్రావ్యంగా వల్లించారు. సేవా సమితి సభ్యులు జె సోమేశ్వరి, కొత్తపల్లి పద్మలత, రజనికుమారి, కోటేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని భట్టిప్రోలు రమాదేవి, కమిటీ అధ్యక్షుడు ప్రభల సుబ్రహ్మణ్యం, సభ్యులు మంజుల, కె లక్ష్మీనారాయణ, వాసవీక్లబ్ మైత్రీకపుల్స్ సభ్యులు ఆలపాటి శివశంకర్, ఏవి శ్రీనివాసరావు, టి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

కలుపు నివారణతోనే అధిక దిగుబడి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: కలుపు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే వేరుశెనగలో మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి వి.వేణుగోపాల్ సూచించారు. వేరుశెనగ విత్తనం వేయక ముందుగానీ లేదా విత్తనం వేసిన 48 గంటల్లోపు గానీ ఒక లీటరు పెండిమిథాలిన్ మందును 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారీ చేస్తే కలుపు మొక్కలు మొలవకుండా నివారించుకోవచ్చన్నారు. విత్తనం వేసిన 20-25 రోజులదశలో అంతరకృషి చేసి కలుపు మొక్కలను ఏరివేయాలన్నారు. 30 రోజులదశ దాటిన తరువాత కలుపు నివారణకు అంతరకృషి చేయరాదన్నారు. అలాచేస్తే ఊడలు దెబ్బతిని దిగుబడి తగ్గుతుందన్నారు. కలుపు నివారణకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని ఆయన కోరారు.

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	ఫోన్లు	డెలివరీ రన్నింగ్
హెచ్‌పీ	272191, 275191	29-12-2017
భారత్	273500, 273600	29-12-2017

సినిమాలు

సురేష్‌- 2 కంట్రీస్
అరుణ- ఒక్కక్షణం **కీర్తి-** హలో
వెంకటేశ్వర- ఎంసీఏ
(మిడిల్ క్లాస్ అబ్బాయ్)

వినుకొండ

కూరగాయల ధరలు(నిన్నటివి)

టమోటా రూ.10, మిర్చి రూ.40, బెండకాయ రూ.30, దొండకాయ రూ.30, దోసకాయ రూ.20, గోరుచిక్కుడు రూ.30, క్యాబేజీ రూ.40, క్యారెట్ రూ.60, బంగాళాదుంప రూ.20, వంకాయ రూ.40, బీరకాయ రూ.40, సొరకాయ రూ.20, కాకరకాయ రూ.40.

చంద్రన్న బీమా యోజన ఉపకార వేతనాలు పంపిణీ

నియోజకవర్గంలో రూ.1.09కోట్లు కేటాయింపు

శావల్యాపురం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లో భాగస్వాములైన మహిళల పిల్లలను చదవుకు ప్రోత్సహకరంగా ఉపకార వేతనాలు ఇవ్వటానికి ప్రభుత్వం అభయహస్తం, ఆమ్‌ఆద్మీ పథకాలను చేపట్టింది. సంఘాల్లో సభ్యులైన మహిళలు ఆమ్‌ఆద్మీ, అభయహస్తం పథకంలో సభ్యులుగా ఉన్న వారి పిల్లలు చదువుకొంటున్న వారికి ఉపకార వేతనం ఇస్తోంది. 9, 10, ఇంటర్, ఐటీఐ వంటి కోర్సులు చదువుతున్న వారు ఇందుకు అర్హులు. ప్రస్తుతం మంగళవారం నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నారు. అయితే గతంలో ఆమ్‌ఆద్మీ, అభయహస్తం పథకం కింద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేసేవారు. ఇప్పుడు అలా కాకుండా చంద్రన్న బీమా యోజన పథకం కింద వేతనాలు పంపిణీ చేస్తున్నారు.

నియోజకవర్గం మొత్తం మీద 3500 మహిళ సంఘాలు ఉండగా, 36200 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో 9099 మంది విద్యార్థులకు రూ.1.09 కోట్లు ఉపకార వేతనం నిధులు విడుదల చేశారు. ఇటీవల ప్రభుత్వం ప్రజా సాధికార సర్వే చేపట్టింది. సర్వే అనుసరించి దస్త్రాలలో నమోదైన కుటుంబాల ఆధారంగా అర్హులైన వారిని గుర్తించి మొత్తం చంద్రన్న బీమాలో విలీనం చేశారు. ఒక్కొక్క విద్యార్థికి రూ.1200 చొప్పున నిధులు విడుదల చేశారు. ఇవి నేరుగా విద్యార్థి బ్యాంకు ఖాతాకు జమచేయడం కూడా జరిగింది. అయితే ఇందుకు సంబంధించి ప్రభుత్వం ద్వారా పత్రాన్ని అందచేస్తున్నారు. గతంలో ఉపకార వేతనం కింద అందచేసే మొత్తాన్ని గ్రామాల్లోని సంఘాలకు చెందిన సిబ్బందితో పంపిణీ చేస్తుండడంతో
అవకతవకలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం, ఉన్నతాధికారులు నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాకు జమచేస్తున్నారు. దీనివల్ల పంపిణీలో అక్రమాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారని వెలుగు అధికారులు పేర్కొన్నారు.




ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నియోజకవర్గంలోని పరిస్థితి

వినుకొండ మండలంలో 1915 మందికి, శావల్యాపురం 1364, బొల్లాపల్లి 2212, ఈపూరు 1616, నూజండ్ల 1992, మందికి ఉపకార వేతనాలు పొందడానికి అర్హత సాధించారు.

చదువుకు వినియోగించుకుంటా..



ప్రస్తుతం చంద్రన్న బీమా యోజన పథకం కింద అందచేస్తున్న ఉపకార వేతనాన్ని చదువుకోవడానికి వినియోగించుకుంటా. ఈ మొత్తంతో విద్యకు అవసరమైన పుస్తకాలు, ప్రాజెక్టు నమూనాల తయారీ, ఇతర సామగ్రి కొనుగోలు చేసుకుని సద్వినియోగం చేసుకుంటా.

–కొర్రపాటి ధనుంజయ్, పదో తరగతి విద్యార్థి

చదువుకు ఉపయోగిస్తా..



ఉపకార వేతనాల మొత్తాన్ని కుటుంబ అవసరాలతోపాటు చదువు కోవడానికి ఉపయోగించుకుంటా. పుస్తకాలు, నోటు పుస్తకాలతోపాటు, పెన్నులు తదితర వస్తువులను కొనుగోలు చేస్తా.

–పావులూరి రేవంత్, వేల్పూరు, విద్యార్థి

పత్రాలను అందజేస్తున్నాం



ప్రస్తుతం నిర్వహిస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని అర్హత సాధించిన విద్యార్థులకు చంద్రన్నబీమా యోజన కింద ఉపకార వేతనాలకు సంబంధించిన పత్రాలను అందజేస్తున్నాం. నియోజకవర్గం మొత్తంలో 9099 మందికి రూ.1.09 కోట్లు మేర లబ్ధి చేకూరింది.

–కె.హనుమానాయక్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వినుకొండ

పరివర్తనతోనే జీవితం మాధుర్యం

వినుకొండ, న్యూస్‌టుడే: తప్పు చేయడం నేరమైనా తర్వాత పరివర్తన చెందడం ద్వారా మనిషి జీవితం మాధుర్యం అవుతుందని న్యాయమూర్తి అంబటి ఓంకార్ చెప్పారు. ఉపకారాగారం(సబ్‌జైలు)లో మంగళవారం ఆయన నూతన సంవత్సరం సందర్భంగా కేకు కోసి ఖైదీలతో కొద్దిసేపు గడిపారు. కారాగారంలో ఉన్నంత కాలం పశ్చాత్తాపం వ్యక్తం చేసి తర్వాత మళ్లీ నేరం చేయడం వల్ల మనిషి జన్మకు అర్థం ఉండదని చెప్పారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇతరులకు హాని తలపెట్టకుండా ఉన్నంతలో గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. కొత్త ఏడాదిలోనైనా ఆత్మపరిశీలన చేసుకుని సంఘ కట్టుబాట్లకు బద్ధులుగా ఉండాలని కోరారు. చట్టాన్ని గౌరవిస్తూ న్యాయబద్ధమైన జీవితం గడపాలని సూచించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు న్యాయవాదులు జి.సురేష్, అమర్‌బాబు, ఎస్‌కేఎండీ ఖాశిం, హరిప్రసాద్, అశోక్‌బాబు, సీహెచ్ బ్రహ్మాం తదితరులు ఉన్నారు.

రేపు నూజండ్ల రామయోగిస్వామి తిరునాళ్ల

నూజండ్ల, న్యూస్‌టుడే: రామయోగి స్వామి తిరునాళ్ల నూజండ్లలో ఈనెల 4న జరగనుంది. స్వామి వారికి తిరునాళ్ల రోజు 108 బిందెల నీళ్లు, పంచామృతాలతో గ్రామంలో నాలుగు దిక్కుల ప్రతిష్ఠించిన పాదులకు అభిషేకాలు చేస్తారు. తిరునాళ్ల రోజు రాత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు, పల్లకిసేవలు, ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.



రామయోగిస్వామి

బాధ్యతలు స్వీకరించిన ఎన్నెస్పీ ఈఈ

వినుకొండ, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ సిఫ్ట్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజినీరు(ఈఈ) వై.శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. నందికొట్కూరు సీఏ సబ్ డివిజన్‌లో డీఈఈగా పనిచేస్తూ పదోన్నతిపై వినుకొండకు వచ్చారు. ఈ స్థానంలో పనిచేసిన వాసంతి నరసరావుపేటకు బదిలీ అయ్యారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులో పనిచేయడం ఇదే ప్రథమమని శ్రీహరి చెప్పారు.



వై.శ్రీహరి

విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది ఉపాధ్యాయులే

ఈపూరు, న్యూస్‌టుడే: విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ అన్నారు. యూటీఎఫ్ కొత్త సంవత్సర కాలమానిని మంగళవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యూటీఎఫ్ విడుదల చేసిన డైరీ, జీవోల పుస్తకం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు రాపర్ల జగ్గారావు, యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి వీరాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ జి.నాగరాజు, వేళాంగిణి మేరీ, లింగారావు, నాగరాజు, వీవీ పద్మావతి, గోవిందునాయక్, నారాయణ, వెంకట్రావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తదితరులు

లారీ ఢీకొని యువకుడికి గాయాలు

ఎ.కొత్తపాలెం (వినుకొండపట్టణం), న్యూస్‌టుడే: లారీ ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని ఎ.కొత్తపాలెం వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలోని బుడ్డపల్లికి చెందిన టి.గోపి ద్విచక్ర వాహనంపై పట్టణానికి వస్తుండగా గ్రామం వద్ద అతన్ని లారీ ఢీకొట్టింది. గాయపడిన గోపీని చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు.

చేపల చెరువులకు సాగర్ నీరు తరలింపు

ఈపూరు: రబీ పైర్లను కాపాడటానికి సాగర్ కాల్వలకు నీళ్లు విడుదల చేస్తుంటే కొంతమంది అక్రమంగా చేపల చెరువులు నింపుకుంటున్నారు. ఇనుమెళ్ల మేజరుకాల్వ ద్వారా అనేక చేపల చెరువులకు అక్రమంగా నీళ్లు తరలి వెళుతున్నాయి. కాల్వ ఎగువన అక్రమంగా తూములు ఏర్పాటు చేసుకుని ఇప్పటికే కొన్ని చెరువులు నింపుకోగా ప్రస్తుతం దిగువన చిట్టాపురం సమీపంలో కాల్వకట్టకు గండికొట్టి మరీ అక్రమంగా చేపల చెరువుల్ని నింపుతున్నారు. చెరువుకోసం మేజరుకాల్వకు అనధికారికంగా తూము ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడంతో కట్టకోతకు గురై గండిగా మారి పెద్దమొత్తంలో నీళ్లు పక్కకు వెళుతున్నాయి. దీంతో కాల్వలో నీళ్లు దిగువకు ప్రవహించడంలేదు. ఈ కారణంగా దిగువన సాగుచేసిన మిర్చి తదితర పైర్లకు సక్రమంగా నీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మేజరు కాల్వకు అక్రమంగా పెట్టిన గండ్లుపూడ్చి వేసి దిగువకు నీళ్లు వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



గండిద్వారా చేపల చెరువుకు వెళుతున్న సాగర్ నీరు

గుమ్మనంపాడు భూబాగోతంపై విచారణ చేయాలి

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడులో కొందరు తెదేపా నాయకులు, రాయలసీమకు చెందిన కొందరు వందల ఎకరాలను దౌర్జన్యంగా పేదల నుంచి లాక్కుని.. బినామీల సాయంతో భూ మాఫియాకు పాల్పడుతున్నారని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లా బ్రహ్మనాయుడు ఆరోపించారు. పార్టీ కార్యాయలంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ అండతో ఈ భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆరోపించారు. భూబాగోతంపై కలెక్టర్‌తో విచారణ చేయించాలన్నారు. సమస్యపై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో డి.గోవిందనాయక్, పుష్పరెడ్డి, బి.చిన్నబ్బాయి, వెంకటరెడ్డి, డి.చెన్నయ్య, బి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

ఎ.కొత్తపాలెం (వినుకొండపట్టణం): మండలంలో మంగళవారం నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు'లో డీఆర్‌డీఏ వెలుగు ద్వారా మహిళా సంఘాలకు రూ.90,54,000 చెక్కులను అందజేసినట్లు వెలుగు ప్రాంతీయ సమన్వయకర్త హనుమానాయక్ తెలిపారు. చంద్రన్న బీమా, ఉపకార వేతనాలు, పసుపు కుంకుమ, వడ్డీలేని రుణాలను లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి బీఎన్‌ఎన్ మూర్తి, ఏపీఎం పి.రమేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి



విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న లీలావతి

కొచ్చెర్ల(ఈపూరు), న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి లక్ష్యంపెట్టుకుని, దాన్ని సాధించేందుకు పట్టుదలతో కష్టపడాలని.. అప్పుడే ఎన్నుకున్నరంగంలో ఉన్నతస్థానానికి చేరుకుంటారని శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి అన్నారు. ఈపూరు మండలం కొచ్చెర్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులు జోనల్ పోటీలకు వెళుతున్న సందర్భంలో గ్రామానికి చెందిన కాకతీయ యువసేన సభ్యులు విద్యార్థులకు క్రీడా దుస్తులు సమకూర్చారు. పంపిణీ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీరాములునాయక్, నెల్లూరి హరికృష్ణ, గోనుగుంట్ల శరభయ్య, నెల్లూరి శివరామయ్య, పీడీ రూత్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.



'జన్మభూమి-మాఊరు' లో భాగంగా మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

వినుకొండ

జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులన్నీ పరిష్కరిస్తాం



పిల్లలకు భోగిపళ్లు పోస్తున్న ఎమ్మెల్యే జీవీ, ఛైర్‌పర్సన్ సమీరాఖానమ్

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని, పరిష్కరించేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చెప్పారు. వాటిని ప్రభుత్వం అంశాల వారీగా పరిష్కరిస్తుందని తెలిపారు. పట్టణంలోని ఒకటో వార్డు సీతయ్యనగర్ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన వార్డు సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈఏడాది పట్టణ అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయన్నారు. తాగునీటి పథకానికి రూ.102కోట్లు మంజూరయ్యాయని మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేసి తర్వాత 14 నెలల్లో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. పేదలకు సుమారు రూ.200కోట్లతో 4వేల ఇళ్లు వెల్లటూరు రోడ్‌లో నిర్మిస్తామని తెలిపారు. ఎన్నెస్పీ కాలనీ స్థలం పురపాలకసంఘానికి అప్పగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారని అనుమతి రాగానే కల్యాణ మండపం, పార్కు, మార్కెట్, స్టేడియం వంటి ప్రజాసౌకర్యాలు అక్కడ ఏర్పాటు చేస్తామని వివరించారు. చంద్రన్న బీమా, రైతు, డ్వాక్రా రుణమాఫీ తదితర పథకాల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం పేదలకు రూ.200లకే కుళాయి కనెక్షన్లు, రేషన్‌కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాలు, రాయితీ పత్రాలు పంపిణీ చేశారు. వెన్నపూస కాలనీ సమస్యలను సీపీఎం డివిజన్ కార్యదర్శి కె.హనుమంతరెడ్డి ప్రస్తావించి వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర వార్డులో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నీటి సమస్య ఉంటే వెంటనే ఫోన్ చేసి చెప్పాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సీహెచ్ పీ సమీరాఖానమ్ కోరారు. ఆతర్వాత అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన గర్భిణీలకు శ్రీమంతం, పిల్లలకు భోగిపళ్లు పోశారు. వార్డు కౌన్సిలర్ బూదాల చిన్నా అధ్యక్షతన జరిగిన సభలో ప్రత్యేక అధికారి విజయ్‌చందర్, గృహనిర్మాణశాఖ డీఈఈ వెంకట్రావు, సీడీపీఓ అనసూయ, డీటీ జాన్‌సైదులు, డాక్టర్ ఇబ్రహిం, ఎస్సీ బాలికల వసతిగృహం పర్యవేక్షకురాలు శ్యామల, ఎల్జీ సిటీ ఏఈ హేమంతకుమార్ ఆయాశాఖలు అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం 2,3 వార్డుల్లో ఏర్పాటు చేసిన సభల్లో అధికారులు ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు.

ప్రజా సమస్యలు తీర్చడానికే జన్మభూమి కార్యక్రమం

నూజండ్ల, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నంబుల అంజమ్మ అన్నారు. ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రజల వద్దకు అధికారులు జన్మభూమి కార్యక్రమం ద్వారా వస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమం చింతలచెరువు, ముర్తింజాపురం, జంగాలపల్లెలో ప్రారంభించారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రత్యేకాధికారి ఆదినారాయణరావు మాట్లాడుతూ 24 గంటలు విద్యుత్తు ఇవ్వడంతో పాటు మిగులు విద్యుత్తు ఉత్పత్తి చేస్తుందని వివరించారు. రూ.149కు ఫైబర్ నెట్ ద్వారా టీవీ, ఫోన్, ఇంటర్‌నెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తుందని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు అర్హత ఉండి రుణమాఫీ ఇంతవరకు జరగలేదని మహిళలు అధికారులతో వాదనకు దిగారు. నిరుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చినా వెంటనే సమస్య పరిష్కరిస్తామన్నారు. నేటికీ అలాగే ఉందన్నారు. 70 ఏళ్లకు పైగా ఉన్న ఇంతవరకు పింఛన్లు ఇవ్వడం లేదని వృద్ధులు వాదనకు దిగారు. దీంతో పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. సాయంత్రం గ్రామస్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, తహశీల్దార్ పద్మాదేవి, ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ నాసరయ్య, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ లక్ష్మీరేణుక, సర్పంచులు, పద్మ, శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మొదటి రోజు గంట ఆలస్యంగా ప్రారంభం

బొందిలిపాలెం,శానంపూడి(శావల్యాపురం),న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ అన్నారు. మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలోని బొందిలిపాలెం, శానంపూడిలో నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశం,



ప్రతిజ్ఞలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రతిజ్ఞ చేయించారు. అయితే అనుకున్న సమయం కన్న గంట ఆలస్యంగా కార్యక్రమం ప్రారంభమైంది. ఈసందర్భంగా మాట్లాడిన అధికారులు తమ శాఖల ద్వారా జరుగుతున్న పథకాలు, వాటి అమలు తీరు గురించి వివరించారు. బొందిలిపాలెం సర్పంచి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన 11 మంది ఎస్సీలకు ఇంతవరకు ఇళ్లు కేటాయించలేదని, మూడు సార్లు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం ద్వారా ఇళ్లు మంజూరు చేసిన వారికి ఒకటికూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇంకా పలు సమస్యలు ప్రస్తావించారు. 50 ఎస్సీ కుటుంబాలకు నివేశన స్థలాలు ఇవ్వడానికి గ్రామానికి చెందిన చింతా విజయకుమార్ సిద్ధంగా ఉన్నారని, ఆ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ పెద్ద గొల్లపూడి నాగేశ్వరరావు తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, పావలా వడ్డీని లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వై.అనంతమ్మ, ఎంపీడీవో జి.చంద్రశేఖర్, తహశీల్దారు వి.కోటేశ్వరరావునాయక్, డిప్యూటీ తహశీల్దారు కె.పుల్లారావు, సర్పంచి నారాయణమ్మ, ఎంపీటీసీ మంగమ్మ, ప్రసాద్, హైమారావు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజా భాగస్వామ్యం అవసరం

ఎ.కొత్తపాలెం(వినుకొండపట్టణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు అన్నారు. 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని మండలంలోని ఎ.కొత్తపాలెం, తిమ్మాయిపాలెం, నరగాయపాలెంలో మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో 'జన్మభూమి మాఊరు' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజం అభివృద్ధి చెందాలంటే మొదట కుటుంబం అభివృద్ధి చెందాలన్నారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి బీఎన్ఎస్ మూర్తి, మండల ప్రత్యేకాధికారి బి.చంద్రలీల, ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, తహశీల్దారు షేక్ గౌస్‌బుడేసాహెబ్, సీఐ టి.వి.శ్రీనివాసరావు, సర్పంచి పద్మ, ఎంపీటీసీ డి.శశికుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈపూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, సత్వరం పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, స్పెషల్ కలెక్టర్ విజయచందర్ అన్నారు. ఈపూరు మండలంలోని కొండ్రముట్ల, బోడెపూడివారిపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం ఎంపీడీవో బూసిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మండల ప్రత్యేక అధికారి సుభాషిణి, ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ, యార్డు ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య, ఇన్‌చార్జి ఎంఈవో గోవిందరాజులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

ఎన్‌ఎంసీ బిల్లుపై నిరసన



మాట్లాడుతున్న డాక్టర్ సాంబశివరావు

వినుకొండపట్టణం,న్యూస్‌టుడే: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ని రద్దుచేసి నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)కి అనుకూలంగా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టడాన్ని వైద్యులు వ్యతిరేకించారు. ఎన్ఎంసీకి వ్యతిరేకంగా బ్లాక్ డేను పాటిస్తూ స్థానిక నిమ్స్ 24 ఆసుపత్రిలో వైద్యులు సమావేశం నిర్వహించారు. ఏపీ వైద్య విధాన పరిషత్తు కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ గోగినేని సాంబశివరావు మాట్లాడుతూ 130 మంది వైద్యులతో నడుస్తున్న ఎంసీఐను రద్దుచేసి 25 మంది నామినేటెడ్ సభ్యులతో ఎన్ఎంసీని ఏర్పాటు చేయటాన్ని ఖండించారు. బ్రిడ్జి కోర్సును వ్యతిరేకించారు. సమావేశంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.దస్తగిరి, వైద్యులు కె.ఎల్.ఎన్.రావు, ముసలారెడ్డి, చిన్నపరెడ్డి, ఇన్నారెడ్డి, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సామర్థ్యాల వారీగా బోధించాలి

శానంపూడి(శావల్యాపురం): విద్యార్థులకు అర్ధ సంవత్సరం పరీక్షల్లో వచ్చిన గ్రేడ్ల ఆధారంగా బోధన కొనసాగించాలని ఎంఈవో ఎం.సాంబశివరావు తెలిపారు. మంగళవారం శానంపూడి ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఎం.ఐ.ఎస్.కోఆర్డినేటర్ బోయపాటి త్రివిక్రమ్, ప్రధానోపాధ్యాయుడు బిళ్లా రాజారమేష్ ఉన్నారు.

పాఠశాలకు వితరణ

మతుకుమల్లి(శావల్యాపురం),న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు కావాల్సిన వసతులు కల్పించడం అభినందనీయమని మతుకుమల్లి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వెంకటేశ్వర్లరావు అన్నారు. మంగళవారం పాఠశాలకు గుంటూరు జేకేసీ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఆరెటి వసంతరావు స్నేహితుడు పెద్దిరాజు ఫణికుమార్ రూ.10వేలు విలువ గల మల్టీ సౌండ్ సిస్టమ్‌కు విరాళంగా అందచేశారు. ఉపాధ్యాయులు రాంబాబు, సుధాకర్, శంకరరావు, వ్యాయమ ఉపాధ్యాయుడు అంకారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో నాయీ బ్రాహ్మణుల మేలుకొలుపు

వినుకొండ, న్యూస్‌టుడే: నాయీ బ్రాహ్మణుల మేలుకొలుపు పేరుతో ఈ నెలలో గుంటూరులో సభ నిర్వహిస్తున్నట్లు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంటూరి బాబ్జీనందా చెప్పారు. పట్టణంలో మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణులు ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. వి.రాంబాబు, బీసీ నాయకులు వేముల శ్రీను, న్యాయవాది బి.శ్రీనివాసరావు, పూర్వ తదితరులు పాల్గొన్నారు.

కవి కరిముల్లాకు సన్మానం

వినుకొండ: కవి కరిముల్లా తన రచనల ద్వారా వినుకొండ ఖ్యాతిని ఇనుమడింపజేశారని మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు అన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో కవి సమ్మేళనానికి ఎంపికై, తన వాణి వినిపించినందుకు స్థానిక నందమూరి అభిమాన సంఘ కార్యాలయంలో మంగళవారం ఆయనను సత్కరించారు. సినీ నిర్మాత శ్రీనివాసరావు, వీరాంజనేయరెడ్డి, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాటల పోటీల విజేతలు

వినుకొండపట్టణం, న్యూస్‌టుడే: ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రైస్తవ భక్తి గీతాల పోటీల విజేతలకు ప్రకటించారు. ప్రథమ బహుమతి వి.భావన, ద్వితీయ బహుమతి రాజేంద్ర కుమార్, మూడో బహుమతి మల్లవరపు బర్నబాస్, ప్రోత్సాహక బహుమతులు జి.జాస్మిన్, ఎస్.జయరావులు అందుకున్నట్లు సంఘ కాపరి పాస్టర్ పి.ఫిలిప్ తెలిపారు.

పాఠశాల అనంతర కార్యక్రమం ప్రారంభం

అన్నారం (నూజండ్ల), న్యూస్‌టుడే: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఐటీసీ, అసిస్టు సంస్థలు పనిచేస్తున్నాయని సంస్థ నిర్వాహకులు రామూర్తి అన్నారు. అన్నారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల అనంతర కార్యక్రమం ప్రారంభించారు. సంస్థ తరఫున మూడు నెలలు విద్యార్థులకు పౌష్టికాహారం, ఆటపాటలతో విద్యను అందించ నున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, బెల్టు, బ్యాడ్జీలు, బూట్లతో ఇతర వస్తువులు అందజేశారు. ట్యూషన్ కోసం ప్రత్యేక ఉపాధ్యాయుడు, సహాయకురాలిని సంస్థ నియమించింది. సాయంత్రం ఉడికిన గుడ్డుతో పాటు బిస్కట్లు, వేరుశనగ ఉండలు వంటి ఆహార పదార్థాలు అందజేయనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి వెంకాయమ్మ, హెచ్ఎం సిరిశ్రీలత, వెంకటేశ్వర్లు, సంధ్య, రమణ తదితరులున్నారు.

ప్రజలకు వసతులు కల్పించాలి

బొందిలిపాలెం(శావల్యాపురం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన తాగునీరు, విద్య, వైద్యం, తదితర మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.ఎన్.ఎన్.మూర్తి అన్నారు. మంగళవారం సాయంత్రం బొందిలిపాలెంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గ్రామ సమస్యలను తెలపాలని సర్పంచి బత్తుల వెంకటేశ్వర్లును కోరారు. అనంతరం ఎస్సీ కాలనీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దారు వి.కోటేశ్వరరావునాయక్, మండలస్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.